తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-8-2017 గురువారం సంపుటి :23 సంచిక : 211 పేజీలు :12 వెల : 5.00



మోడీ కొలువులోకి కొత్తగా 8 మంది!

నేడు ప్రధానితో బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా సమావేశం
పలువురు ఆరెస్సెస్ నేతలు కూడా సమావేశమయ్యే అవకాశం
కొందరు మంత్రులకు ఉద్వాసన.. పార్టీ బాధ్యతలు అప్పగింత!
రేపో మాపో విస్తరణ.. యువత, మహిళలకు ప్రాధాన్యం?

న్యూఢిల్లీ, ఆగస్టు 30: కేంద్ర మంత్రి వర్గాన్ని పూర్తిగా విస్తరించేందుకు ప్రధాని మోడీ ప్రయత్నాలను ముమ్మరం చేసారు. సెప్టెంబర్ 1, 2 తేదీలలో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందంటూ మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో పాటు ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన కొంద రు పెద్దలను ప్రధాని మోడీ గురువారం కలవబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్ప టికే ఎన్‌డిఏ మిత్ర పక్షాలుగా ఉన్న పార్టీలతో పాటు ప్రాధాన్యత తక్కువగా ఉన్న రాష్ట్రాల వారిగా గుర్తించి పలువురిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రధాని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కనీసం 8 మంది వరకు మంత్రులను పార్టీ కార్యకలాపాల కోసం, పార్టీ పటిష్టతకోసం వినియోగించాలని, వారి స్థానంలో కొత్త వారి స్థానంలో కొత్తవారికి చోటు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు బిజెపి వర్గాల నుంచి వినవస్తోంది. ఇప్పటికే సీనియర్ మంత్రి ఎం వెంకయ్య నాయుడు దేశ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించడంతో ప్రధానంగా ఖాళీ అయిన రెండు మంత్రి వర్గ శాఖలతో పాటు గోవా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పారికర్ రాజీనామాతో ఖాళీ అయిన రక్షణ శాఖకు తగిన సహాయ కేబినెట్ మంత్రి కూడా లేకుండానే నడుస్తోంది. అలాగే ప్రధాని కీలకంగా భావించే పర్యావరణ శాఖకు సంబంధించిన మంత్రి అనీల్ దేవ్ అకాల మరణంతో ఆశాఖకూ పూర్తి కాల మంత్రి లేకుండా పోయారు. ఈ శాఖలను ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి హర్షవర్ధన్‌లు అదనపు ≫2

ప్రభుత్వ కార్యాలయాలు 1 నుండి బంద్!



సామూహిక సెలవుకు ఉద్యోగుల సన్నాహం
కేంద్రపెన్షన్ విధానానికి వ్యతిరేకంగా నిరసన దీక్షలు

హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సామూహిక సెలవులకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఉద్యోగులు సెలవులు పెట్టి పెన్షన్‌కు వ్యతిరేకంగా నిరసన దీక్షలు చేపట్టనున్నారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు స్ధంభించనున్నాయి. ఇప్పటికే సెలవుకు సంబంధించి అనుమతుల కోసం ఉద్యోగులు తమ తమ పై అధికార్లకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈవిషయం తెలిసినా ప్రభుత్వం వారిని చర్చలకు కూడా అహ్వానించకపోవడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాగా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని తెలంగాణ గెజిటెట్ ఆఫీసర్స్ అసోషియేషన్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ పనికి మాలిన విధానాల వల్ల ఉద్యోగులకు సిపిఎస్ విధానం ఉరిగా తయారైందని వ్యాఖ్యానించింది. సిపిఎస్ విధానం కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని అసోసియేషన్ ఛైర్మన్ వి శ్రీనివాసగౌడ్ అభ్యంతరం వ్యం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్ గృహకల్ప వద్ద గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నా నిర్వహించి అక్కడ నుండి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం వరూ ర్యాలీ నిర్వహించింది. ఈసందర్భంగా అసోసియేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయంగా ఉద్యోగులకు ఉన్న ప్రాథమిక హక్కు అయిన పెన్షన్‌ను తీసివేసి ఉద్యోగవర్గాలను ≫2

రైతుకు నష్టం రానివ్వం


బుధవారం ప్రగతిభవన్‌లో భూరికార్డుల ప్రక్షాళనపై సమీక్ష జరిపిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు, తదితరులు

పారదర్శకంగా భూ రికార్డుల ప్రక్షాళన
గ్రామాలకు 1193 బృందాలు.. రెవెన్యూలో 1000 మంది ఐటీ అధికారులు
ఇక కలెక్టర్ కోర్టు మినహా ఇతర రెవెన్యూ కోర్టులన్నీ రద్దు
కంప్యూటర్ ఆధారిత సమాచారం మేరకు బ్యాంకుల రుణాలు
భూ రికార్డుల సరళీకరణకు రెవెన్యూ అధికారులతో కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు30: ఏ రైతుకు కూడా ఎలాంటి హానీ జరుగకుండా అంతా పూర్తి పారదర్శకంగా భూ రికార్డుల ప్రక్షాళనం జరగాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. లెక్కలన్ని సవరించిన తర్వాతే రైతుల భూముల వివరాలకు సంబంధించిన తుది జాబితాపై గ్రామంలోని రైతులందరి సంతకాలు తీసుకుని బహిర్గతం చేయాలని ఆదేశించారు. భూమి రికార్డుల సమగ్ర ప్రక్షాళన అసాంతం సులభంగా, సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో జరగాలనీ సూచించారు. ప్రక్షాళనలో భాగంగా తొలుత ఏ విధమైన చిక్కులు, సమస్యలులేని సుమారు 95 శాతానికి సంబంధించి వివరాలు ఖరారు చేయాలనీ కోరారు. భూరికార్డుల సరళీకరణ, ప్రక్షాళనకు సంబంధించి సిఎం రెవెన్యూ అధికారులతో బుధవారం ప్రగతి భవన్‌లో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఒకప్పుడు ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరు భూమి శిస్తుగా వుండేది. అయితే కాలక్రమేణా రైతుల దగ్గర శిస్తు వసూలుకు బదులు ప్రభుత్వమే ఎకరానికి 8వేల రూపాయల చొప్పున పెట్టుబడి సమకూరుస్తున్నది. దీంతో పూర్తిగా భూమికి సంబంధించిన దృక్పథమే మారిపోయింది' అని స్పష్టం చేశారు. 'ప్రపంచ వ్యాప్తంగా రైతులను అన్ని దేశాలు గౌరవిస్తున్నాయి. ఆహార రంగంలో స్వావలంభన ఉండాలని ఏ దేశమైనా ఆలోచించడమే దీనికి ప్రధాన కారణం. మన దేశం కూడా అంతే, మన రాష్ట్రం కూడా వ్యవసాయిక ప్రధాన ప్రాంతమే కాకుండా ఇక్కడ సమశీతోష్ణ వాతావరణం ఉండటం వల్ల పంటలు బాగా పండుతాయి' అని తెలిపారు. సిఎం కెసిఆర్ పలు విషయాలను ఇలా వెల్లడించారు. రాబోయే సంవత్సరం నుంచి కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు పుష్కలంగా లభ్యం అవుతాయి. చెరువులు నింపుకుంటాం, దీని ద్వారా పూర్వపు ఏడు జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు ఉపయోగంలోకి వస్తాయి. పంటలు బాగా పండటంతో అన్ని రకాల ప్రజలు,రైతులు బాగుంటారు. పహాణీ, సేత్వారీ లాంటి పాతకాలపు పదాలు తెలుగు భాషకు సంబంధించినవి కావు, అందుకే తెలుగులో సరళంగా, సులభంగా, సరళీకృతమైన భాషలో ఈ పదాలను మార్చాలి. అదే విధంగా అనేక రకమైన లెక్కలు కూడా అనవసరం. పహాణీలో కూడా ఎక్కువ కాలమ్స్ అవసరం లేదు. సులభంగా కష్టతరం కాకుండా వుండాలి. -భూరికార్డుల ప్రక్షాళన ఈ నేపథ్యంలో జరుగుతున్నది. దీని కోసం 1193 బృందాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క బృందానికి 9 గ్రామాలు కేటాయించి,మొత్తం భూ రికార్డుల ప్రక్షాళన, సవరణ చేయటానికి మూడు నెలల వ్యవధి పడుతుంది. మనకున్న 31 మంది జిల్లా కలెక్టర్లకు ఏ ఏ గ్రామాలు, ఏ ఏ టీములకు కేటాయించాలనే విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం ఉంటుంది. ఇది ≫2


అమెరికాలోని హ్యూస్టన్‌లో హార్వే తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన విమానాశ్రయం -2లో

వరంగల్ నిట్‌లో డ్రగ్స్ రాకెట్

ఇరువురు విద్యార్థుల అరెస్ట్
1కె హాస్టల్‌లో ఎల్‌ఎస్‌డి స్వాధీనం



డ్రగ్స్‌తో వరంగల్ నిట్‌లో బుధవారం పట్టుబడిన విద్యార్థులు

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: చారిత్రక ఓరుగల్లు కేంద్రంగా డ్రగ్స్ రాకెట్ కొనసాగుతున్నట్లు బహిర్గతమైంది. తాజాగా బుధవారం ప్రతిష్టాత్మకమైన వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కీలకమైన డ్రగ్స్ లావాదేవీలు కొనసాగుతున్నాయన్న సమాచారంతో అటు రాజధాని, ఇటు ఓరుగల్లు టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టడంతో ఇరువురు విద్యార్థులు అరెస్ట్ అయ్యారు. వారి వద్ద నుండి ఎల్ఎస్‌డి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. గత కొంత కాలంగా విద్యార్థులకు ఈ డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం అదుపులో ఉన్న విద్యార్థులు 2002 బ్యాచ్‌కు చెందిన వారిగా భావిస్తున్నారు. బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉండడంతో వాటి పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చినట్లు చెబుతున్నప్పటికీ నిఘా విభాగం అధికారులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ఒక్కసారిగా నిట్‌లో డ్రగ్ కలకలం చెలరేగడం సంచలనం కలిగిస్తోంది. ≫2



నేడు పిఎస్‌ఎల్‌వి సి-39 రాకెట్ ప్రయోగం

రీప్లేస్‌మెంట్ మార్గదర్శి ఉపగ్రహంతో ఎన్నో ప్రయోజనాలు
షార్‌లో కొనసాగుతున్న కౌంట్‌డౌన్

శ్రీహరికోట (తడ), ఆగస్టు 30 ప్రభాతవార్త: అంతరిక్ష పరిశోధనలో అలుపెరగని భారత శాస్త్రవేత్తలు మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ ఏడాది రికార్డుల మీద రికార్డులు సాధిస్తున్న ఇస్రో గురువారం రాత్రి కీలక ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహ ప్రయోగాల శ్రేణిలో 8వ ప్రయోగం చేపట్టనున్నారు. పిఎస్ఎల్‌వి సి-39 పేరుతో నిర్మించిన రాకెట్ ఐఆర్ఎన్ఎస్ఎస్ 1హెచ్ పేరుతో రూపొందించిన ఉపగ్రహాన్ని అంతరిక్షంలో చేర్చేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇది జిపిఎస్ వ్యవస్థ కోసం ≫2



మంత్రి సమక్షంలో టిఆర్ఎస్ నాయకుడి ఆత్మహత్యాయత్నం

తాండూరులో విషాదం 6లో

సంక్షేమంతో ఆధార్ అనుసంధానానికి డిసెంబర్ 31 గడువు

2లో

ఇక మెట్రో రైల్‌స్టేషన్ల సమీపంలో సోలార్ బస్‌షెల్టర్లు

త్వరలో ప్రయాణికులకు మెట్రో, ఆర్టీసీ మెరుగైన సేవలు
సమన్వయ సమావేశంలో అధికారుల సమాలోచనలు

హైదరాబాద్, ఆగష్టు 30 ప్రభాతవార్త: ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్న హైదరాబాద్ మెట్రో రైల్‌స్టేషన్లకు అనుసంధానిస్తూ బస్సు సౌకర్యాలపై పూర్తిస్థాయిలో తీసుకున్న చర్యల్లో భాగంగా టిఎస్ఆర్టీసీకి సహాయ, సహకారాలు అందించనున్నట్లు హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. ఐటి, మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్ ఆశించిన విధంగా మోడ్రన్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే క్రమంలో అందుబాటులోకి రానున్న మెట్రోరైల్ సదుపాయల కల్పన మెరుగపరిచేందుకు ఆర్టీసీ అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని ఆయన స్పష్టంచేశారు. సోలార్ బస్‌షెల్టర్స్‌ను నిర్మించడంతోపాటు వాహనాల రద్దీ సమస్యను దృష్టిలో పెట్టుకుని బస్‌షెల్టర్స్‌కు తగిన స్థలాలను సమకూర్చేలాటెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. హైదరాబాద్ మెట్రోరైల్ కార్యకలాపాల అనుసంధాన అంశాలపై బుధవారం సాయంత్రం బస్‌భవన్‌లో అర్అండ్‌బి ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మతోపాటు టిఎస్ఆర్టీసీ ఎండి జివి. రమణారావు, ఇతర అధికారులతో కల్సి హెచ్ఎంఆర్, జిహెచ్ఎంసి ప్రతినిధుల సమావేశమై చర్చించారు. హైదరాబాద్ మెట్రోరైల్ కార్యకలాపాలను అనుసంధానించడానికి ప్లాన్ ఫీడర్ సేవలు, ఆర్టీసీ బస్సులు, ఎంఎంటిఎస్, మెట్రోరైల్ సేవలు (మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు కార్డ్)లో ఉపయోగించేందుకు స్మార్ట్‌కార్డ్‌కు సంబంధించి డిజైన్ అందించే అంశాలపై సుదీర్ఘంగా సమాలోచనలు చేశారు. మెట్రోరైల్ స్టేషన్ల సమీపంలో ప్రయాణీకులకు అందుబాటులో బస్‌బేల నిర్మాణానికి ఇప్పటికే రూపకల్పన పూర్తి చేసినట్లు ఎన్‌విఎస్ రెడ్డి చెప్పారు. లండన్, బ్యాంకాక్, సింగపూర్‌లో రవాణా సేవలను ఎలా అందిస్తున్నారో ఎల్‌సిడి స్క్రీన్‌పై దృశ్యాలతో వివరించారు. ప్రయాణీకులకు ఎలాంఇ ఇబ్బందుల్లేకుండా రవాణా సేవలు అందించేందుకు 4 శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సునీల్‌శర్మ సూచించారు. ఈసమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, సంస్థ ఎండి జివి. రమణారావులు మాట్లాడుతూ హైదరాబాద్‌కు మణిహారంగా నిలిచే మెట్రోరైల్ నిర్వహణకు టిఎస్ఆర్టీసీ పూర్తిస్థాయిలో సహకారం అందించనున్నట్లు తెలిపారు. జంట నగరాల్లో ప్రయాణీకులకు సులభతర మైన ప్రయాణాన్ని అందించే దిశలో రూపుదిద్దుకుంటున్న మెట్రోరైళ్లకు అనుసంధానంగా బస్సు సౌకర్య సేవలను సమకూర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

నేడు స్టాలిన్.. రేపు దినకరన్


బుధవారం చెన్నైలో గవర్నర్ విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న తమిళ విపక్ష నేతలు

రాష్ట్రపతి వద్దకు 'విపక్షాలు'
పళని సర్కార్ విశ్వాస పరీక్షకు డిమాండ్
గవర్నర్ తీరుపై ఆగ్రహం

చెన్నై, ఆగస్టు 30: తమిళనాడులోని అన్నా డిఎంకె రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ముఖ్యమంత్రి పళనిసామి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శశికళ మేనల్లుడు దినకరన్ వర్గానికి ఆ రాష్ట్ర గవర్నర్ విద్యాసాగరరావు ఊహించని ఝులక్ ఇచ్చారు. ఆపై ఇదే అంశంపై ≫2




అమెరికాలోని టెక్సాస్‌లో హార్వే తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన విమానాశ్రయం, పలు నివాసాలు

అమెరికాను కుదిపేస్తున్న హార్వే తుఫాన్

టెక్సాస్, హ్యూస్టన్‌లలో కుండపోతగా వర్షాలు
20 మంది మృతి, వేలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు
రేపు టెక్సాస్‌కు అధ్యక్షుడు ట్రంప్ రాక

టెక్సాస్, ఆగస్టు 30: అమెరికాను హార్వే తుఫాను అతలాకుతలం చేస్తోంది. గత నలభై ఎనిమిది గంటలుగా టెక్సాస్, హ్యూస్టన్ తదితర ప్రాంతాలలో కురుస్తున్న వర్షంతో రోడ్లన్నీ పూర్తిగా జలమయమ్యాయి. హ్యూస్టన్‌లోని ప్రాంతాలలో ఇళ్లు ఇప్పటికే నీట మునగటంతో సుమారు 13 వేల మంది వరకు నిరాశ్రయులయ్యారని వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆ నగర మేయర్ సిల్వెస్టర్ మీడియాకు చెప్పారు. దక్షిణ హ్యూస్టన్‌లోని బ్రజోరియా కౌంటీలో ఉన్న అనేక ఇళ్లలో నీరు చేరిందని, ఈ ప్రాంతంలో సుమారు3లక్షల మందికి నిత్యావసరాలు అందించాలని వర్షాలు తీసుకున్నట్లు వివరించారాయన. స్థానిక ఏజెన్సీలు, సహాయంతో బాధితులను సురక్షిత కేంద్రాలలో ఉంచుతున్నామని, చెప్పారాయన. వరద సహాయ కార్యక్రమాల కోసం నగర అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక టెలిఫోన్‌కు దాదాపు 6వేల వరకుకాల్స్ వచ్చాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని చెప్పారు. హ్యూస్టన్ ప్రాంతంలో ఇప్పటి వరకు వర్షాల కారణంగా 20 మంది వరకు చనిపోయినట్లు మేయర్ వివరించారు. వర్షాల కారణంగా ప్రజలు పలు ప్రాంతాలలో చిక్కుకు పోవటంతో వరదల్లో ఎంతమంది వరకు ఉన్నారో తెలియ రాలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారాయన. కాగా తీవ్ర వర్షభావ పరిస్థితి నెలకొనటంతో ఈ ప్రాంతంలో పర్యటించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావించినా, పర్యటన రద్దయ్యిందని, అయితే శుక్రవారం ట్రంప్ టెక్సాస్ నగరాన్ని పర్యటించే అవకాశాలున్నట్లు వైట్‌హౌస్ మీడియా ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు.

సంక్షేమంతో ఆధార్ అనుసంధానానికి
డిసెంబర్ 31 గడువు
సెప్టెంబర్ తొలివారంలో సుప్రీం విచారణ
ఆధార్ వ్యక్తిగత సమాచారంగా పరిగణించాలన్న పిటీషనర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డును తప్పనిసరి చేయటంపై దాఖలైన పిటీషన్లపై సెప్టెంబర్‌లో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. బుధవారం ఈ విషయమై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ్ రాయ్, జస్టిస్ ఎఎం ఖన్విల్కర్‌ల ధర్మాసనం నేతృత్వంలో ప్రారంభమైన విచారణలను పురస్కరించుకుని ఇప్పటికే వ్యక్తిగత గోప్యతకు ఆధార్ సమాచార వెల్లడి భంగం వాటిల్లేలా చేస్తుందని సుప్రీం ధరా ్మసనం తీర్పు చెప్పిన విషయాన్ని పిటీషనర్లు దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ నేపథ్యంలో పథకాలకు ఆధార్ కార్డును తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, ఈ గడువును సెప్టెంబర్ 30 వరకు విధించినందున తక్షణమే ఈ పిటీషన్లపై విచారణ జరపాలని పిటీషనర్ల తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ కోరారు. సాంఘిక సంక్షేమ శాఖలతో సహా ప్రతి సంక్షేమ పథకానికి ఆధార్ వివరాలు అందించాలని నేటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతోందని తన అభ్యంతరాలను వ్యక్తం చేసారు.

పిటీషనర్ల అభ్యంతరాలతో వాదనలతో ధర్మాసనం ఏకీభవిస్తూ, ఇందుకు సంబందించిన వివచాలు అందివ్వాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ కి సూచించింది. దీనిపై స్పందించిన ఆయన సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించేందుకే కేంద్ర ప్రభుత్వం ఆధార్‌ను అనుసంధానించే ప్రక్రియ ప్రారంభించిందని, ప్రస్తుతం కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని డిశంబర్ 31 వరకు గడువు పొగించినట్లు అటార్నీ జనరల్ ధర్మాసనానికి విన్నవించారు. అయితే తాజా ఆధార్‌పై తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు ఈ కేసు విచారణను ప్రారంభించాలని సుప్రీం నిర్ణయించింది. ఈ క్రమంలోనే నవంబర్ మొదటివారంలో కేసు విచారణ ప్రారంభిస్తామని ప్రకటించింది.

వరంగల్ నిట్‌లో డ్రగ్స్ రాకెట్

>> నిట్ కేంద్రంగా ఎల్ఎస్‌డి (డ్రగ్స్ లావాదేవీలు నిర్వహిస్తున్న రమేష్, డిజ్జులను అరెస్ట్ చేసినట్లు బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రకటించారు. అయితే డార్క్‌వెబ్‌సైట్ నుంచి ఎల్ఎస్‌డి కొనుగోలు చేసినట్లు వారు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నారు. అయితే మరో ఐదుగురు విద్యార్థులు కూడా ఉన్నట్లు మూడు నిఘావిభాగాలు అనుమానిస్తున్నాయి. ప్రస్తుతం పట్టుబడిన డ్రగ్స్ కేవలం రూ.12వేల లోపే విలువైనవి అయినప్పటికీ ఇతర కోణాల్లో కూడా పరిశీలిస్తున్నారు. నిట్‌లోని 1కె హాస్టల్‌లో లభ్యమైన ఈ డ్రగ్స్‌పై మరింత సమాచారాన్ని సేకరించే పనిలో సీనియర్ అధికారులు నిమగ్నమయ్యారు. ఇరువురు నిందితుల నుంచి రూ.2వేల నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకున్న అధికారులు మరికొన్ని ప్రాంతాలలో తనిఖీలు చేట్టబోతే కాక మరిన్నిదాడులకు సమాయత్తమవుతున్నారు. నిట్‌కు డ్రగ్స్ జబ్బు సోకడం విద్యార్థులతో కాక వారి తల్లిదండ్రులు, ఇతర వర్గాలను కలవర పరుస్తోంది.

కొత్తగా 8 మంది!

>> బాధ్యతలుగా నిర్వహిస్తూ వస్తున్నారు. మరోవైపు వెంకయ్యనాయుడు నిర్వహించిన సమాచార ప్రసార శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖల బాధ్యతలు నిర్వహించే వారెవ్వరూ లేక పోవటం ప్రధాని పీఠిపూ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. ఈ క్రమంలోనే రాబోయే ఎన్నికలలో ఎన్‌డిఏ మరోమారు విజయం సాధించేలా తన మంత్రి వర్గాన్ని రూపొందించుకోవాలని ప్రధాని భావిస్తున్నట్లు సమాచారం. గత రాష్ట్రపతి ఎన్నికల నాటికి బిజెపికి దగ్గరైన అన్నాడిఎంకె, జెడియు నితీష్‌వర్గానికి కేబినెట్‌లో స్థానం దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ఇరు పార్టీల నేతలతో చర్చ జరిగినట్లు తెలియ వచ్చింది. 21 కొత్తముఖాలతో తన కేబినెట్‌ని 2014 నవంబర్‌లో విస్తరించిన ప్రధాని ఐదే క్రమంలో ఈసారి విస్తరణలోనూ యువతకానికి, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ప్రభుత్వ కార్యాలయాలు 1 నుండి బంద్!

>> జెబ్బతీశయన్నారు. ప్రస్తుత సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ఇప్పటి వరకూ దాదాపు వెయ్యి మంది రిటైర్ కాగా ఏ ఒక్కరికీ పెన్షన్ రాలేదని వాపోయారు. పెన్షన్ రాలేదని చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. సెప్టెంబర్ 2005 నుండి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన దాదాపు 1.25 లక్షల మ ంది ఉద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేంత వరకూ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులందరూ కలిసి కట్టుగా పోరాడి ఢిల్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పాత పెన్షన్ విధానం వచ్చేంత వరకూ పోరు ఆగదని స్పష్టం చేశారు. టిజివోస్ అధ్యక్షురాలు, ఉద్యోగ జెఏసి సెక్రటరీ వి మమత మాట్లాడుతూ దుర్మార్గమైన సిపిఎస్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లేకుండా పోయిందన్నారు. వెంటనే ఓపిఎస్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో టిజివో హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు గ్రూపాల్లు నుండి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిజివోస్ ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, టిఎన్‌జివో హైదరాబాద్ అధ్యక్షులు ముజీబ్, సిటీ టిఎన్‌జిఒ అధ్యక్షలు ప్రతాప్, టిజివోస్ నాయకులు మీర్జా ఆలీబేగ్, రవీందర్‌రావు, అరుణ్‌కుమార్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వారం - వర్జ్యం

31-8-2017 గురువారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపదమాసం శుక్లపక్షం
దశమి తె. 5.51
మూల తె. 4.56
రా. మ. 1.30-3.00
వ. తె. 3.09-4.55



బుధవారం నార్వేలో మేయర్ రైమండ్ జోహాన్సెన్‌తో భేటీ అయిన ఎఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:116 DrawDate on:30/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 994850
2nd Prize Rs.7,000/- 61354
3rd Prize Rs.3,500/-
05230 08599 20900 23846 26986
54052 55033 84667 89502 95488
4th Prize Rs.200/-
1366 1390 2054 2592 3362 5649 5760
8113 9678 9715
5th Prize Rs.100/-
0772 2838 3374 4735 5445 5547 5667
5915 8690 9469
6th Prize Rs.50/-
0216 1824 3326 4580 5855 7121 9175
0345 1827 3334 4595 5991 7539 9289
0547 2191 3561 4617 6107 7731 9325
0673 2372 3573 4824 6140 7767 9530
0691 2435 3815 4944 6168 7867 9558
0727 2490 3850 4946 6257 7946 9583
0803 2516 3935 5101 6310 7948 9589
0834 2529 3985 5239 6366 7954 9676
0909 2672 4284 5366 6622 8202 9873
1002 2718 4388 5404 6671 8291 9918
1148 2744 4405 5473 6780 8631
1152 2932 4407 5546 6803 8837
1167 2940 4431 5549 6834 8877
1203 3025 4460 5603 6943 9096
1581 3152 4574 5659 7068 9130

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 379838
2nd Prize Rs.7,000/- 85794
3rd Prize Rs.3,500/-
08235 15981 22943 27251 35197
37562 39146 40349 73923 86648
4th Prize Rs.200/-
0338 0669 0760 4173 5306 5601 7730
8172 8388 9342
5th Prize Rs.100/-
0882 0949 1313 2882 4976 5554 7264
8756 8855 9888
6th Prize Rs.50/-
0016 1519 2909 4106 5935 7355 8737
0045 1540 2975 4394 5936 7400 8820
0078 1541 2979 4478 5984 7433 8867
0522 1635 3376 4546 6039 7540 9297
0532 1844 3384 4601 6047 7548 9329
0753 1915 3403 4689 6202 7637 9455
0762 1997 3407 4925 6369 7891 9503
0794 2150 3440 4961 6457 8091 9533
0811 2262 3659 4979 6474 8201 9536
0870 2539 3715 5329 6529 8242 9770
1043 2602 3727 5371 6788 8252
1175 2748 3793 5520 6797 8351
1225 2773 3873 5580 6804 8447
1420 2797 3891 5643 6828 8468
1443 2842 3951 5799 6854 8503

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:116 DrawDate on:30/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 182552
2nd Prize Rs.7,000/- 54029
3rd Prize Rs.3,500/-
12222 13645 14965 26712 31833
32758 34482 77182 79987 88343
4th Prize Rs.200/-
0447 0491 1235 3995 6337 6895 7398
7880 9123 9291
5th Prize Rs.100/-
1721 3908 4243 4609 5018 5141 7319
8443 8744 9054
6th Prize Rs.50/-
0007 1573 3091 4089 5764 7698 8975
0091 1618 3111 4209 5774 7890 9045
0174 1634 3175 4292 6002 7893 9081
0193 1773 3203 4446 6079 8011 9428
0260 1872 3263 4480 6232 8207 9448
0261 1969 3267 4654 6319 8217 9517
0275 2238 3501 4919 6370 8305 9711
0309 2346 3576 4922 6417 8412 9909
0504 2510 3600 5186 6746 8419 9983
0565 2583 3692 5198 6840 8597 9993
0637 2695 3759 5257 6888 8618
0927 2738 3834 5436 7147 8670
1311 2806 3899 5443 7220 8758
1364 2947 3915 5447 7544 8771
1400 3042 3920 5747 7598 8815

DEER SERIES
1st Prize Rs.10,000/- D 215007
2nd Prize Rs.7,000/- 80732
3rd Prize Rs.3,500/-
06315 24636 32912 45342 46449
48164 60752 74441 82862 93692
4th Prize Rs.200/-
1941 2843 4970 5519 6497 7012 7412
7798 8075 8285
5th Prize Rs.100/-
1227 1920 2113 2417 2453 7422 7905
8371 9171 9444
6th Prize Rs.50/-
0096 1168 2269 4140 5380 7502 8668
0125 1256 2329 4142 5422 7615 8994
0136 1305 2342 4237 5457 7782 9091
0163 1391 2674 4485 5460 7822 9447
0197 1522 3108 4700 5511 7833 9458
0218 1525 3201 4752 5697 7836 9562
0239 1598 3290 4770 6034 7959 9692
0313 1710 3306 4822 6084 7979 9820
0591 1819 3416 4827 6157 8014 9957
0638 1830 3450 4913 6354 8090 9967
0668 1917 3498 5035 6570 8218
0751 2063 3502 5117 7089 8289
0795 2073 3714 5144 7096 8348
1075 2108 3773 5226 7101 8356
1138 2244 4080 5282 7107 8484

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:116 DrawDate on:30/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 792287
2nd Prize Rs.7,000/- 35781
3rd Prize Rs.3,500/-
01856 05027 24317 36848 46088
47765 49410 61892 80061 82816
4th Prize Rs.200/-
0133 0601 1523 3665 3794 4050 4383
4443 8944 9399
5th Prize Rs.100/-
0328 0874 3252 3866 3900 4377 5391
6973 9449 9567
6th Prize Rs.50/-
0272 1271 3200 5029 6525 7650 9093
0512 1315 3519 5049 6548 7664 9212
0542 1729 3586 5160 6554 7712 9241
0569 1733 3698 5165 6575 7713 9384
0636 2027 3788 5203 6650 7735 9576
0706 2033 3972 5206 6744 7796 9584
0804 2135 4031 5246 6909 8058 9613
0854 2200 4111 5350 6990 8214 9891
0898 2633 4253 5446 7154 8357 9893
0968 2642 4294 5661 7233 8400 9995
0970 2650 4365 5674 7271 8571
0994 2809 4452 5759 7401 8652
1125 2899 4732 6183 7405 8716
1213 2935 4820 6414 7406 8787
1267 2976 5015 6436 7646 8904

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 032852
2nd Prize Rs.7,000/- 16622
3rd Prize Rs.3,500/-
08059 29924 30769 35540 41761
51075 55951 57899 84772 86744
4th Prize Rs.200/-
1748 2141 4130 4551 5485 6599 6878
7939 8926 8942
5th Prize Rs.100/-
0778 1377 2319 2426 3356 3726 5896
5921 7078 7216
6th Prize Rs.50/-
0047 1263 2474 4233 5490 7023 8876
0055 1325 2508 4288 5595 7125 8996
0075 1440 2577 4352 5692 7326 9005
0297 1484 3298 4403 5719 7420 9085
0484 1490 3311 4506 5728 7674 9151
0592 1559 3368 4525 5763 7927 9162
0701 1579 3421 4594 5801 7957 9265
0766 1609 3531 4602 5895 8088 9310
0903 1743 3555 4644 5899 8097 9485
0952 1878 3950 4893 6043 8203 9695
0991 2055 4015 4997 6155 8574
1142 2079 4178 5264 6260 8673
1193 2252 4180 5275 6549 8679
1194 2293 4192 5288 6628 8684
1196 2318 4194 5469 6956 8763

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:116 DrawDate on:30/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 728441
2nd Prize Rs.7,000/- 70137
3rd Prize Rs.3,500/-
00470 35505 38045 52282 54737
55952 74409 75073 84796 96889
4th Prize Rs.200/-
0258 0633 0667 0847 2735 4378 4541
5134 5959 8674
5th Prize Rs.100/-
1805 1873 3243 3635 3901 4114 5191
9109 9705 9950
6th Prize Rs.50/-
0003 1600 3365 5125 6629 7806 9230
0131 1606 3454 5234 6810 7938 9269
0158 1928 3529 5320 6863 7956 9271
0189 1933 3568 5523 7075 7991 9422
0256 2109 3572 5652 7181 7998 9475
0438 2315 3741 5679 7214 8042 9504
0594 2380 3894 5835 7244 8123 9625
0644 2382 4145 5908 7317 8210 9646
0886 2406 4348 5934 7503 8493 9809
0906 2822 4406 5994 7518 8567 9971
0941 2902 4581 6020 7533 8719
1158 2969 4759 6200 7561 8891
1162 3022 4861 6244 7676 8968
1293 3103 4968 6342 7714 8999
1299 3296 5110 6454 7738 9216

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 636182
2nd Prize Rs.7,000/- 07929
3rd Prize Rs.3,500/-
09293 11512 12100 14895 23655
24948 44261 57219 69090 78667
4th Prize Rs.200/-
0224 0305 2092 4430 5228 6781 7842
7955 8450 9977
5th Prize Rs.100/-
0117 0162 0577 2903 4096 4427 6590
6639 8148 9574
6th Prize Rs.50/-
0195 1298 3218 4973 6519 7881 8991
0490 1367 3289 5158 6536 7920 9021
0496 1491 3361 5223 6581 7967 9104
0551 1640 3855 5467 6606 8022 9425
0622 1854 3981 5498 6619 8032 9498
0631 1875 4044 5583 6686 8167 9619
0740 2059 4049 5646 7272 8178 9825
0816 2106 4272 5705 7367 8262 9878
0972 2127 4306 5856 7392 8295 9938
1028 2138 4466 6003 7463 8595 9939
1035 2181 4526 6014 7586 8694
1078 2208 4534 6015 7717 8736
1108 2399 4557 6089 7728 8760
1287 2648 4640 6361 7774 8775
1292 2898 4835 6456 7824 8854

పెట్టుబడి దారులకు ఎపి స్వర్గం: స్పీకర్ కోడెల

విజయవాడ, ఆగస్టు30 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడేళ్ల బేబీ అని, అయినా అభివృద్ధిలో ముందుందని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ఆంద్రూ ఫ్లెమింగ్ బుధవారం ఉదయం శాసనసభ ప్రాంగణంలోని స్పీకర్ చాంబర్‌లో స్పీకర్ కోడెలను గౌరవపూర్వకంగా కలిశారు. శాసనసభ లోపలి భాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర పనులలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. తమ సత్తెనపల్లి నియోజక వర్గంలో 120రోజుల్లో 20వేల టాయిలెట్లు నిర్మించినట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం, అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో టాయిలెట్ల నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛాంధ్ర గురించి తక్కువ సమయంలో ఎక్కువగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

అలాగే శ్మశానవాటికలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. తమ నియోజకవర్గంలో 400శ్మశానవాటికలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణం, నీటిపారుదల, పరిశ్రమలు, విద్య, వైద్యం, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఇనె ్వస్టర్స్ పేరడైజ్‌గా స్పీకర్ అభివర్ణించారు. ఆ సందర్భంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ నెంబర్‌వన్ స్థానంలో ఉన్న విషయాన్ని ఆండ్రూ ప్రస్తావించారు. నదులు అనుసంధానంలో భాగంగా కృష్ణా గోదావరి నదులను అనుసంధానించినట్లు, 24గంటలు నిరంతరం విద్యుత్ అందిస్తున్నట్లు స్పీకర్ వివరించారు.

నేడు స్టాలిన్, రేపు దినకరన్

>> గవర్నర్‌ని కలసిన విపక్ష నేత స్టాలిన్‌కు సైతం ఇదే తరహా సమాధానం చెప్పడంతో ఇక ఢిల్లీకి వెళ్లి విషయం తేల్చుకోవాలని నిర్ణయించారాయన. ఈ క్రమంలోనే తన మిత్రపక్షాల నేతలతో కల్సి రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. మరోవైపు అన్నా డిఎంకె ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకున్నా మంటూ 20 మంది దినకరన్ వర్గ సభ్యులు తమకు తోడుగా మరి 27 మంది వరకు శాసనసభ్యులు ప్రభుత్వం నుంచి రానున్నారని ప్రకటించడంతో పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సిఎం, డిప్యూటీ సిఎంలు పళని, పన్నీరు సిద్దమవుతున్నారు.

విపక్షాల డిమాండ్‌ని కాదన్న గవర్నర్

ప్రజల విశ్వాసం కోల్పోయిన ముఖ్యమంత్రిని విశ్వాస పరీక్ష నిర్వహించేలా తక్షణం అసెంబ్లీని సమావేశ పరచాలంటూ విపక్ష డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ సారధ్యంతో విసికె, సిపిఐ ఎం, సిపిఐ, ఎంఎంకెపార్టీల ప్రతినిధులు బుధవారం గవర్నర్‌ను కలసి వినతి పత్రాన్ని అందించారు. సిఎం సొంత పార్టీకి చెందిన సభ్యులే మద్దతు ఉపసంహరించుకున్నట్లు ప్రకటనలు చేస్తున్నందున తక్షణం అసెంబ్లీని సమావేశ పరచి బల నిరూపణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. అయితే తమ విజ్ఞప్తిని గవర్నర్ తిరస్కరించినట్లు వీసికె పార్టీ నేత తిరుమవలవాస్ మీడియాకు చెప్పారు. విశ్వాస పరీక్ష విషయంలో కేవలం సిఎంపై తిరుగుబాటు ప్రకటించిన సభ్యుల లేఖలని పరిగణలోనికి తీసుకోలేమని గవర్నర్ స్పష్టం చేసారని చెప్పారాయన. తిరుగుబాటు సభ్యులంతా ఇప్పటికీ అన్నాడిఎంకె పార్టీలోని సభ్యులుగానే చెలామని అవుతున్నారని, వారు పార్టీని చీల్చి వేరే వర్గంగా వారు ఎక్కడా ప్రకటించని విషయాన్ని గుర్తెరగాలని విపక్ష సభ్యులకు గవర్నర్ ఈ సందర్భంగా సూచించినట్లు సమాచారం.

మరోవైపు విశ్వాసం కోల్పోయిన వారిని తలెత్తుకుని గవర్నర్ తిరుగుతున్నారని డిఎంకె పార్టీ చీఫ్, విపక్ష నేత ఎంకె స్టాలిన్ రాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావుపై విరుచుకుపడ్డారు. గవర్నర్‌ని కలసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ, సభ్యుల మద్దతు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రక్షించేందుకు గవర్నర్ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందని, రాజకీయాలకు దూరంగా ఉండాల్సి న వ్యక్తి రాష్ట్రంలో రాజకీయ సంక్షోభాన్ని తన మాతృసంస్థ బిజెపికు అనుకూలంగా ఉండేలా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి పళనిసామి విశ్వాస పరీక్ష అవసరమేలేదని చెప్పడం పట్ల తన నిరసన వ్యక్తం చేసిన స్టాలిన్. రాష్ట్రంలోని తమ మిత్ర పక్షాలతో పాటు కలసి వచ్చే అన్ని పార్టీలను తీసుకుని గురువారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుస్తామని, తమిళనాట వాస్తవ పరిస్థితి, గవర్నర్ వివాదస్పద నిర్ణయాలపై ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రపతి సైతం ఈ అంశంపై స్పందించకుంటే చివరికి కోర్టును ఆశ్రయించే అవకాశాలూ తమకు ఉన్నాయని ఓ ప్రశ్నకు సమాధానంగా స్టాలిన్ వివరించారు. ప్రస్తుతం మైనార్టీలో నడుస్తున్న పళని సర్కారుకు గవర్నర్ తాజా నిర్ణయం ఊరటనిచ్చే అంశమేనని అన్నాడిఎంకె పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో దినకరన్ వెంట నడిచిన సభ్యులపై వేటు వేయాలన్న తమ వ్యూహానికి పళని, పన్నీరులు మరింత పదునుపెడుతూ, ప్రక్రియను వేగవంతం చేసేలా యత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు పార్టీ కార్యవర్గాన్ని సెప్టెంబర్ 12 సమావేశ పరచడంతో పాటు అదేరోజున శాసనసభ్యులంతా హాజరయ్యేలా చూడటం ద్వారా తమ బలాన్ని పార్టీ వేదికపై నిరూపించుకోవాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఇదే రోజున పార్ట ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవటంతో పాటు దినకరన్ వర్గంపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని యోచిస్తోంది. కాగా సోమవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాసనసభ్యులంతా పాల్గొన్నట్లు రాష్ట్ర మంత్రులు మీడియాకు చెప్పారు.

సరికొత్త వ్యూహాలతో దినకరన్

ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించినట్లు లేఖలు అందించినా గవర్నర్ సిఎంని బల నిరూపణ చేసుకోవాలని ఆదేశించక పోవటం పట్ల ఆగ్రహంతో ఉన్న దినకరన్ వర్గం, మరిందరు సభ్యులను తమవైపుకుతిప్పుకునేందుకు యత్నాలు ప్రారంభించినట్లు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 20 మందిగా ఉన్న తమతో కనీసం మరి 27 మంది సభ్యులు కలసి వస్తున్నారంటూ పదే పదే మీడియాకు వెల్లడిస్తుండటంతో పార్టీ సభ్యులకు గాలం వేయటంతో పాటు పళని, పన్నీరులను గందరగోళం సృష్టించి లబ్ది పొందాలని దినకరన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే బుధవారం మరోమారు దినకరన్ తన వర్గ సభ్యులు ఇచ్చిన లేఖలపై చర్యలు చేపట్టాలని గవర్నర్‌ని కల్సి కోరారు. మరి కొంత మంది శాసనసభ్యులు తమతో కలసి వచ్చే అవకాశాలున్నట్లు ఈ సందర్భంగా ఆయన గవర్నర్‌కి తెలియ జేస్తూ ఫ్లోర్ పరీక్ష ఏర్పాటు చేయాలని కోరారు. అయితే ఈ సందర్భంగా పార్టీలో అంతర్గత చీలిక వ్యవహారాలలో తను జోక్యం చేసుకోబోనని గవర్నర్ దినకరన్‌కి స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో తాము కూడా రాష్ట్రపతిని కలవాలని దినకరన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

పిఎస్ఎల్‌వి సి-39 రాకెట్ ప్రయోగం

>> ఇస్రో రూపొందించిన ఉపగ్రహ వ్యవస్థ కోసం జరుగుతున్న ప్రయోగం. ఇండియన్ రీజనల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం స్వదేశీ పరిజ్ఞానంతో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. మన దేశీయ పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ఈ సిరీస్ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఏడు ఉపగ్రహాలను ఇప్పటికి ప్రయోగించారు. అయితే అందులో ఒకటి మొరాయించింది. దీనికి రీప్లేస్‌మెంట్‌గా గురువారం ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. ఒకే వ్యవస్థ కోసం ప్రయోగించిన ఉపగ్రహాలలో ఒకటి పనిచేయకపోవడం, దానికి ప్రత్యామ్నాయంగా మరో ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించడ ఇస్రోకు తొలిసారి. ఈ కారణం చేతనే ఐఆర్ఎన్ఎస్ఎస్ 1హెచ్ ప్రయోగంపై ఆసక్తి నెలకొంది. ఇస్రో భారత క్షేత్రీయ దిక్సూచి ఉపగ్రహ వ్యవస్థ రూపొందించుకోడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. ఇప్పటికీ ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం విశేషం. ఈ సిరీస్‌లో 7వ ఉపగ్రహాన్ని గత ఏడాది ఏప్రిల్ 28న ప్రయోగించినప్పుడు భారత ప్రధానితో పాటు పలువురు అభినందించారు. మరికొన్ని మాసాల్లోనే స్వదేశీ జిపిఎస్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని భావించారు. ఇస్రో చైర్మన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఆరంభంలో ప్రయోగించిన ఒక ఉపగ్రహం పనిచేయని కారణంగా ఈ వ్యవస్థలో రీప్లేస్‌మెంట్ అవసరమైంది. దీన్ని మళ్లీ రూపొందించి ప్రయోగించడానికి కాలవ్యవధి తప్పలేదు. ఈ మధ్యలో ఒకే రాకెట్‌తో 104 ఉపగ్రహాల ప్రయోగం, భారీ రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3 ప్రయోగం వంటివాటితో బిజీ అయిన శాస్త్రవేత్తలు ప్రస్తుతానికి 8వ దిక్సూచి ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సిద్ధమయ్యారు. ఈ రాకెట్ ప్రయోగం కోసం బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటలకు శ్రీహరికోటలో కౌంట్‌డౌన్ మొదలైంది. రెండవ ప్రయోగ వేదికపై నాలుగు దశలతో నిర్మితమైన పిఎస్ఎల్‌విలో రెండు, నాల్గవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియ జరుపుతున్నారు. అనంతరం గురువారం రాకెట్‌లోని సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. గురువారం రాత్రి 7గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇస్రో చైర్మన్ ఎఎస్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ సన్నాహాలు చేస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగం జరిగిన 19 నిమిషాల 25 సెకన్లకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. పిఎస్ఎల్‌వి సి-39 రాకెట్ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటలో సిఐఎస్ఎఫ్ దళాలు, స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటిదాకా ఈ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు వస్తున్న వివిపిల వివరాలు తెలియలేదు. ఎటువంటి హడావుడి లేకుండా రాకెట్‌ను ప్రయోగించి ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు తమ పని చేసుకుపోతున్నారు.

రైతుకు నష్టం రానివ్వం

>> ప్రధానంగా భూరికార్డుల ప్రక్షాళన. ఇందులో భాగంగా రికార్డుల్లో వుండే చిత్రవిచిత్రమైన చిక్కులు, వివాదాలు తలెత్తే అంశాలన్నీ పోవాలి. రికార్డుల్లో ఉన్న అస్తవ్యస్త లెక్కలు చిక్కులకు, వివాదాలకు దారి తీస్తున్నాయి. బై నంబర్ల గోల్‌మాల్ లేకుండా పోవాలి. రైతుకు న్యాయపరమైన చిక్కులు పూర్తిగా పోయి ప్రశాంతంగా వ్యవసాయం చేసుకోవాలి. కోట్లాది బ్యాంకు ఖాతాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న 'కోర్ బ్యాంకింగ్' విధానాన్ని భూ రికార్డులకు అనుసరించాలి. భూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత కోర్ బ్యాంకింగ్ తరహాలో ఎప్పటికప్పుడు చోటు చేసుకునే మార్పులకు అనుగుణంగా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలి. దీని కోసం 1000 మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధికారులను, ప్రత్యేకించి రెవెన్యూ శాఖలో పనిచేయటానికి నియమించాలి. ఆన్‌లైన్‌లో ఎటువంటి సమాచారమైనా పట్టాదారులకు లభ్యం అయ్యే విధంగా రికార్డుల్లో ఉండాలి. భూ ప్రక్షాళన ఒకవైపు జరుగుతుండగా అది పూర్తయ్యే సరికి ఐటీ ఆఫీసర్ల నియామకం కంప్యూటర్లు, సర్వర్ల కొనుగోలు, కంప్యూటర్ అనుసంధానం పూర్తి కావాలి. మ్యూటేషన్ ప్రక్రియ రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఎప్పటికప్పుడు జరిగిపోవాలి. రైతులు తమ క్రయవిక్రయాల కోసం రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు ఒకే ఒక్కసారి వెళ్లే వెసులుబాటు ఉండాలి. ఆ తర్వాత వారి పాస్ బుక్కులు కొరియర్ ద్వారా ఇంటికే రావాలి. ఒక్క కలెక్టర్ కోర్టు మినహా మిగతా ఇతర రెవెన్యూ కోర్టులన్నీ రద్దు చేయాలి. బ్యాంకుల్లో రైతుల పాస్ బుక్కులు కుదువ పెట్టించుకునే విధానం పోవాలి. కంప్యూటర్ ఆధారిత సమాచారం ఆధారంగా రైతులకు రుణాలు మంజూరు చేయాలి. భూమి భూ సంబంధమైన వ్యవహారాలు, రాజ్యాంగ పరంగా రాష్ట్ర పరిధిలో ఉంటాయి. కాబట్టి దానికి సంబంధించిన చర్యలు చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం. కాబట్టి దీనికి అనుగుణంగా న్యాయపరమైన చిక్కులకు ఆస్కారం లేని విధంగా రికార్డుల ప్రక్షాళన జరగాలి. భూ ప్రక్షాళన, రికార్డుల సవరణకు సంబంధించి పకడ్బందీగా త్వరితగతిన పని పూర్తి చేసే ఎంఆర్‌ఓ, ఆర్డీఓ అధికారులకు, జిల్లాకు ప్రోత్సాహకాలు, సర్టిఫికేట్లు ఇవ్వాలి. ఆగస్టు 31న కలెక్టర్ల, ఆర్డీఓలు ఇతర రెవెన్యూ సంబంధిత అధికారుల సమావేశం తర్వాత త్వరలోనే రాష్ట్రంలోని ఎంఆర్‌ఓలందరితో (తహశీలా ్దర్లు) సమావేశం ఏర్పాటు చేయాలి. సిఎం కెసిఆర్ వద్ద జరిగిన సమీక్షలో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటి రామారావు, మేయర్ బొంతు రామ్మోహన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సిఎంఓ అధికారులు, భూరికార్డుల ప్రక్షాళన మిషన్ డైరెక్టర్ కరుణ, కలెక్టర్లు రఘునందన్‌రావు, వెంట్రామ్‌రెడ్డి, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గాంధీలో స్వైన్‌ఫ్లూ రోగి మృతి

హైదరాబాద్ (చిలకలగూడ), ఆగస్టు 30, ప్రభాతవార్త: గాంధీ ఆసుపత్రిలో ప్రస్తుతం 12 మంది స్వైన్‌ఫ్లూ బాధితులు చికిత్స పొందుతుండగా, వారిలో నలుగురి పరిస్థితి విషమంగా మారిందని వైద్యులు తెలిపారు. నలుగురిలో ఇద్దరు మహిళలు, మరో ఇద్దరు పురుషులున్నారు. మరికొందరికి బుధవారంనాడు రక్తనమూనాలను సేకరించి పరీక్షలకు పంపినట్లు అధికారులు తెలిపారు. నగరంలోని నామాలగుండుకు చెందిన గణేశ్ (68) కొంతకాలంగా జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. జ్వరం తగ్గకపోవడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు ఈ నెల 28వ తేదీన గాంధీలో చేరారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.

శ్రీరామ్‌సాగర్‌కు వరద నీరు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల శ్రీరామ్ సాగర్‌లోకి వరద నీరు చేరుతుంది. ఈ మేరకు బుధవారం ప్రాజెక్టులోకి 40602 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తుందని ప్రాజెక్టు నీటి మట్టం 1071.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 90.31 టిఎంసిలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 32.70 టిఎంసిల నీరు ఉంది. కృష్ణా బేసిన్‌కు సంబంధించి శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల లోకి అతి తక్కువ నీరు చేరుతుంది. దీంతో ఈ ప్రాజెక్టులలో నీటి మట్టం గణనీయంగా పడిపోయింది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, బుధవారం కేవలం 786 అడుగులకే పరిమితమైంది. నాగార్జున సాగర్ నీటి మట్టం 590 అడుగులకు గాను 500ల వరకే ఉంది. నిజాం సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1405 అడుగులకు గాను 1386 అడుగులే ఉంది.

ముగ్గురు తెలంగాణ మంత్రులపై కేసులు కొట్టేసిన రైల్వే కోర్టు



కేసులనుంచి విముక్తిపొందిన మంత్రులు కెటిఆర్, నాయిని, పద్మారావు

సికింద్రాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణ మంత్రులపై నమోదైన కేసులను రైల్వేకోర్టు న్యాయమూర్తి బుధవారం కొట్టివేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నేపథ్యంలో రాజీలేని పోరాటం చేసిన టిఆర్ఎస్ ఉద్యమకారులపై 2011లో జరిగిన రైల్‌రోకో సందర్భంగా మౌలాలి రైల్వేస్టేషన్ వద్ద పట్టాలపై బైఠాయించిన 14 మందిపై అప్పట్లో కేసులు నమోదు చేశారు. వీరిలో మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తీగుల్ల పద్మారావుగౌడ్, నాయిని నరసింహారెడ్డికూడా ఉన్నారు. గత ఆరు సంవత్సరాలుగా రైల్వేకోర్టులో కేసు విచారణలో ఉంది. గురువారం బోయిగూడలోని రైల్వే కోర్టుకు మంత్రులతోపాటు నాటి కేసులో నిందితులు హాజరయ్యారు. ఈమేరకు మంత్రులు, ఇతరులపై కేసు కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. 2011 మార్చి ఒకటిన మౌలాలి స్టేషన్ వద్ద జరిగిన రైల్‌రోకో సందర్భంగా సికింద్రాబాద్ ఆర్‌పిఎఫ్ అధికారులు కెటిఆర్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, నాయిని నరసింహారెడ్డి, డి.లక్ష్మీనారాయణ, టి.పద్మారావు, సుభాష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పరుకురాంరెడ్డి, ఎస్.వెంకటేశ్‌గౌడ్, విద్యారాణి, నరసింహాచారి, పోచయ్య యాదవ్, బేతాల బాల్‌రాజ్, సుబ్బారావులపై కేసులు నమోదు చేశారు. వీరిపై 174(ఎ), 145(బి), 147 కేసులు పెట్టారు. కోర్టు నుంచి బయటకు వచ్చిన అనంతరం టిఆర్ఎస్ నాయకులు మీడియాలు పంచిపెట్టారు. నాటి ప్రభుత్వాలు అక్రమంగా తమపై కేసులు నమోదు చేశాయని అనంతరం మీడియాతో హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. కేసును అన్నికోణాల నుంచి పరిశీలించిన తరువాత గౌరవ న్యాయమూర్తి తమపై కేసును కొట్టివేస్తున్నట్టు ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. కేసును కొట్టివేయడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాలుగా, సుమారు 25సార్లు తాము కోర్టుకు హాజరయ్యామన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు ఎంతో గౌరవముందని తెలిపారు. మంచిర్యాల, ఖాజీపేట స్టేషన్లలో కూడా తమపై రైల్వే కేసులు నమోదైనట్లు సమాచారం ఉందన్నారు. ఇప్పటికే కెటిఆర్‌కు సమన్లు అందాయని తెలిపారు. సిఎం కెసిఆర్‌పైకూడా కేసులు నమోదైనట్లు తమకు సమాచారం ఉందన్నారు. బుధవారం ఉదయాన్నే నేతృత్వంలో బోయిగూడలోని రైల్వే కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్‌శ్రేణులు తరలివచ్చాయి. కోర్టు నుంచి బయటకు వచ్చిన అనంతరం వారు పెద్ద సంఖ్యలో జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.

హైదరాబాద్‌లో ఆయిల్ సీడ్ కిసాన్ మేళా

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రిసెర్చ్ (ఐసిఎఆర్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జాతీయ ఆయిల్ సీడ్ కిసాన్ మేళా (ఎన్‌ఒకెఎం) జరుగుతుంది. సెప్టెంబరు 10వ తేదీ నుండి 11వ తేదీ వరకూ హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఐసిఎఆర్ ప్రాంగణంలో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎ.విశ్వనాథరెడ్డి బుధవారం తెలిపారు. ఈ మేళాలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆయిల్ విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులు పాల్గొంటారన్నారు. ప్రధాన ఆయిల్ విత్తన ఉత్పత్తిచేసే రైతులతోపాటు, ఎన్జీఒలు, కెవిఆర్, విస్తరణ అధికారులు, వ్యాపారవర్గాలు, ఎగుమతిదారులు, విత్తన కంపెనీలు, డీలర్లు పాల్గొంటారని వివరించారు. అంతేకాకుండా ఐసిఎఆర్ అధికారులు, కేంద్ర, రాష్ట్రానికి చెందిన వ్యవసాయ అధికారులు, సైంటిస్టులు, రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన వారు ఇందులో పాల్గొంటారు. రైతులు, రాష్ట్ర విస్తరణాధికారులు, ఎనీజవోలు, వ్యాపారులు, ఆయిల్ సీడ్స్ ఎగుమతిదారులు, కంపెనీలు, డీలర్లు, సైంటిస్టులు తదితరులు అందరినీ ఒకే వేదిక మీదకు తీసుకురావడమే ఈ కిసాన్ మేళా ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. వారి వారి అనుభవవాలు, పరిజ్ఞానాన్ని ఈ మేళాలో ఒకరినొకరు పరస్పరం పంచుకుని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. ఇటువంటి కిసాన్ మేళాలను నిర్వహించడం ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, మేలైన పద్ధతులను తెలుసుకుని వాటిని అమలు చేయవచ్చని విశ్వనాథరెడ్డి తెలిపారు.

ఉపాధి కల్పన సామాజిక బాధ్యత

ప్రముఖ వ్యాపార వేత్త ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త; వ్యాపారంలో కేవలం లాభాపేక్ష మాత్రమే కాకుండా, ఎంతమందికి ఉపాధి కల్పిస్తున్నాం అనేది కీలకం అని ప్రముఖ వ్యాపార వేత్త ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. మాధాపూర్ లోని ఓ హోటల్‌లో జరిగిన ప్రముఖ పెయింట్స్ సంస్థ 15వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాపారంతో పాటూ ఎక్కువ మందికి ఉపాధి కల్పించటం లక్ష్యంగా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. అప్పు చేయకుండా నడిచేది గొప్ప వ్యాపారం అని, అప్పుడే వ్యాపారానికి ఎలాంటి ఆందోళన లేకుండా స్థిరత్వం వస్తుందని ఆయన పెర్కొన్నారు. పెయింట్స్ ఉద్యోగిగా ప్రవేశించి, నేడు సుమారు 1500 మందికి ఉపాధి కల్పిస్తూ పెద్ద స్థాయికి ఎదిగిన శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అభినదించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారని, రాబోయే రోజుల్లో తమ సంస్థ సేవలను దేశవ్యాప్తంగా విస్తరించడం లక్ష్యంగా పెటుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగేష్, వేణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ

కీర్తి పురస్కారాల ప్రదానోత్సవం

తెలుగు జాతి కళలను ప్రాథమికస్థాయి నుండే పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి: స్వామిగౌడ్



హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సభలో మాట్లాడుతున్న స్వామిగౌడ్

హైదరాబాద్ (నాంపల్లి), జూలై 30, ప్రభాతవార్త: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మన తెలుగుజాతి కళలు, కళాఖండాలను ప్రాథమికస్థాయి నుండే పాఠశాలల్లో ప్రవేశపెట్టి చిన్ననాటి నుండే పరిచయం చేయాలని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ సూచించారు. పాఠశాలల్లో ఒక పీరియడ్ వీటికి కేటాయించి విద్యార్థులకు నేర్పిస్తే తర్వాత తెలుగు విశ్వవిద్యాలయానికి వచ్చి సులభంగా మాస్టర్ డిగ్రీ చేసే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలైన నాట్యం, నాటకం, అవధానం, పత్రికా రచన, మహిళాభ్యుదయం, గ్రంథాలయం, సంఘసేవ, జానపద కళలు, లలిత సంగీతం, ఇంద్రజాలం, జ్యోతిషం, కార్టూన్, గజల్ తదితరరంగాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి విశేషమైన సేవలందించిన 39మంది ప్రముఖులకు 2016 సంవత్సరానికిగాను కీర్తి పురస్కారాలను బుధవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో అట్టహాసంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనకమామిడి స్వామిగౌడ్, ఆత్మీయ అతిథిగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు మంగారి రాజేందర్ (జింబో) పాల్గొన్న సభకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ ప్రసంగిస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగునేలలో ఉన్నటువంటి గౌరవాన్ని, కన్నతల్లి మాతృభాష తెలుగు, కళలను దేశవిదేశాల్లో మరచిపోకుండా కాపాడుతూ తెలుగు చక్కదనాన్ని, చిక్కదనాన్ని రుచి చూపిస్తుందని కొనియాడారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి విశ్వవిద్యాలయంగా, ముమ్ముందు అక్కడా ఇక్కడా వేర్వేరు విశ్వవిద్యాలయాలుగా ఏర్పడినా మన తెలుగుజాతి కళలను ఒకరికొకరు పంచుకొని తద్వారా తెలుగు కళలను, తెలుగునేలను, తెలుగు జాతిని కాపాడుకున్న వాళ్లమవుతాయని పేర్కొన్నారు. అభ్యుదయ భావాలు గల రచయితలు సమాజాన్ని తట్టిలేపి సామాన్యుడికి బాధ్యతలను గుర్తుచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. రచయితలు వ్రాసిన రచనలోనే తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగామని స్పష్టం చేశారు. చైతన్యవంతులైన అభ్యుదయ రచయితలను నేను కోరుకుంటున్నా - తెలంగాణ వీణ తీగలు తెగిపోయాయి. ఎవరు వాయించారో, ఎందుకు వాయించారో తెలువదు గానీ వాయించునోడు మీకు తెలుసు. కానీ మాకు మాత్రం తెగిన తీగలే కనబడుతున్నాయి. ఆ తీగలను సవరించి వీణను మళ్లీ పలికించండి, బంగారు తెలంగాణ వైపు అడుగులు వేయించండి. తెలిసో తెలియక ఉద్యమంలో చేసిన ఉద్రిక్తత ఉద్వేగంలో జరిగిన పొరపాట్లను ప్రపంచంలోనే అగ్నిగోళాలు సృష్టించగల మీ రచనలతో సవరించండి. ప్రభుత్వ, సంస్థల పొరపాట్లు ఎక్కడున్నాసరే తప్పకుండా విమర్శించండి. వాటిని సద్విమర్శగా తీసుకొంటాం. ఆ తప్పులు సరిదిద్దుకుంటాం. ప్రజలకు అవకాశమున్నంత వరకు మంచిపనులు చేస్తామని స్వామిగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కీర్తి పురస్కారాలు పొందిన వివిధరంగాలకు చెందిన వారిని ఎంతగానో అభినందించారు. ముందుగా సభకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి స్వాగతం పలికారు. ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అధ్యక్షోపన్యాసంచేస్తూ తన అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంతో పారదర్శకతతో ఎంపికచేసిందన్నారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు, దేశ విదేశాల్లో తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏవిధంగా కాపాడుతుందో సవివరంగా తెలియజేశారు. కీర్తి పురస్కారాలకు ఎంపిక చేసిన 39మంది ప్రముఖుల్లో ఈ రోజు ఆయారంగాల్లో విశేష సేవలందించిన 20మందిలో విచ్చేసిన 16మందికి విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి నిర్వహణలో కీర్తి పురస్కారాలను ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈరోజు కీర్తి పురస్కారాలు అందుకున్న వారిలో మేరెడ్డి యాదగిరిరెడ్డి (సృజనాత్మక సాహిత్యం), డా. డి.సూర్యకుమార్ (పరిశోధన), వల్లూరి చిన్నయ్య (జీవితచరిత్ర), బండారు సుజాతా శేఖర్ (ఉత్తమ రచయిత్రి), సిద్ధార్థ (వచన కవిత), కర్నాటి లింగయ్య (వివిధ ప్రక్రియలు), యం.వెంకటేశ్వర రావు (పత్రికా రచన), సత్తెనపల్లి నరసింహాచారి (అవధానం), రహమతుల్లా (కథ), ఎస్‌డివి.అజీజ్ (నవల), డా. బొడ్డుల వెంకటేశం (భాషాచ్ఛంద సాహిత్య విమర్శ), డా. నాగేందర్ (సాహిత్య విమర్శ), ఎన్.ఆర్.వెంకటేశం (పద్య రచన), పుప్పాల కృష్ణమూర్తి (బాలసాహిత్యం), వేల్పుల నారాయణ (తెలుగు గేయకవిత), గిరిజా మనోహర్ (కాల్పనిక సాహిత్యం)లు ఉన్నారు. ఈ కీర్తి పురస్కారాలు ఒక్కొక్క పురస్కారం కింద 5,116 రూపాయల నగదు, పురస్కారపత్రం, శాలువతో అతిథుల చేతులమీదుగా పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు.

టీచర్ పోస్టుల భర్తీకోసం రాష్ట్రవ్యాప్త ఆందోళన

ప్రభుత్వానికి తెలంగాణ నిరుద్యోగుల జెఎసి హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: వారం రోజుల్లో టీచర్ పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ జారీ చేయకపోతే.. రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టాలని బి.ఎడ్, డి.ఎడ్, భాషా పండితుల సమావేశం నిర్ణయించింది. బుధవారం నగరంలోని శిల్పిఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు. సమావేశానికి తెలంగాణ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య ప్రసంగిస్తూ డిఎస్సీ జాప్యం జరుగుతుందనే కారణంతో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని నిరుద్యోగ అభ్యర్థి మన్నెపు రామకృష్ణ మంగళవారం చనిపోయారని, అంతకుముందు నలుగురు మృతిచెందారని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం ఏవేవో కుంటిసాకులతో ఇంకా జాప్యం చేస్తున్నదనీ, ఇప్పటికైనా వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఆత్మహత్యల ఆపాలని సిఎంను ఆయన కోరారు. 'అన్ని వివరాలు సిద్దంగా ఉన్నవి టీచర్ పోస్టుల భర్తీకి టెట్ ఫలితాలు ప్రకటించగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నెలరోజుల క్రితం ప్రకటించారనీ ఇటీవల 15 రోజుల క్రితమే టెట్ ఫలితాలు ప్రకటించారు కానీ..ఇంకా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇదిగో..అదిగో అని జాప్యం చేస్తున్నారని కృష్ణయ్య మండిపడ్డారు. దీనిపై సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతున్నారని ఇది సరికాదన్నారు. ఇప్పటికే గత మూడేళ్ల 4నెలలుగా 6సార్లు వివిధ కారణాలు చూపుతూ టీచర్ పోస్టుల భర్తీకి వాయిదాపై వాయిదాలు వేశారన్నారు. ఇప్పుడు తాజాగా పాతజిల్లాల ప్రకారం భర్తీ చేయాలా? కొత్త జిల్లాల ప్రకారం భర్తీచేయాలా? అంటూ సరికొత్త వివాదాన్ని తెరమీదకు తెచ్చారని ఇది సరైందికాదన్నారు. న్యాయ, చట్ట, సాంకేతిక పరమైన అవరోధాలు రాకుండా చర్చించి నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన ప్రభుత్వానికి



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

సూచించారు. సుప్రీంకోర్టు ఈసెప్టెంబర్ 12లోగా టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీచేయాలనీ ఆదేశాలు జారీ చేసిందని, కానీ ప్రభుతవ ం సుప్రీం ఆదేశాలు అమలు చేయకుండా సాకులు వెతుకుతుందని కృష్ణయ్య విమర్శించారు. టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉన్నట్లు కని ్పంచడం లేదని, ఎందుకంటే కొందరు ప్రభుత్వంలోని పెద్దలు టీచర్ ్స రిక్రూట్‌మెంట్ వాయిదా వేయాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖలు ఇవ్వమంటూ టీచర్ యూనియన్లపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఇప్పటికే రెండు టీచర్ యూనియన్స్ రహస్యంగా లెటర్స్ ఇచ్చారనీ, మిగతా టీచర్స్ యూనియన్స్ కూడా కోరుతున్నారనీ ఇది సరికాదిన ఇదిగో డిఎస్సీ, అదిగో డిఎస్సీ అటూ విద్యాశాఖ ఇప్పటికే 24సార్లు ప్రకటనలు ఇచ్చారని కృష్ణయ్య దుయ్యబట్టారు. ఇప్పుడుకూడా ఎలాంటి అవరోధాలు లేకున్నా నోటిఫికేషన్ జారీచేయకుండా జాప్యంచేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీ వాయిదా వేయడానికి గత 3 ఏళ్ల 4 నెలలుగా ఆరుసార్లు కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేశారని కృష్ణయ్య ధ్వజమెత్తారు. టీచర్ పోస్టులు భర్తీచేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని, విద్యార్థుళలు టిసీలు తీసుకుని ప్రైవేటు స్కూళ్లకు వెళ్లిపోతున్నారన్నారు. విద్యార్థుల్లేరనే కారణంతో ఆపాఠశాలలు మూసివేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని ఇలా దాదాపు 4600 ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు ప్రతిపాదనలను సిద్ధం చేశారన్నారు. వెంటనే టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన జారీ చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ ్చరించారు. ఈసమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జకృష్ణ, కార్యదర్శి గుజ్జరమేష్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, కళా మండలి అధ్యక్షుడు రామలింగం, వేల్పుల బిక్షపతి, అంజి, వందలాది మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.

మార్క్సిజానికి ప్రత్యామ్నాయం లేదు: సురవరం

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: మార్క్సిజానికి మరో ప్రత్యామ్నాయం లేదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కారల్ మార్క్స్ పెట్టుబడి గ్రంథం 150వ వార్షికోత్సవ మహాసభలో సురవరం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమకాలీన ప్రపంచంలో అనేక మార్పులు చేటు చేసుకుంటున్నప్పటికీ నేడు మార్క్సిజం అవశ్యకత మరింత పెరిగిందన్నారు. ప్రస్తుత సమస్యలు, ఇబ్బందులు, బాధల నుండి మానవాళి విముక్తికి పెట్టుబడి గ్రంథం దిక్సూచి కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రపంచంలో అతివేగంగా కమ్యూనిస్టు సిద్దాంతం వ్యాపించిందని, కార్మిక వర్గం అనేక రూపాల్లో పోరాటం చేయడానికి ఒక స్పష్టమైన మార్గాన్ని మార్క్సిజం చూపిందన్నారు. పెట్టుబడీ దారి వ్యవస్థపై పోరాటాలు చేసేందుకు కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందన్న విషయాన్ని వెల్లడించిందన్నారు. ఎన్నికల్లో ఓటమి పాలైనంత మాత్రాన మార్క్సిజం కాలం చెల్లిందని, కమ్యూనిస్టులు ఉనికి కోల్పోతున్నారని దుష్ప్రచారం సాగుతోందని విమర్శించారు. మోడి పాలనలో ముస్లిం మైనారిటీలతో పాటు దళితులు, మేధావులు, కమ్యూనిస్టులపై దాడులు పెరిగాయని వీటిని ఎదుర్కోవాలంటే లౌకికవాద శక్తులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సభలో పార్టీ రా ష్ట్ర సహాయ కార్యదర్శులు పల్లా వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుండ మల్లేష్, ఈర్ల నరసింహా, ఎన్.బాలమల్లేష్, మల్లెపల్లి ఆదిరెడ్డి, పశ్యపద్మ, తక్కళ్ళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి

స్నేహితురాలిని వేధించిన కేసులో విద్యార్థి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఉస్మానియా వర్శిటీకి చెందిన ఓ పిజి విద్యార్థి తన స్నేహితురాలిని వేధింపులకు గురిచేయడంతో పాటు ఆమె గురించి ఫేస్ బుక్‌లో అసభ్యకరంగా ప్రచారం చేస్తున్న కేసులో అరెస్టయ్యాడు. సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. వరంగల్ జిల్లా తొర్రూర్‌కు చెందిన ఎర్రం నరేష్ (25) ఓయు హాస్టల్‌లో వుంటూ జియో పిజిక్స్‌లో పిజి చేస్తున్నాడు. ఇతనితో పాటు హనుమకొండకు చెందిన సంధ్య అనే యువతి కూడా చదువుకుంటోంది. వీరిద్దరు ఒకే విభాగం విద్యార్థులు కావడంతో ఏడాదిగా స్నేహితులుగా వున్నారు. ఇది అదనుగా తీసుకున్న నరేష్ సంధ్యతో అమర్యాదగా ప్రవర్తించాడు. దీంతో సంధ్య, నరేష్‌తో స్నేహానికి గుడ్‌బై చెప్పింది. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్న నరేష్ ఫేస్ బుక్‌లో ఆమె గురించి అసభ్యంగా వ్యాఖ్యలు చేయసాగాడు. సంధ్య చిన్ననాటి స్నేహితులతో ఆమె గురించి లేనిపోని అబద్దాలు చెప్పసాగాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న బాధితురాలు షీ బృందం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టిన షీ బృందం పోలీసులు దీనికి నరేష్ కారకుడుగా తేల్చారు. నిందితుడిపై ఐటి సెక్షన్‌తో పాటు ఐ పిసి 201 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. నిందితుడి ని బుధవారం అరెస్టు చేసి ఫేస్ బుక్‌లో వ్యాఖ్యలు చేసేందుకు వాడిన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. ఎసిని రఘువీర్ నేతృత్వంలోని బృందం ఈ కేసును విచారించింది.

నేడు పార్లమెంట్ సభ్యులతో నగరాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అమలు పై మంత్రి కెటిఆర్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చే లోక్‌సభ స్థానాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే మొదటగా మల్కాజిగిరి నియోజవర్గం పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల అమలుపై గురువారం బేగంపేటలోని మెట్రోరైల్ భవన్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు సమీక్షించనున్నారు. కాగా బుధవారం పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను మల్కాజిగిరి ఎంపి మల్లారెడ్డి ఇతర పార్లమెంట్ సభ్యులతో, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కార్యక్రమాల అమలు, చేపట్టాల్ ్సన నూతన పనులను విషయంలో ప్రత్యేక సమావేశంలో నిర్వహించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశానికి నగర పరిధిలోని రాజ్యసభ సభ్యులతో పాటు స్థానిక లోక్‌సభ సభ్యులు, శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొంటారు. ఆ తరువాత సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల నియోజకవర్గాల సమీక్ష సైతం నిర్వహించనున్నారు.

సెప్టెంబరు మొదటి వారంలో గవర్నర్‌కు గాంధీలో శస్త్రచికిత్స

హైదరాబాద్ (చిలకలగూడ), ఆగస్టు 30, ప్రభాతవార్త: గాంధీలో రాష్ట్రగవర్నర్ నరసింహన్‌కు సెప్టెంబరు మొదటివారంలో శస్త్ర చికిత్స జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈయన కాలులో ఆనెలు ఏర్పడటంతో వాటిని తొలగించేందుకు వైద్యులు తగినఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గవర్నర్ నరసింహన్ రెండుసార్లు ఆసుపత్రికి వచ్చారు. శస్త్రచికిత్స చేయాల్సి ఉన్న నేపథ్యంలో పలు వైద్య పరీక్షలుకూడా ఇక్కడే నిర్వహించారు. త్వరలో శస్త్రచికిత్స తేదీని ప్రకటిస్తామని అధికారులు వెల్లడించారు.

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

వరదలతో వణుకుతున్న ముంబయి

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ప్రజలపై ప్రకృతి పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. దేశంలో ఎన్నో ప్రాంతాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. కోట్లాది ఎకరాలలో పంటలు నీటి కోసం నోర్వెళ్లబెడుతున్నాయి. మరొకపక్క మరికొన్ని ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టిస్తున్నది. మహారాష్ట్రలోని ముంబాయి నగరందాని పరిసర ప్రాంతాలలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలు ప్రజాజీవనాన్ని స్తంభింపచేశాయి. సోమవారం నుండి ఎడతెరపి లేకుండా కురిసినవర్షాలు ముంబాయి నగరంతోపాటు నవీ ముంబాయి, థానేప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టుప్రాంతాల్లో వేలాదిమంది ప్రజలు నిరాశ్రులయ్యారు. నౌకాదళాన్ని రంగంలోకి దింపి సహాయచర్యలు చేపడుతున్నారు. వరద నీటిలో చిక్కుకున్నవారికి ఆహారపొట్లాలను అందిస్తున్నారు. మంగళవారం రాత్రి వర్షం తగ్గడంతో సహాయచర్యలు బుధవారం నుంచి ముమ్మరం చేశారు. అయితే మరో రెండు రోజుల పాటు ముంబాయి, దక్షిణగుజరాత్, కొంకణ్, గోవా, విదర్భ ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పూణెలోని భారత వాతావరణ శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెందుతున్నారు.

అల్పపీడనం వాయుగుండంగా మారడంతోవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ నిపుణులు అంచనావేస్తున్నారు. మరొకపక్క ప్రభుత్వం అవసరమైతే సహాయ చర్యలు చేపట్టేందుకు హెలికాప్టరును కూడా రంగంలోకి దించేందుకు సిద్ధమయింది. భారత జాతీయ విపత్తునిర్వహణ ప్రతిస్పందన దళాలను సంసిద్ధం చేశారు. ముంబాయి నగరం వరదల్లో చిక్కుకుపోవడం ఇది మొదలు కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ప్రకృతి చేసే బీభత్సంకంటే తోటిమానవుడు చేస్తున్న నిర్లక్ష్యంతో ప్రభావం సామాన్యులపై ఎక్కువ చూపుతున్నదనేది కాదనలేని వాస్తవం. సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, తీరానికి రక్షణగా ఉన్న అడవులను ధ్వంసం చేయడం, ప్రణాళిక లేని అభివృద్ధి, ఆక్రమణలు, అవినీతి అన్నీ కలిపి ముంబాయిని ముంచేస్తున్నాయని చెప్పొచ్చు. అందుకే భారీ వర్షం వస్తుందంటే ముంబాయి వాసులు గడగడ వణికిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో సముద్రమట్టం పెరిగిపోయి నగరం నుంచి వచ్చే వర్షపునీటితో కలిసి వస్తున్న మురుగునీరు లోపలికి ప్రవేశించలేకపోవడంతో సమస్య పెరిగిపోతున్నది. ఇది మొదటిసారి కాదు. 1974లో ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఇరవైనాలుగు గంటల్లో ఐదువందల డెబ్బైఐదు మిల్లీ మీటర్ల వాన కురవడంతో పరిస్థితి చేయిదాటింది. ముంబాయిలో దశాబ్దాల క్రితం నిర్మించిన మురుగునీటి వ్యవస్థ కేవలం ఇరవైఐదు మిల్లీమీటర్ల వర్షాన్నే తట్టుకోగల సామర్థ్యం ఉంది. కానీ 2005లో ఒకేరోజు తొమ్మిదివందల నలభైనాలుగు మిల్లీమీటర్ల వర్షం కురియడంతో నగరం మునిగిపోయిందనే చెప్పొచ్చు. ఆ రెండు సందర్భాల్లో కూడా జనజీవనం స్తంభించిపోయింది. పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీకావు. దాదాపు ఏడు వందల విమానాల సర్వీసులు రద్దుకావడమో ఆలస్యం కావడమో జరిగింది. వేలాది మంది రెండు రోజులకుపైగా కార్యాలయాల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఒక్క ముంబాయి నగరానికే ఆరువందల కోట్ల రూపాయలకుపైగా నష్టం వాటిల్లినట్లు అప్పట్లోనే అంచనాలు వేశారు. అంతటి తీవ్రమైన స్థాయిలో వరుణుడు విరుచుకుపడడం మళ్లీ ఇదేనని చెబుతున్నారు. ఇప్పుడు కూడా ఎక్కడి కక్కడ ప్రయాణికులు చిక్కుకుపోయారు. రహదారులు నదులను తలపిస్తున్నాయి. భారీ వర్షం, తీవ్ర గాలులు, ఆకాశం మేఘావృతం ఉండడంవల్ల విమానాల రాకపోక లకు అంతరాయంకలిగింది. కొన్నివిమానాలురద్దుకాగా మొత్తం మీద 2005 తర్వాత ఈస్థాయిలో భారీవర్షం కురవడం మళ్లీ ఇప్పుడేనని వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

దేశ ఆర్థిక రాజధానిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ముంబాయియే కాదు భారతదేశంలో అనేక పట్టణాల పరిస్థితి ఇదే. 2015 డిసెంబరులో కురిసిన కుండపోత వర్షాల వల్ల చెన్నై నగరం పందుటాకుల వణికింది. వేలాది మంది నిరాశ్రులయ్యారు. 269మంది మరణించారు. పెరుగుతున్న నగర జనాభాకు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ పెంపొందించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అందరికీ తెలిసిన వాస్తవం. హైదరాబాద్‌లో ఏనాడో నిజాం కాలంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ నేటికీ కొనసాగుతుండడం దురదృష్టకరం. అందుకే ఏమాత్రం చిన్న చిన్న వర్షాలకు కూడా నగరాలు తటాకాలను తలపిస్తున్నాయి. నగర జీవిని నరకయాతనకు గురిచేస్తున్నాయి. ఇప్పుడు ముంబాయిలో జరిగింది అదే. ఇప్పటికైనా ఆ రాష్ట్ర పాలకులు ఈ వరదలపై దృష్టిపెట్టాలి. ముఖ్యంగా ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక అస్తవ్యస్థమైన డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. ఊహించని విధంగా భారీ వర్షాలు కురిసి వరద నీరు వచ్చినప్పుడు సముద్రంలోకి వెళ్లిపోయే మార్గాలను నిర్మించాలి. వర్షాలు, వరదలు ముంబాయికి కొత్తకాదు. రానురాను చిన్న పాటి వర్షం కూడా విలయతాండవం సృష్టించే పరిస్థితి రాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. ఇప్పుడు ఈ వర్షం సృష్టించిన బీభత్సంలో చిక్కుకొని అల్లాడుతున్న అన్నార్తులకు ప్రభుత్వం అందించే సహాయంతోపాటు తోటి మానవుడిగా చేయూతనివ్వాల్సిన సమయం ఇది.

"ఎన్నికల వేళ ప్రకటనలు చేయడం, భారీ హామీలు గుప్పించడం ఓ సంప్రదాయంలా మారింది. ఏళ్ల కొద్దీ సాగింది."



■ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ

"ఉత్తరకొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం చాలా తీవ్రమైన, సహించలేని విపరీత చర్య."



■ జపాన్ ప్రధాని షింజో అబే

ప్రజావాక్కు



సాంఘిక బహిష్కరణ నివారణ చట్టం

21వ శతాబ్దంలో ప్రవేశించి,సాంకేతిక పరిజ్ఞానం కరపైనంతో అభివృద్ధిచెందుతున్న తరుణంలో దేశంలో ముఖ్యంగా గ్రామీణ భారతంలో కులవివక్ష, నిమ్నవర్గాలపై ఆధిపత్య కులాల ఆగడాలకు సంబంధించి దుశ్చర్యలు సంభవిస్తుండడం బాధాకరం. గత ఐదుసంవత్సరాలలో దళిత వర్గాలపై దాడులు 15శాతం పెరిగాయని జాతీయ మానవ హక్కుల సంఘం నివేదిక ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. ఈ నేపథ్యంలో సాంఘిక బహిష్కరణ వ్యతిరేకంగా చట్టంతీసుకువచ్చిన మహారాష్ట్ర దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. గోపాల్‌రావ్ దేశ్‌ముఖ్, మహాత్మాజ్యోతిబా ఫూలే, ఛత్రపతి సాహు, అంబేద్కర్ వంటి మహనీయులకు జన్మనిచ్చిన మహారాష్ట్ర ఇటువంటి అరుదైన చట్టం తీసుకువచ్చి ఆదర్శంగా నిలిచింది. ఆరాష్ట్రంలో సాంఘిక బహిష్కరణ జాఢ్యం తీవ్రతరమై వివిధకులాలకు కేసులు పెట్టినప్పుడు ఎందరో దోషులు చట్టాల్లోని లొసుగులు ఆసరాచేసుకొని సులభంగా తప్పించుకుంటున్న నేపథ్యంలో ఇటువంటి చట్టం వారికి చెంపపెట్టు వంటిది. ఈ నేపథ్యంలో ఇటువంటి చట్టం దేశవ్యాప్తంగా తీసుకురావాలి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్ళ గడిచినా అధిక జనాభా నిరుద్యోగం వ్యవసాయ సంక్షోభం,కాశ్మీర్ సమస్యలవంటి ఇంకా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. అన్ని సమస్యలకూ మూలం అధిక జనాభా అని తెలిసినా పాలకులు ఈ విషయమై చిత్తశుద్ధితో దృష్టి సారించడం లేదు.1947లో 30కోట్లు ఉన్న దేశ జనాభా ఇప్పుడు 130 కోట్లకు చేరింది. సహజవనరులు పరిమితం కావడంతో అందరికీ అభివృద్ధి ఫలాలు అందడం లేదు. జనాభాకు తగ్గట్టుగా ఉపాధిఅవకాశాలు,వ్యవసాయ ఉత్పత్తులు పెరగడంలేదు. ఓవైపు జనాభాపెరుగుతుండగా,మరోవైపు వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గుతోంది.అధిక జనాభాను నివారించాలంటే అన్ని మతాల వారూ కుటుంబ నియంత్రణ పాటించేలా కఠిన చట్టాలను అమలులోకి తేవాలి. కంప్యూటరీకరణ పెరగడంతో ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కూలీలకు పనులు దొరకడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి.పట్టణాల్లో వారికి వసతి లేదు. ఉద్యోగాల సంఖ్య తగ్గుతోంది.దీంతోనిరుద్యోగులసంఖ్య పెరుగుతున్నాయి.

● పులపా వాలెశేఖర్, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ఔటర్‌పై పెరుగుతున్న ప్రమాదాలు

ఔటర్ రింగురోడ్డుపై ప్రమాదాలు నానాటికీ పెరుగుతున్నాయి. వాహనదారుల అతివేగంతో తమకు తాము ప్రమాదాలను కొని తెచ్చుకొంటున్నారు కొందరు అమాయకుల ప్రాణాలను బలి తీస్తున్నారు. వాహనాల అతివేగంతో అదుపుతప్పి పల్టీలు కొట్టడమో,ఇతర వాహనాలను ఢీకొట్టడమో, పాదచారులను ఢీ కొట్టడమో జరుగుతూ ఎన్నోప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోతున్నాయి. అధికారులు కళ్ల తెరిచి, ఔటర్‌పై ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

● కె.శివసాయి, హైదరాబాద్

బలవంతపు వసూళ్లను అడ్డుకోవాలి

వినాయక నిమజ్జనం పేరుతోకొందరు చందాలను బలవంతంగా వసూలు చేస్తున్నారు. చందాదారులు ఇచ్చినంత కాకుండా తాము అడిగినంత ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఇది విడ్డూరంగా ఉంది. ఎవరి ఆర్థిక శక్తి కొలదివాళ్లు చందాలుఇస్తారు. బ్లాక్ మెయిల్ చేయడం తగదు. వసూలు చేసిన చందాలను నవరాత్రుల కోసం సద్వినియోగం చేస్తారా అంటే అదీ లేదు.డిజెసౌండ్,డ్యాన్సులు తదితర అనవసర కార్యక్రమాలకు ఖర్చు చేస్తారు. తాగి తందనాలు ఆడి దేవుడికి అవమానం చేస్తున్నారు. ఇలాంటి గణేశ మండప నిర్వాహకులపైపోలీసులుదృష్టిసారించాలి.బలవంతపువసూళ్లనుఅడ్డుకోవాలి

● జె.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ప్రమాదంలో పర్యావరణం

జీవకోటికి ప్రాణాధారమైన పర్యావరణం పెనుప్రమాదంలో పడి ఎప్పుడూ లేనంతగా మానవాళికి సవాలుగా మారింది. వాతావరణ వైపరీత్యాలతో గ్లోబల్ వార్మింగ్ సమస్య ముప్పతిప్పలు పెడుతోంది. వచ్చే పది సంవత్సరాలలో ప్రపంచ నగరాలలో నాలుగు డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు వేడి పెరగవచ్చునని శాస్త్రవేత్తల హెచ్చరికలు ప్రభుత్వాలకు కనువిప్పుకావాలి. వాతావరణంలో మార్పుల కారణంగా ఋతువులు, తుపానులు సంభవించడం మొదలయ్యాయి.ఈమార్పు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావంచూపిస్తోంది.ప్రకృతివైపరీత్యాలు, రుతువులు గతి తప్పడం, కాలుష్యం,వ్యాధులు ప్రబలడం వంటి సమస్యలు హెచ్చు అవుతాయి. జీవవైవిధ్యం అంతరించిపోతుందని శాస్త్రవేత్తల హెచ్చరికలపై పలు ప్రభుత్వాలు స్పందించాలి.

● ఎన్.రామకృష్ణ, నల్గొండ

స్లీపర్ కోచ్‌లలో ఇబ్బందులు

రైల్లో రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్లను జనరల్ టికెట్ వారు ఆక్రమించడం దురదృష్టకరం.ఇది ఓ పట్టాన తెగని సమస్య కావడం గమనార్హం. నెల ముందు బుక్ చేసుకొని, ఎక్కువ ధనం వెచ్చించి స్లీపర్ బెర్తులు బుక్‌చేసుకొని కూడా సౌకర్యవంతంగా ప్రయాణించని దుస్థితి చాలా మందికి ఎదురవుతుంది. ఉదయం నుంచి రాత్రి అయ్యేవరకు ఎంతో మంది జనరల్ కంపార్ట్‌మెంట్ టికెట్ కొనేవారు, ఆ కంపార్ట్‌మెంట్లలో స్థలంలేక స్లీపర్ కోచ్‌ల బెర్తులనూ ఆక్రమిస్తున్నారు. వద్దంటే వాదనకు, యుద్ధానికి దిగుతున్నారు. ఇది సమంజసమా? దక్షిణ మధ్యరైల్వేవారు ఇకనైనా స్పందించి స్లీపర్ కోచ్‌లలో జనరల్ టికెట్టు వారిని అనుమతించవద్దు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీగా జరిమానా విధించాలి.

● ఎస్.శ్రీనివాసరాజు, వనస్థలిపురం

బస్‌ల పేర్లు మార్చాలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలో బస్‌లను,పేర్లుమార్చలేదు.ఆంధ్రప్రదేశ్‌లో పల్లెవెలుగును తెలుగు వెలుగుగా మార్చారు. ఆకుపచ్చను పసుపు పచ్చగా మార్చారు. మన రాష్ట్రంలో బస్‌ల పేర్లు పల్లెవెలుగు తెలంగాణ వెలుగుగామార్చి ఆర్టీసీ బస్‌ల కలర్ను గులాబిరంగుకు మార్చాలి. సూపర్ లగ్జరీ పేరును కూడా మార్చాలి.

● సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూర్యాపేట

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

జమిలి ఎన్నికలపై మళ్లీ కదలిక

పి.వెంకటేశం

లోక్‌సభ, అసెంబ్లీకు ఏకకాలంలో ఎన్నికలు జరిపే 'జమిలి' పద్ధతిపై చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. '2017-18 నుంచి 2019-20వరకు మూడేళ్ల కార్యాచరణ అజెండా' అన్న నివేదికలో నీతి ఆయోగ్ ఈ అంశాన్ని లేవనెత్తింది. ఎన్నికల ప్రచార సరళిలో ప్రభుత్వం పనిచేస్తే ఆ ప్రభావం పరిపాలనపై పడుతుందని ఈ ప్రచార సరళిని వీలైనంత కనిష్ఠ స్థాయికి తగ్గించాలంటే ఏకకాల ఎన్నికలే మేలని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది. 2024 నుంచి రెండు దశల్లో జమిలి ఎన్నికలు నిర్వహించే దిశగా పనులు ప్రారంభించాల్సి ఉంది. దీనికి అనుగుణంగా రాష్ట్ర అసెంబ్లీల కాలపరిమితిని ఒక్కసారికి పెంచడమో లేదా తగ్గించడమో చేయాల్సి ఉంటుంది. ఈ జమిలి ఎన్నికల ప్రక్రియ అమలు కావాలంటే వివిధ కోణాల్లో అధ్యయనం చేయాలి. అలాగే రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ప్రభుత్వ అధికారులు, పార్టీల ప్రతినిధులతో చర్చలుజరిపి అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు రాజ్యాంగ చట్టాల సవరణకు అధ్యయన బృందం నుంచి సేకరించడమేకాక, కార్యాచరణ ప్రణాళికను రూపొందించవలసి ఉంటుంది. ఎన్నికల సంఘం సమన్వయ కర్తగా ఈ ప్రక్రియలో పాలుపంచుకోవలసి వస్తుంది. ఏ సమయంలో ఏది ఎలా చేయాలో తగిన మార్గదర్శకాలతో కాలపట్టికను 2018 మార్చి నాటికి తయారు చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్రపతి, ప్రధానితో పాటు పలువురు నేతలు, మేధావులు జమిలి ఎన్నికల విధానమే ప్రస్తుత పరిస్థితుల్లో మేలు చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది గణతంత్రదినోత్సవ సందేశంలో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగేవని, మళ్లీ ఆవిధానాన్ని అనుసరించాలని సూచించారు. ఫిబ్రవరిలో లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల వల్ల ప్రయోజనాన్ని వివరించారు. రాజకీయాలకు అతీతంగా దీన్ని పరిశీలించాలని కోరారు. ఎక్కడో ఒకచోట నిరంతరం ఎన్నికలు జరుగుతుంటే వ్యయం పెరుగుతుంది. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ మొత్తం దాదాపు కోటి మంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నారని, దీనివల్ల ముఖ్యంగా విద్యారంగానికి నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఇరుగుపొరుగు దేశాల నుంచి శత్రుత్వంతో సవాళ్లు ఎదురవుతున్న పరిస్థితుల్లో కేవలం ఎన్నికల బందోబస్తు కోసం భద్రతా బలగాలను పంపించవలసి వస్తోందన్నారు. ఈ సమస్యలన్నిటికీ విరుగుడు జమిలి ఎన్నికల విధానమేనని స్పష్టం చేశారు.

మోడీ పట్టిందల్లా బంగారం. పలికిందల్లా సింగారం. అంతే కాదు ఆయన మెదడులోంచి ఏ ఆలోచన పుట్టినా దానికి కార్యాచరణ రూపం కల్పించి శాసనంగా మార్చగలిగే మందీ మార్బలం, చట్టసభల్లో సభ్యుల బలం పుష్కలంగా ఉన్నాయి. ఈ సారి జమిలి ఎన్నికలపైనే మోడీ దృష్టి కేంద్రీకృతమై ఉంది. గత కొన్ని నెలలుగా లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి ఏక కాలం లో ఎన్నికలు నిర్వహిస్తే కష్టనష్టాల కన్నా ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయని ప్రధాని మోడీ ప్రగాఢంగా నమ్ముతున్నారు. రెండునెలల క్రితం నీతి ఆయోగ్ సమావేశంలోనూ ఇదే ప్రధానాంశంగా కొంతవరకు చర్చ జరిగింది. ఆనాటిసమావేశంలోపాల్గొన్న కెసిఆర్, చంద్రబాబుతదితర ముఖ్యమంత్రులూ, ప్రముఖులూ జమిలి ఎన్నికలకు వత్తాసు పలకడం విశేషం. దాదాపు అంద రూ దీనికి మద్దతు పలికినట్టే అయింది. ఒకేసారి ఎన్నికలవల్ల ఆసేతు శీతాచల పర్యంతం ఒకేపార్టీ ప్రభావం అధికశాతం ఉంటే పార్టీలపరంగా కొంత ఎదురీదవలసి వస్తుందన్న ఆందోళన వివిధ పార్టీ నేతల్లో కూడా అంతర్లీనంగా ఉంది.

'జమిలి ఎన్నికలు' కార్యాచరణలోకి వచ్చే సరికి ఒకటి నుంచి నాలుగేళ్లుపడుతుందన్న అభిప్రాయంతో ప్రస్తుతానికి ఎవరూ అంతగా దీని పర్యవసాన పరిణామాలపై ఆలోచించడం లేదు. 2017 నుంచి 2020వరకు జరిగే శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు అన్నిటినీ ఆర్నెలలు ముందుగానో లేక తరువాతనో సర్దుబాటు చేసి 2024 లోక్‌సభ ఎన్నికల సమయానికి అన్ని ఎన్నికలూ ఒకేసారి వచ్చేలా చూడాలని నీతి ఆయోగ్ ఆలోచిస్తోంది. 2024 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను ఒకేసారి రెండు దశల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఈ మేరకు విధివిధానాలు తయారు చేయాలని ఎన్నికల కమిషన్‌కు సూచించింది. ఈ ఆలోచనలతో ముసాయిదా ప్రణాళిక తయారయింది. ఏప్రిల్ 23న ప్రధానికి, రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రతులను పంపిణీ చేయడమయింది. ఆరునెలల్లో తుది ముసాయిదా తయారవుతుంది. ఈ 'జమిలి' పద్ధతి వల్ల ఎన్నికల వ్యయభారం చాలా వరకు తగ్గుతుందని అభివృద్ధి కార్యక్రమాల అమలుకు చీటికిమాటికి ఎన్నికల కోడ్ నిబంధనలు అడ్డు తగిలే అవస్థ తప్పుతుందని, శాంతి భద్రతల రక్షణకు కావలసిన బలగాలను ఒకేసారి సమకూర్చడానికి వీలవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇందులో ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని పరిశీలిస్తే 2009 లోక్‌సభ ఎన్నికలకు కేంద్రానికి 1115 కోట్ల రూపాయలు ఖర్చుకాగా, 2014లో మూడు రెట్లకుపైగా అంటే 3870 కోట్లవరకు ఖర్చుపెరిగింది. 2014లో అభ్యర్థులు,ఆయాపార్టీలు కలిపి రూ.30వేల కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు అనధికారిక అంచనా. చీటికి మాటికి ఎన్నికలు వస్తే అభ్యర్థులకు నిధుల వేట కోసం నిర్విరామ ఆరాటం తప్పడం లేదు. అవినీతి, అధర్మం ఇవన్నీ పక్కనపెట్టి ఎన్నికల్లో గెలవడానికి ఎన్ని కోట్లు ఖర్చుపెట్టాలా అన్నదే వారి తపన అవుతోంది. ఇక రెండవ ప్రధాన అంశం ఎన్నికల కోడ్ ఉన్నన్నాళ్లూ ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి వీల్లేదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకున్నప్పుడు ఏ రాష్ట్రంలోనయినా ఎన్నికలుజరుగుతుంటే అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి వీలుండదు. మిగతా రాష్ట్రాలన్నీ ఆ సమయంలో ఆయా అభివృద్ధి పనుల్లో ముందుకు వెళ్తుండగా ఎన్నికల రాష్ట్రం మాత్రం స్తబ్దుగా ఉండిపోవలసి వస్తుంది. అంతేకాదు పరిపాలనపై కూడా ప్రభావం పడుతుంది. ఇక శాంతిభద్రతల పరిరక్షణ సరేసరి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని జమిలి ఎన్నికల వల్ల మేలు జరుగుతుందని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తోంది. ఇప్పుడు జమిలి ఎన్నికల వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలవ్యయాన్ని ఉమ్మడిగా భరించడానికి వీలవుతుంది. అసెంబ్లీ ఎన్నికల వ్యయం ఎంతయితే రాష్ట్రం భరిస్తుందో ఆ మేరకు ఆడిట్ నివేదిక సమర్పించాక ఆ మొత్తాన్ని కేంద్రం చెల్లిస్తుంది. 1952లో ఏకకాలంలోనే ఎన్నికలు జరిగాయి. 1957, 62,67 వరకూ అదే విధంగా ఎన్నికలు సాగాయి. 1968, 69లో అనేక రాష్ట్రాల్లో శాసనసభలు రద్దయ్యాయి. దాంతో ఏకకాల ఎన్నికల పద్ధతికి కొంత విశ్రాంతి ఇచ్చినట్లయింది. 1970లో లోక్‌సభ రద్దయి 1971లో ఎన్నికలు జరిగాయి. 1971లో అయిదో లోక్‌సభ ఏర్పడి ఎమర్జెన్సీ వల్ల 1977 వరకు లోక్‌సభను కొనసాగించవలసి వచ్చింది. 1967 తరువాత ఇక ఏకకాల ఎన్నికలు జరగడానికి అవకాశం లేకుండాపోయింది. ఇక 2014, 2015 కాలంలో ఎక్కువ రాష్ట్రాలు ఎన్నికల్లోనే ఉండడంతో మొత్తం ఏడు నెలలపాటు ఎన్నికల కోడ్ కొనసాగి అభివృద్ధి పనులకు అవాంతరమైంది. ప్రస్తుతం అసెంబ్లీ మనుగడ కూడా అలాగే ఉంది. 2021 వరకు ప్రతి ఆరు నెలలకోసారి రెండు నుంచి అయిదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఈ పరిస్థితిని మార్చాలనే జమిలి ఎన్నికల విధానాన్ని తెరపైకి తెస్తున్నారు. 1999లో జస్టిస్ జీవన్‌రెడ్డి న్యాయ సంఘం, 2015 డిసెంబర్‌లో పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సుల ఆధారంగానే జమిలి ఎన్నికల ప్రక్రియకు నివేదిక తయారైంది. అయితే ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం అంత సులువు కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈఏడాది మొదట్లో ఉత్తర ప్రదేశ్, గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఎన్ని కలు జరిగాయి. 2018లో గుజరాత్, కర్ణాటక, నాగాలాండ్, మేఘా లయ, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరం రాష్ట్రాలకు, 2019లో ఏపి, తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, సిక్కిం, మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర ఒడిశాలకు, 2021లో అసోం, తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళరాష్ట్రాలకు ఎన్నికలు జరగవలసి ఉంది. ఇప్పుడు 'జమిలి' విధానంలో కొన్నిరాష్ట్రాలకు సమస్య ఎదురవుతుంది. 2018లో ఎన్నికలు జరగాల్సిన చోట ఆయా శాసనసభలను కొన్ని నెలలపాటుపొడిగిస్తే నవంబరులో జమిలికి వీలవుతుంది. 2019లో జరగాల్సిన చోట 2018లో అంటే ముందుగా ఎన్నికలు జరపాలి.

ఏదెలాగున్నా 2018 నవంబరులో ఎన్నికలు జరిగితే 17 రాష్ట్రాల్లో సమస్యలుండకపోవచ్చు. 2021, 2022లో ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాల్లో 'జమిలి' సాధ్యమేనా అన్నది చర్చనీయాంశం అవుతుంది. ఈ రాష్ట్రాల్లో మూడు, నాలుగేళ్లకు ముందుగా ఎన్నికలకు సిద్ధం కావడం ఎలా సాధ్యం అన్నదే ప్రశ్న. శాసనసభల పదవీకాలాన్ని పెంచాలన్నా, కుదించాలన్నా రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఆర్టికల్ 83,172లలో చట్టసభల గడువులు ఒక ఏడాదిపాటు పొడిగించడానికి వీలుంది. పొడిగింపు కన్నా, ముందుగా రద్దు చేయాలనుకుంటే ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణలు తీసుకురాక తప్పదు. ఇలా పొడిగించడం, కుదించడంపై అభ్యంతరాలు ఎవరైనా లేవదీసి కోర్టులకెక్కితే ఏమవుతుందో ఎవరూ తేల్చలేకపోతున్నారు. ❐

ఉపాధి పనుల్లో డొల్లతనం

కె.అమర్

ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి చోటు చేసుకుంటోంది. నిధులు దుర్వినియోగమవుతున్నా యి. నిధుల్లో 75 శాతానికి పైగా కార్మికుల వేతనాలకే ఖర్చయిందని అధికారయంత్రాంగం లెక్కలు చూపిస్తున్నా అవన్నీ కాగితాలపైనే తప్ప వాస్తవంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే డొల్ల అని తేలుతుంది. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలిస్తే రెండేళ్ల క్రితం ఉపాధి కార్డులు పొందిన మొత్తం 55.6 లక్షల కుటుంబాలకు చెందిన 1.3కోట్ల మంది సభ్యుల్లో సగం కన్నా ఎక్కువ మందే ఈ పనులపై ఆసక్తి చూపలేదు. కేవలం 22లక్షల కుటుంబాలకు చెందిన 38.2 లక్షల వేతన కార్మికులు మాత్రమే పనులు చేపట్టినట్టు బయటకు వెల్లడించారు. కేవలం 96,548 కుటుంబాలు మాత్రమే 100 రోజుల పనిదినాలను పొందగలిగారు. 2015-16లో కరవుకు గురైన 231 మండలాల్లో 66 లక్షల మందికి 28.7లక్షల ఉపాధి కార్డులను జారీ చేసినట్టు 11లక్షల కుటుం బాలకు చెందిన19లక్షల మంది మాత్రమే ఉపాధి పొందినట్టు ప్రభుత్వ నివేదికలు పేర్కొన్నాయి. అంతేకాకుండా ఈ పథకం కింద వేత నాలు ఎప్పటికప్పుడు గడువు లోగా చెల్లించకుండా తీవ్ర జాప్యం చేయడంపై సుప్రీంకోర్టు కూడా గట్టిగాకేంద్రాన్ని నిలదీయవలసి వచ్చింది.

అదే సమయంలో ఖమ్మం జిల్లాలో 2015-16లో కార్మికులకు వేతనంగా ప్రభుత్వం 115.80 కోట్లు అందచేసింది. మెటీరియల్ ఖర్చుల కింద 26.03 కోట్లు, రోజువారీ సరాసరి రూ. 127 వేతనం వంతున మొత్తం 155.52 కోట్లు ఖర్చుచేసినట్టు అధికార యంత్రాంగం లెక్కలు చూపించింది. అదే సమయంలో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు వేతన బకాయిలు రూ. 25 కోట్ల వరకు చెల్లింపు కాక ఎందుకు అట్టే పెట్టవలసి వచ్చిందో ఇందులో గల చిదంబర రహస్యమేమిటో తెలలేదు. అడవులను ఖాళీ చేసే పనులు ఎందుకు చేయించారో అర్థంకావడం లేదు. ఆ పనులకు చెల్లించవలసిన మొత్తాలు మూడేళ్లగా పెండింగ్‌లో ఉంచారు. అడవులను ఖాళీ చేయించే కన్నా చెరువుల్లో పూడికలుతీయించడం, చెక్‌డామ్‌ల నిర్మాణం, రోడ్లు పనులు తదితర ప్రజోపయోగకర నిర్మాణాలు చేపడితే బాగుండేది. దీన్ని బట్టి ఏదో పేరుకే తప్ప అసలు సిసలైన నాణ్యమయిన పనులు ఉపాధి పథకంలో జరగడం లేదనిపిస్తోంది. ఆనాడు ఈ నిధుల ఖర్చుపై ఆడిట్ జరపగా దాదాపు మూడుకోట్ల వరకు దుర్వినియోగం అయినట్టు బయటపడింది. ఇలా ఎక్కడ పరిశీలించినా అవకతవకలే. కేంద్రప్రభుత్వంఇటీవలనే93లక్షల నకిలీకార్డులను ఏరివేసింది.

ఇక మీదట డొల్లపనులు కాకుండా శాశ్వతంగా పనికి వచ్చే పనులకే చోటు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వాలకే పనులు పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించడానికి తప్పుఒప్పులకు జవాబుదారీ చేయాలన్న ఆలోచనలో ఉంది. ఈ పథకం కింద ఏర్పాటైన ఆస్తులకు జియోట్యాగింగ్ చేయాలని, ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా పెట్టి ప్రతిపనిలో పారదర్శకత ఉండేలా చూడాలని కేంద్రం ఆకాంక్షిస్తోంది. ఎక్కువగా వ్యవసాయంతోపాటు ముడిపడి ఉన్న ఇతర రంగాలకు కూడా ఉపాధి పథకాన్ని విస్తరింప చేయాలన్న ఆలోచనలో ఉంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిపదకొండేళ్లయింది. ఏటా కనీసం వంద రోజు లైనా పని కల్పించాలన్నది ఈ పథకం లక్ష్యం. ఉపాధి పనులు పొందడానికి ఉపాధికార్డు గ్రహీతల సంఖ్య 10 కోట్లకు పైగాఉంది. అలానే ఉపాధిహామీ పనులు దక్కుతున్న కుటుం బాల సంఖ్య 4.18 కోట్లు. కానీ ఈ కుటుంబాలు సగటు పనిదినాలు 50 లోపేనని లెక్కలు చెబుతున్నాయి. ఇంతవరకు ఇన్నేళ్లుగా ఈ పథకానికి4లక్షల10వేల కోట్లరూపాయలు వెచ్చించినప్పటికీ పథకం సరిగ్గా నెరవేరడం లేదు. 2011-16 సంవత్సరాల మధ్య పనుల కోసం వేరే ప్రాంతాలకు వలసవెళ్లే వారిసంఖ్య ఏటా 90లక్షల వరకు ఉన్నట్టు తేలింది. దీన్నిబట్టి ఈ పథకం అమలు తీరు ఎలా ఉందో తెలుస్తుంది. ఇటీవలి బడ్జెట్‌లో ఈ థకానికి రూ. 48వేల కోట్లు కేటాయించారు. వందరోజులు కాకుండా కనీసం150 దినాలైనా పనికల్పించాలన్న లక్ష్యంతో తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని అనుమతి కోరింది. 2016-17లో 31.5కోట్ల పనిదినాలు కల్పించాలన్న సంకల్పం పెట్టుకుంది. మరోవైపు డిమాండ్ మేరకు పనిదినాలు కల్పించడంతో పశ్చిమబంగా, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, బీహార్, కర్ణాటక, తదితర రాష్ట్రాలువిఫలంచెందాయి.

ఉపాధి కూలీచెల్లింపులు 15 రోజులలోపే జరుగుతున్న లావాదేవీలు జాతీయ సగటు సుమారు 46 శాతం వరకు ఉండగా, ఆంధ్రా 90.32 శాతం, తెలంగాణ 84.85 శాతం వరకు సాధిస్తున్నాయి. మిగతారాష్ట్రాలు ఈ విషయంలో వెనుకబడుతున్నాయి. దేశం మొత్తం మీద ఉపాధి చెల్లింపు మొత్తం 9124 కోట్ల రూపాయల వరకు పేరుకుపోయింది. అలాగే వేతనాల చెల్లింపులో అనవసర జాప్యం పనికిరాదని కేంద్రం హెచ్చరిస్తోంది. అడిగిన వారికి పక్షం రోజుల్లో పని కల్పించకపోతే నిరుద్యోగభత్యం తప్పనిసరిగా చెల్లించేలా రాష్ట్రాలు తగిన ఏర్పాట్లు చేసుకోవచ్చని కేంద్రం రాష్ట్రాలకు సూచిస్తోంది. ఈ నిబంధన ఇప్పుడు కొత్తేమీ కాదు. గతంలో కూడా ఉన్నదే. అయితే ఎటొచ్చీ అమలులో శ్రద్ధ చూపించకపోవడమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ❐

అడవులు దట్టంగా ఉంటే వరదలు రావు

కనుకుల యాదగిరి రెడ్డి

భారతదేశాన్ని ఇరుగుపొరుగు దేశాలను తరచుగా వరదలు ముంచుకువచ్చి తీరని కష్టనష్టాలను కొని తెస్తుంటాయి. ఈ నష్టాలు కొంతవరకైనా తగ్గాలంటే వరదముప్పును ఎదుర్కోవాలంటే భౌగోళికంగా దట్టమైన అడవులు పెట్టని గోడలా విస్తరించి ఉండాలని, అప్పుడే వరద ముప్పు తగ్గుతుందని పరిశోధనల్లోతేలింది. తీరప్రాంతాల్లోని ఏయే రాష్ట్రాల్లో అడవులు విస్తారంగా ఉంటాయో అక్కడ వరదముప్పు అంతగా ఉండదని, అడవులు లేని రాష్ట్రాల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని ఐఐటి ఖరగ్‌పూర్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ మేరకు 1998 నుంచి 2011వరకు తెలంగాణ రాష్ట్రం తప్ప మిగతా రాష్ట్రాల్లో వరదముప్పుపై అడవుల ప్రభావం ఎలా ఉంటుందో అధ్యయనం చేశారు. మెజార్టీ రాష్ట్రాల్లో అడవులు తోపులు విస్తరించి ఉన్నాయని అందువల్ల అక్కడ ప్రాణనష్టం, ఆస్తులనష్టం అంతగా లేదని అడవులే రక్షణగా ఉన్నాయని ఐఐటి ఖరగ్‌పూర్ డిపార్టు మెంట్ ఆఫ్ హ్యూమనిటీస్ అంట్ సోషల్ సైన్సెస్ పిహెచ్‌డి స్కాలర్ కస్తూరిభట్టా ఛార్జీ పేర్కొన్నారు. వీరి పరిశీలన ప్రకారం సరాసరి ప్రాణనష్టం ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఎక్కువగా ఉంటోంది. వరదల వల్ల నష్టపోయిన వారి సంఖ్య అత్యధికంగా ఆంధ్ర, అస్సాం, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఉంటోంది. పశ్చిమబెంగాల్, ఉత్తరాఖండ్‌రాష్ట్రాల్లో అడవులు విస్తారంగా అభివృద్ధిచెందడంతో అక్కడ నష్టాలు బాగా తగ్గాయని వివరించారు. అయితే ఇది మధ్యప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాలకు వర్తించదు. యాదృచ్ఛికంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం అత్యధికంగా సరాసరిన 76, 294.07 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. అంటే భౌగోళికంగా మొత్తం విస్తీర్ణంలో 24.75 శాతం వరకు ఉంది. 1998-2011 ప్రాంతంలో క్రమంగా వరదల వల్ల 802,687.5 మందికి నష్టం జరగ్గా 26.14 శాతం మంది మృతులయ్యారు. అడవుల తోపులుబాగా అభివృద్ధి చెందినప్పటికీ ఆ రాష్ట్రంలో వరద నష్టం హెచ్చుగానే జరిగింది. భౌగోళిక విస్తీర్ణంలో అడవుల విస్తీర్ణ శాతం, వరద ముంపునకు గురైన ప్రాంతం శాతం, సామాజిక ఆర్థిక అంశాలు ఇవన్నీ వరద నష్టాలతో ముడిపడి ఉంటాయని భట్టాఛార్జీ చెప్పారు. మరోవంక బీహార్‌రాష్ట్రంలో వరదవల్ల మృతులయినవారు, నష్టపోయినవారి సంఖ్య అపారంగాఉంది. ఈ రాష్ట్రంలో భౌగోళికంగా 7425.64 చదరపు కిలోమీటర్ల పరిధిలో అడవులు విస్తరించి ఉన్నాయి. అంటే మొత్తం భూభాగంలో 0.08 శాతం వంతున విస్తరించారు. సామాజికంగా ఆర్థికంగా ప్రజలు వెనుకబడి ఉండడం, తక్కువగా అడవులు విస్తరించడం, ఇవన్నీ వరదల విధ్వంసానికి కారణాలవుతున్నాయి. అక్షరాస్యత శాతం ఎక్కు వగా ఉన్న రాష్ట్రాల్లో ప్రజలురాగల వరదముప్పును సకాలంలో తెలుసుకుని బయటపడగలుగుతున్నారు. అందువల్ల వరదనష్టం తక్కువగాఉంటోంది. వరద ముప్పువల్ల ఏర్పడే కష్టనష్టాలపై ప్రజలకు అవగాహన పెంచగలిగితే వారు వరద ప్రమాదాల నుంచి బయట పడడానికి ముందే సిద్ధమవుతారు. అదేవిధంగా చదువుకున్న వారు వరదప్రమాద అత్యవసర సమయాల్లో వేగంగా రక్షణ చర్యలు తీసుకోగలుగుతున్నారు. చదువు లేని వారు ఈ విషయం లో వెనుకబడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని అడవుల నిర్వహణ యంత్రాంగం దేశంలో విఫలమయినందున అడవుల, వనరుల రక్షణలో స్థానిక ప్రజలే ఎక్కువగా భాగస్వామ్యం కావలసి ఉంటుందని ఐఐటి ఖరగ్‌పూర్ హ్యూమనిటీస్, సోషల్‌సైన్సెస్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ భగీరథ్ బెహెరా సూచించారు. వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో జనాభా నియంత్రణ అమలు కాకుంటే భవిష్యత్తులో ఈ నష్టం మరింత ఎక్కువయ్యే ప్ర మాదం ఎదురవుతుంది. ముఖ్యంగా వరద ముంపునకు ఎక్కువగా గురయ్యే భారతదేశంతోపాటు దక్షిణ ఆసియాదేశాల్లో ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. వరద ప్రమాదాల నుంచి తప్పించుకోడానికి ఆ సమయంలో ప్రతీ గంటకు వరద భాదితులను తరలించడం, వారికి వేరేచోట పునరావాసం కల్పించడం చేస్తుంటారు. కాని దానికన్నా వరద రాకుండా వెనక్కు మళ్లే చర్యలు చేపట్టడంపై దృష్టి కేంద్రీకరించాలని అధ్యయన నిపుణులు సూచిస్తున్నారు. సమాజానికి ప్రకృతివైపరీత్యాల నుంచి నష్టాలు కలగకుండా చేయడంలో అడవుల ప్రభావం చాలా ఉంటుంది. ఆరోగ్య వాతావరణం, నేలసారం, జలవనరుల నాణ్యతను పరిరక్షించడంలో పర్యావరణాన్ని సమతుల్యంగా కాపాడటంలో అడవులే ఆధారమని ప్రకృతి వైపరీత్యాల, పర్యావరణ, నిర్వహణ శాస్త్రవేత్త తుహిన్‌ఘోష్ అభిప్రాయపడ్డారు. అడవుల విస్తరణకు, ప్రకృతి వైపరీత్యాలకు సంబంధాన్ని అధ్యయనం చేసి వివరించడం అర్థవంతంగా ఉందని అన్నారు.

2015 నాటికి భారతదేశంలోని అడవుల్లో 7044 టన్నుల కార్బన్ నిల్వలు నిక్షిప్తమై ఉన్నాయి. 2013 నాటితో పోలిస్తే 1.48 శాతం పెరిగినట్టు స్పష్టమవుతోంది. మిజోరంలో 90శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 80శాతం, నాగాలాండ్‌లో 78శాతం, మేఘాలయాలో 77 శాతం, మణిపూర్‌లో 76శాతం అడవులు విస్తరించాయి. వరద బాధిత 10రాష్ట్రాల్లోని ఏడు రాష్ట్రాల్లో జాతీయ సరాసరి అక్షరాస్యత శాతం కన్నా తక్కువగా ఉంది. మిగతా రాష్ట్రాల్లో సరాసరి శాతం కన్నా ఎక్కువగా ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. హర్యానాలో 76.64 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 69.72శాతం, అస్సాంలో 73.18 శాతం, రాజస్థాన్‌లో 67.06శాతం, బీహార్‌లో 63.82 శాతం, గుజరాత్‌లో 79.31శాతం, ఒడిశాలో 73.45 శాతం, పశ్చిమబెంగాల్‌లో 77.08శాతం, మధ్యప్రదేశ్‌లో 70.63శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 67.4 శాతం అక్షరాస్యత రేటు ఉంది. దేశంలో ఏడు కోట్ల చదరపు కిలోమీటర్లకుపైగా అడవులు విస్తరించి ఉన్నాయి. చందనం వంటి విలువైన కలపకోసం కొందరు, అడవుల అంచున ఉన్న తమ పొలాలను విస్తరించడానికి ఫ్లాట్లు, అపార్టుమెంట్లు, భవనాల నిర్మాణాల కోసం కొందరు అడవులను కొల్లగొడుతున్నారు. ఇలా కోల్పోతున్న అడవుల పునరుద్ధరణకు రూ.42వేల కోట్లతో ప్రభుత్వం నిధిని రూపొందించినా తగినకార్యాచరణ లేకపోవడమే పెద్దలోపం. రోజూ సగటున 333 ఎకరాల వంతున అడవులు కోసుకుపోతున్నాయి. రానున్న పదేళ్లలో కోటి హెక్టార్లలో అడవులను విస్తరింపచేయాలని మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ ప్రణాళికలు శాస్త్రీయ దృష్టితో ఆధునిక సాంకేతిక ప్రక్రియలతో అమలు జరిగితే కాని పచ్చదనం విస్తరించదు. అడవుల నాశనాన్ని అరికట్టడానికి పాశ్చాత్య దేశాలు ఆధునిక విధానాలు అవలంబిస్తున్నాయి. కొన్ని రోజుల తరబడి అడవులు కారుచిచ్చుకు అంతరించిపోవడం, వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోవడాన్ని ప్రశ్నిస్తూఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలకు జాతీయ హరిత ట్రిబ్యునల్ షోకాజు నోటీసులు జారీ చేసింది. అయినా ప్రయోజనం ఏముంది? మున్ముందు ఇలాంటిముప్పు వాటిల్లకుండా రక్షణ చర్యలు అమలు చేయడమే తక్షణ కర్తవ్యం. ❐

అర్ధరాత్రి భగ్గుమండిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

- నిద్రమత్తులో పరుగులు తీసిన ప్రయాణీకులు - తప్పిన పెనుప్రమాదం - 44 మంది ప్రయాణీకులు సురక్షితం

హనుమంతునిపాడు (ఒంగోలు), ఆగస్టు 30, ప్రభాతవార్త: ఆ అర్ధరాత్రి 44మంది ప్రయాణీకులకు కాళ రాత్రిగామారింది. నిద్రమత్తులో ప్రాణాలకోసం పరుగులు నమ్మకంగా గమ్యం చేరాల్సిన బస్సు మార్గమధ్యంలో నిశాచర ప్రాంతంలో ఒక్కసారిగా భగ్గుమండింది. నిద్రమత్తులో ఉన్న ప్రయాణీకులు పెట్టాబేడా వదిలి పరుగులుతీసి ప్రాణాలను కాపాడుకున్నారు. నిద్రమత్తులో బూడిద కావల్సిన ప్రయాణీకులు డ్రైవర్ అప్రమత్తతో తప్పించుకున్నారు. ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండల పరిధిలోని మువ్వావారిపాలెం గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుఝామున గం.2 సమయంలో జరిగిన ఈ సంఘటనలో ప్రయాణీకుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. మేఘనా ట్రావెల్స్ చెందిన ఏపి 29 టిబి 0306 నంబరు కలిగిన బస్సు మంగళవారం రాత్రి 44 మంది ప్రయాణీకులతో కడప నుండి బయలు దేరింది. ఈ బస్సు ఉదయం గం. 6కు విజయవాడ చేరాల్సి ఉంది. అయితే బేస్తవారిపేట దాటిన తరవాత నంద్యాల ఒంగోలు రోడ్డులో కనుమలు దాటిన తరువాత హనుమంతునిపాడు మండలం మువ్వావారిపాలెం గ్రామ సమీపానికి వచ్చే సరికి బస్సు ఇంజన్ నుండి వాసన రావటంతో డ్రైవర్ ఎసి కేబుల్లు బస్సును రోడ్డు మార్జిన్లో ఆపి పరిశీలించే ప్రయత్నం చేశారు. అయితే ఒక్క సారిగా బస్సులో ఇంజన్ నుండి పొగలు రావటంతో డ్రైవర్ పెద్దగా కేకలు వేసి ప్రయాణీకులను అప్రమత్తం చేశారు. చుట్టూచిమ్మచీకటి, ఏమీకనిపించడం లేదు. బస్సులో లైట్లులేవు. మంటలు వస్తున్నాయి. దిగి ప్రాణాలను కాపాడుకోండి అంటున్న మాటలు తప్ప మరి ఏవీ వారికి వినిపించలేదు. ఎవరు అరుస్తున్నారో, ఎందుకు అరుస్తున్నారో అర్థంకాని పరిస్థితి. పరిస్థితిని అర్థం చేసుకునే లోపే ఒక వైపు నుండి బగ్గున లేచిన మంటలతో ప్రయాణీకులు పెద్ద పెట్టున కేకలు వేస్తూ పరుగులు తీశారు. ఉన్న ఒక్క దోరు నుండి బయటపడేందుకు అందరూ పరుగులు తీయటంతో వెనుకబడిన కొంత మందికి గుండెలు అదిరేటంతో పెట్టుకుని భయంతో నిశ్చేష్టులయ్యారు. బస్సులో ముగ్గురు వృద్ధులు, నలుగురు చిన్నపిల్లలు ఉండటంతో వారిని కిందకు దించడానికి వారి బంధువులు పడిన వేదన వర్ణనాతీతం. ఒకవైపు బస్సులో నుండి ప్రయాణీకులు దిగుతుండగానే బస్సులో మంటలు పెరిగి బస్సు అద్దాలు పెట్టున పేలిపోతుండటంతో ప్రయాణీకులు బెంబేలెత్తారు. వారు చూస్తుండగానే బస్సు నిలువునా కాలి బూడిదైంది. ప్రయాణీకుల సామానులు, వెంట తెచ్చుకున్న వస్తువులు అన్నీ కాలి బూడిదగా మారాయి. ఏసి బస్సు కావటంతో బస్సులోని సిలెండర్లు పేలి మంటలు ఆకాశానికి లేచాయి. అర్ధ రాత్రి, చుట్టు ఏమీ కనిపించడం లేదు. ఒక వైపు బస్సు మంటలు, మరోవైపు ప్రయాణీకుల హాహా కారాలతో నంద్యాల ఒంగోలు రహదారి కొంతసేపు భీతావహంగా మారింది. అక్కడ బయోత్పాత వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు ఈ ప్రాంతంలో హాహాకారాలతో భయానక వాతావరణం నెలకొంది. డ్రైవర్ బస్సును ఆపడం ప్రయాణీకులకు వరంగా మారింది. తేరుకున్న బస్సుడ్రైవర్ ఫైర్ స్టేషన్కు, పోలీసులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. దర్శి నుండి ఫైర్ ఇంజన్, పొదిలి సిఐ శ్రీనివాసరావు, కనిగిరి సిఐ సుబ్బారావు, హనుమంతునిపాడు ఎస్ఐ హరిబాబు, ఎమ్మార్వో వంద్యావతి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణీకులను ఓదార్చారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విలవిల్లాడిన ప్రయాణీకులకు ట్రావెల్స్ నిర్వాహకులు పొదిలి నుండి గంటల వ్యవధిలో వాహనాలను ఏర్పాటుచేసి విలేకరులు వచ్చేలోపే వారిని తరలించినట్లు తెలిసింది.



మువ్వావారిపాలెం గ్రామ సమీపంలో బుధవారం కాలిన బస్సును పరిశీలిస్తున్న పోలీసులు

కూతురి నరకం చూడలేకపోతున్నాం

- చంపుకోవటానికి అనుమతి ఇవ్వండి
- కోర్టును ఆశ్రయించిన తల్లిదండ్రులు



కోర్టును ఆశ్రయించిన చిన్నారి తల్లిదండ్రులు

మదనపల్లె క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త: కుమార్తె పడుతున్న నరకాన్ని చూడలేకపోతున్నాం. వ్యాధి నయం చేస్తామని డాక్టర్లు చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డపడే బాధకంటే కారుణ్యమరణమే మేలు. దయచేసి తమ బిడ్డ కారుణ్యమరణానికి అనుమతి ఇవ్వండి అంటూ చిన్నారి తల్లిదండ్రులు కోర్టులను ఆశ్రయించిన విషాదకర సంఘటన చిత్తూరు జిల్లా కురబలకోట మండలంలో బుధవారం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తమకుమార్తెను చంపుకోవటానికి అనుమతి ఇవ్వండి అంటూ 6 సంవత్సరాల చిన్నారి తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. రెండేళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా నయం కాలేదు. ఇంకా లక్షలుకావాల్సి ఉండటంతో తమకు ఆర్థికస్తోమత లేదని, కన్న కడుపు చంపుకోవటానికి అనుమతి ఇవ్వండి అంటూ కోర్టును ఆశ్రయించారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం తెట్టు పంచాయితీ పూల్లగూరవారిపల్లికి చెందిన బొగ్గం చిన్నరెడ్డెప్ప, సునీత దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నాడు. వీరిలో పెద్ద కుమార్తె హ్యతశ్రావణి (6) అనారోగ్యంకు గురికావటంతో ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు. చిన్నారికి న్యూరోఫైబ్రోమా వ్యాధి వచ్చినట్లు వైద్యులు తెలియజేశారు. దీంతో తిరుపతి స్విమ్స్, బెంగళూరు మణిపాల్, నిమ్హాన్స్లలో చికిత్సలు చేయించారు. ఇప్పటికే మూడు లక్షల రూపాయలు ఖర్చుచేయటం జరిగిందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ వ్యాధితో చేతులు, మెడ చచ్చుబడిపోయాయి. అర్థరాత్రి నిద్రలో లేచి తనను చంపేయండి అంటూ రోదించటం చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకూ ఏ డాక్టర్ వ్యాధిని నయం చేస్తామని తమకు హామీ ఇవ్వలేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డపడే బాధను చూసి భరించలేకపోతున్నామన్నారు. వైద్యంలేని వ్యాధితో బతికించటం కంటే శాశ్వత నిద్రలోకి పంపటమే మేలని తాము కోర్టును ఆశ్రయించామని తెలిపారు. మూడు సంవత్సరాలుగా బిడ్డ పడుతున్న నరకవేదన ఇక భరించలేకపోతున్నామని బోరున విలపించారు. జీవనభారం లేని తాము కూలి పనులకు వెళ్లకుండా కుమార్తె వద్దే కాపలా వుంటున్నామన్నారు. తిండి తినకుండా జీవించగలం కాని బిడ్డ పడుతున్న నరకవేదనను చూడలేకపోతున్నామన్నారు. కనుక దయవుంచి తమ బిడ్డ కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి అని కోర్టును ఆశ్రయించారు. దీన్ని పరిశీలించిన న్యాయమూర్తి, ఇది తమ పరిధిలోకి రాదని, చిత్తూరు, లేదా హైకోర్టులకు వెళ్లాలని సూచించినట్లు బాధితులు తెలిపారు.

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

ఎంపి జె.సి, మంత్రి కాలువ, ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుత్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఏకపక్షంగా జరిగిన రాష్ట్ర విభజనతో నవ్యాంధ్రప్రదేశ్లో 16 వేల కోట్ల రూపాయల మేరకు ఆర్థికలోటు వున్నప్పటికి ప్రజాసంక్షేమం, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తమ తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఎంపి జె.సి దివాకర్రెడ్డి, రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్లు ఉద్ఘాటించారు. అనంతపురం జిల్లా గుత్తి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. చైర్మన్గా ప్రభాకర్, వైస్చైర్మన్గా వెంకటనారాయణలతో పాటు డైరెక్టర్లతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కాలువ మాట్లాడుతూ అవినీతి పరుడు, జైలుపక్షి, అహంకారి అయిన వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రతిపక్షనేతగా వుండడం రాష్ట్ర ప్రజలకు పట్టిన దౌర్భాగ్యమన్నారు. పరుషపదజాలంతో ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నప్పటికి చంద్రబాబు సంయమనంతో వ్యవహరించాలని ఆయన గుర్తు చేశారు. అయితే జగన్ అవాక్కు, చెవాక్కులను నంద్యాల ప్రజలు తప్పు బడుతూ తమ తీర్పును ఓటు ద్వారా వెల్లడించి టిడిపికి ఘన విజయం అందించారన్నారు. ఇదే ఫలితాలు కాకినాడ ఎన్నికల్లో వెల్లడవుతాయని ఆయన జోస్యం చెప్పారు. ఆర్థికలోటువున్నప్పటికి ఐదు విడతులగా పెంచిన ఫించన్లు, రైతుల రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు 10 రూపాయల రాయితీ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మానిఫెస్టోలో లేని అంశాలను సైతం అమలు చేసి చూపించామన్నారు. అనంతపురంఎంపి జె.సిమాట్లాడుతూ రైతాంగ సమస్యలు, తాగు, సాగునీరుపరిష్కారంకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న శ్రమను ఆయన కొనియాడారు. తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. తనకు రెడ్డి కులాభిమానం వున్నప్పటికి వైఎస్సార్సీలోకి చేరబోనని స్పష్టం చేశారు. అవశేష ఆంధ్రప్రదేశ్ను పునర్నిర్మించేస్థాయి, సమర్థత చంద్రబాబునాయుడుకే వుందని భావించి తాను తేదేపాలో చేరానన్నారు. జగన్ను అహంభావిగా ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. పట్టిసీమను జగన్ను అవగాహన రాహిత్యంతో అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. కాగా పోలవరం పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రావాలంటే 2019లో సైతం తెలుగుదేశం పార్టీకే ప్రభుత్వ పగ్గాలు అందించాలని ఆయన తెలియచేశారు. వ్యవసాయమార్కెట్కమటీల అధికార పరిమితులు పెంచి యార్డుల్లోనే కొనుగోలుదారులతో నేరుగా గిట్టుబాటు ధరతో పంటలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో మార్కెట్యార్డులు కేవలం అలంకారప్రాయంగా దర్శనమిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, గుంతకల్లు వైస్చైర్మన్ శ్రీనాథ్గౌడ్, హరినాథ్గౌడ్, పామిడిచైర్మన్ గౌస్పీరా, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్లు ఆలం నరసానాయుడు, ఆనంద్, శ్రీనివాసులుయాదవ్, ఎంపిపిలు సుమిత్రమ్మ, వీరేష్, రామయ్య, ఆసుపత్రిచైర్మన్లు చంద్రశేఖర్, శివలింగారెడ్డి, పార్టీ కన్వీనర్లు ముసలిరెడ్డి, రాఘవేంద్ర, బద్రివలి, వ్యవసాయశాఖ ఎడిఎ సుబ్బారెడ్డి, ఎఒ వెంకటరాముడు, గుత్తి, గుంతకల్లు, పామిడికి చెందిన అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం జరిగిన గుత్తి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలోపాల్గొన్న ఎంపి జెసి దివాకర్రెడ్డి, మంత్రి శ్రీనివాసులు, ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తదితరులు

నంద్యాల ఎన్నికల నమూనా అని సిఎం అనడం హాస్యాస్పదం: పార్థసారథి

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికను నమూనాగా తీసుకుని ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యస్పదంగా ఉందని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి పార్థసారథి వైఎస్సార్సీ అధికార ప్రతినిధి పార్థసారథి అన్నారు. ఉప ఎన్నిక గెలుపు కోసం టిడిపి రూ.200కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. ఓటరు మెడపై కత్తిపెట్టి, ప్రలోభపెట్టి గెలవడం నమూన ఎలా అవుతుందని పార్థసారథి సూటిగా ప్రశ్నించారు. 175 నియోజకవర్గాలకు వచ్చే ఎన్నికలలో రూ.35 వేల కో ట్లు ఖర్చు పెట్టడమే నంద్యాల నమూనా అని అన్నారు. పెన్షన్లు, రేషన్ రద్దు చేస్తాం అన్ని చెబుతూ చేతిలో 6000 పెట్టి రాష్ట్రమంతా ఓట్లడుగుతారా రాష్ట్రవ్యాప్తగా నంద్యాల మోడల్ అంటే ఇదేనా అంటూ ప్రశ్నలు స్పందించారు. నంద్యాల మోడల్ 2019 ఎన్నికల్లో టిడిపిని ఇంటికి పంపిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి చంద్రబాబు నంద్యాల ఉప ఎన్నికపై దృష్టిసారించారని మండిపడ్డారు. వైఎస్సార్సీకి ఓటేసిన 70వేల ఓటర్లకు సెల్యూట్ చేస్తున్నామని, నంద్యాల ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే చూస్తూ ఊరుకోమని పార్థసారథి అన్నారు. టిడిపి నేతలకు నిజంగా దమ్ము, దైర్యం ఉంటే ఫిరాయింపు ఎమ్మెల్యే స్థానాల్లో ఎన్నికలు సిద్దం కావాలన్నారు.

పరిటాల రవీంద్రకు ఘన నివాళులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వచ్చే ఏడాది పేరూరు, బిటి ప్రాజెక్టులను నీటితో నింపుతాం: మంత్రి దేవినేని



పరిటాల రవీంద్ర ఘాటు వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు పరిటాల సునీత, దేవినేని, శ్రీనివాసులు

అనంతపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతలు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా రామగిరి మండలంలోని పేరూరు ప్రాజెక్టును మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని మాట్లాడుతూ పేరూరు ప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన పేరూరుతో పాటు బైరవానితిప్ప ప్రాజెక్టు వచ్చే ఏడాదిలోపు కృష్ణ జిలాలు విడుదలచేస్తామన్నారు. వీటికి సంబంధించిన టెండర్లు సెప్టెంబర్లో పూర్తి చేసి పనులు చేపడతామన్నారు. 2014 ఎన్నికల సమయంలో పాదయాత్ర చేసిన చంద్రబాబునాయుడు పేరూరు ప్రాజెక్ట్ను పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం నింపుతామని చెప్పారన్నారు. హామీ మేరకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. జీడిపల్లి నుండి సబ్కెనాల్ద్వారా పేరూరు ప్రాజెక్ట్కు నీటిని విడుదల చేస్తామన్నారు. దీనివల్ల రామగిరి, కంబదూరు, కనగారనపల్లి, రాప్తాడు మండలాల్లో ప్రత్యక్షంగా 10 వేల ఎకరాలు, పరోక్షంగా మరో 40 వేల ఎకరాల రైతులు లబ్దిపొందడం జరుగుతుందన్నారు. దీనివల్ల భూగర్భజలాలు పెరిగేందుకు అవకాశం వుంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్పై ఇనుపబ్యారికేడ్లు నెలలోపు ఏర్పాటు చేసేందుకు ఆదేశించామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు, చెరువులు, నీటి కుంటలు, కాలువల వద్ద సెప్టెంబరు 6,7,8 తేదీల్లో జలహారతి చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. 830 కోట్ల రూపాయలతో హంద్రీనీవాకాలువ వెడల్పు చేస్తున్నామని ఇప్పటికే 60 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. పెనుకొండ సమీపంలో 13500 కోట్ల రూపాయల వ్యయంతో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారన్నారు. మంత్రి సునీత మాట్లాడుతూ పేరూరు ప్రాంతవాసుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీటిని తీసుకరావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మాజీ దివంగత మంత్రి పరిటాల రవీంద్ర చిరకాల కోరిక నెరవేరబోతోందన్నారు. ప్రాజెక్ట్ను సంవత్సరంలోపు పూర్తి చేసి పరిటాల రవీంద్ర 61వ జయంతి రోజున ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. హిందూపురం ఎంపి నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్ట్ను పూర్తి చేసి శ్రీశైలం నీటిని తీసుకొచ్చి విమర్శకుల నోటికి ముఖ్యమంత్రి తాళం వేశారన్నారు. 2020 నాటికి రాష్ట్రాన్ని దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. అనంతరం వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాటు వద్దకు చేరుకుని మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, ఎంపి నిమ్మల కిష్టప్ప, జెడ్పిచైర్మన్ చమన్, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి, జిల్లా కలెక్టర్ వీరపాండియన్, ఇరిగేషన్ సిఇ జలందర్, హంద్రీనీవా ఎస్ఇ సుధాకర్బాబు, హెచ్ఎల్సి ఎస్ఇ శేషగిరిరావు, మైనర్ ఇరిగేషన్ శాఖ ఎస్ఇ సుబ్బారావు, ఆర్డీఒ బాలానాయక్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల గుండె చప్పుడే పరిటాల రవీంద్ర అని ఎన్నో వేల మంది నిరుపేదలకు ఉచిత వివాహాలు జరిపించారన్నారు.మంత్రి సునీత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి పరిటాల రవీంద్ర అన్నారు. తన కుమార్తెను డాక్టర్ను చూడాలన్నది ఆయన కోరిక అని ఆయన కోర్కెను నెరవేరుస్తూ కుమార్తె స్నేహలతను డాక్టర్ కోర్సు అభ్యసించిందన్నారు. పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకుని బుధవారం మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతలు 2 కోట్ల రూపాయలతో నిర్మించిన నసనకోట ముత్యాలాంపల్లి రోడ్డు ప్రారంభించారు. అలాగే ఆర్.కొత్తపల్లిలో జెడ్పిజిఎఫ్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 80 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లతో పాటు 12.10 లక్షలతో పీర్లచావిడిని ప్రారంభించారు. రామగిరిలో 50 లక్షలతో నిర్మించిన కార్మిక భవనం, రామగిరి, కంచికుంట, ముక్తాపురం గ్రామాల్లో 7 లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనాలు, ముక్తాపురంలో 5 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీభవనం, ఎగువపల్లిలో 13.50 లక్షలతో నిర్మించిన ఆర్ఒ ప్లాంట్ను ప్రారంభిం చారు. ఆర్.కొత్తపల్లి గ్రామంలో 10 లక్షల అంచనాతో నిర్మించనున్న ఎస్సి స్వయం సహాయక భవనానికి శంకుస్థాపన చేశారు.

ఎన్టీఆర్ జలసిరికి రూ. 116.51 కోట్ల రుణం

హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో అమలుచేస్తున్న ఎన్టీఆర్ జలసిరి పథకానికిగాను నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డు) రుణంకింద 116.51 కోట్ల రూపాయలను మంజూరుచేనట్లు బుధవారం నాబార్డు జనరల్ మేనేజర్ తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిలో భాగంగా జలసిరి ఫేజ్-2కు ఈ నిధులను వినియోగించనుంది. జలశిసిరి పథకంలో భాగంగా రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 18,117 బోర్వెల్స్ను ఏర్పాటు చేయనుంది. సోలార్ పంప్సెట్లద్వారా నీటిని సరఫరా చేయనుంది. ఇందువల్ల 150 నుండి 200 శాతం వరకూ సగటున వ్యవసాయ పంటలకు సాగునీరు అందుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలోని 27 వేల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుందని నాబార్డు వెల్లడించింది.

సెప్టెంబరు 16, 17 తేదీల్లో ఆర్సెట్

- సెప్టెంబరు 1 నుంచి వెబ్సైట్లో హాల్టిక్కెట్లు
- ఉదయం, మధ్యాహ్నం రెండు దశల్లో పరీక్ష

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 30, ప్రభాతవార్త: ఎయులోని పలు ఆర్ట్స్, సైన్స్, లా, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర కోర్సులకు చెందిన పలు సబ్జెక్టుల్లో పరిశోధన అడ్మిషన్లకై నిర్వహించే ఆంధ్రా యూనివర్సిటీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్సెట్) సెప్టెంబరు 16, 17వ తేదీలలో నిర్వహించనున్నారు. ఆయా తేదీలలో ఉదయం, మధ్యాహ్నం వేళలు రెండు దశలలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష హాల్ టిక్కెట్లు సెప్టెంబరు 1వ తేదీ నుంచి ఎయు వెబ్సైట్ నుంచి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ సెట్కు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. 2013 సంవత్సరంలో ఎయు ఆర్సెట్ నోటిఫికేషన్ విడుదలచేసి రీసెర్చ్ అడ్మిషన్లు నిర్వహించిన తరువాత దాదాపు నాలుగేళ్లపాటు పరిశోధనల్లో ప్రవేశాలు కల్పించకపోవడంతో ఈసారి మంచి డిమాండ్ నెలకొంది. ఎప్పటినుంచో ఈ నోటిఫికేషన్కై ఎదురుచూస్తుండడంతో చాలామంది విద్యార్థులు ప్రవేశాలకు ఆసక్తి చూపారు.

ఖాళీ అయిన కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టిడిపి టికెట్ సజ్జల శ్రీధర్రెడ్డికే?

- ఎంపి ఎస్పివైరెడ్డి కుటుంబానికి సిఎం చంద్రబాబు హామీ

నంద్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త: కర్నూలు జిల్లాలో గత 90 రోజులక్రితం స్థానిక సంస్థల ఎంఎల్సి ఎన్నికల్లో టిడిపితరుపున పోటీచేసి గెలుపొందిన శిల్పా చక్రపాణిరెడ్డి ఇటీవల వైఎస్సార్సీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి సంక్రమించిన ఎంఎల్సి పదవికి శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా చేయడంతో ఏర్పడిన స్థానిక సంస్థల ఎంఎల్సి టికెట్ను నంద్యాల ఎంపి ఎస్పివైరెడ్డి అల్లుడైన యువ పారిశ్రామికవేత్త సజ్జల శ్రీధర్రెడ్డికి టిడిపి ఆధిష్టానవర్గం ఇచ్చేందుకు సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఎంపి ఎస్పి వైరెడ్డికి తెలుగుదేశం పార్టీలోని నేతలతోపాటు నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు ఉండడంతో ఎన్నికల్లో ఆయన అల్లుడైన సజ్జల శ్రీధర్రెడ్డికి గెలుపు సునాయాసం కానుంది. ఎంపి ఎస్పివైరెడ్డి, శ్రీధర్రెడ్డిల సేవాగుణం, జిల్లా రాజకీయాల్లో ఎంపి ఎస్పివైరెడ్డి కుటుంబంపై ఉన్న ఆదరణ నేపథ్యంలో సిఎం చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థ ఎంఎల్సి సీట్ను సజ్జల శ్రీధర్రెడ్డికి దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన క్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో అత్యంత ఉత్సాహం నెలకొంది. భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించిన నంద్యాల ఎంపి ఎస్పివైరెడ్డి, ఆయన అల్లుడు సజ్జల శ్రీధర్రెడ్డి, కుమార్తెలు సుజలమ్మ, అరవింద రాణిలు పనిచేశారు. ఈ నేపథ్యంలో ఎంపి ఎస్పివైరెడ్డి, అల్లుడు శ్రీధర్రెడ్డి, కుమార్తె సుజలమ్మలు మంగళవారం అమరావతిలోని ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జిల్లా ఇన్చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులుతో కలిసి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఎంపి ఎస్పివైరెడ్డి కుటుంబాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఖాళీ అయిన కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్సి టిడిపి టికెట్ కేటాయించే విషయంపై చర్చ జరిగినట్లు సమాచారం. నంద్యాల ఉప ఎన్నిక నోటిఫికేషన్ రాకముందు ఎంపి ఎస్పివైరెడ్డి సిఎం చంద్రబాబు నాయుడును కలిసి తమ కుటుంబానికి కూడ ఎంఎల్ఏ టికెట్ కేటాయింపు విషయాన్ని పరిశీలించాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే దివంగత భూమా నాగిరెడ్డి కుటుంబాన్ని ఆదరించాలన్న తలంపుతో సిఎం చంద్రబాబు భూమా సోదరుడు వీర శేఖర్రెడ్డి కుమారుడు భూమా బ్రహ్మానందరెడ్డికి నంద్యాల అసెంబ్లీ టికెట్ కేటాయించి ఆయన విజయానికి కృషి చేయాలని సిఎం చంద్రబాబు ఎంపి ఎస్పివైరెడ్డి కుటుంబాన్ని కోరారు.

కాకినాడలో ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో వైఎస్సార్సీ

టిడిపి, బిజెపి కూటమికి 38 నుంచి 40 సీట్లు ఖాయం
సింగిల్ డిజిట్కే వైఎస్సార్సీ పరిమితం: మంత్రి ప్రత్తిపాటి



విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి తప్పదని ముందుగానే ఊహించిన ప్రతిపక్ష వైఎస్సార్సీ నాయకులు ఇప్పటి నుంచే కారణాలు వెతుక్కునే పనిలోపడ్డారని పౌర సరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. టిడిపి, బిజెపి కూటమికి 38 నుంచి 40 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల తరువాత కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయబోతున్నదన్నారు. ఇప్పటికే నంద్యాల ఫలితంతో వైఎస్సార్సీ నేతలకు తలబొబ్బి కట్టిందన్నారు. కాకినాడ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి సింగిల్ డిజిట్కు పరిమితమవుతోందన్నారు. అధికార పార్టీ డబ్బులు పంచిందని, అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, పోలీసులు పక్షపాతంగా వ్యవహరించారని ఆ పార్టీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, అధికార పార్టీ నేతలపై బురద జల్లడమే పనిగా వైఎస్సార్సీ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని గుర్తించిన నంద్యాల ప్రజలు వెనుదన్నుగా నిలిచారన్నారు. అధికార పార్టీ నేతలను కాకినాడలోనూ సముద్రంలో కలిపేయాలంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఓటు అనే ఆయుధంతో జగన్ను కాకినాడ ప్రజలు సముద్రంలో కలిపేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. జగన్ ఇంకా ప్రజాస్వామ్యంలోకి అడుగుపెట్టినట్టు లేరన్నారు. జగన్మోహన్రెడ్డి నంద్యాల ప్రజలను అవమానపర్చారన్నారు. నంద్యాలలో వైఎస్సార్సీకి ఓటు వేసిన ప్రజలకు కనీసం కృతజ్ఞతలు చెప్పాలనే ఇంగిత జ్ఞానంకూడా జగన్కు లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రజాస్వామ్య విలువలు అలవర్చుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్మోహన్రెడ్డిలాంటి నాయకుడు ఉండకూడదనే నిర్ణయానికి ప్రజలు వచ్చారని, నంద్యాల ప్రజలు ఓటుతో ఇప్పటికే తమ నిర్ణయాన్ని తెలిపారన్నారు. కాకినాడ ప్రజలు కూడా ఇటువంటి నిర్ణయాన్నే తీసుకున్నారన్నారు. కాకినాడ ఓటర్ల తీర్పు తరవాత జగన్తో ప్రస్తుతం ఉన్నావారుకూడా ఉండబోరని మంత్రి ప్రత్తిపాటి తెలిపారు.

రఘువీరా రాజీనామా చేయాలి: మాజీ ఎంపి చింతా



తిరుపతి టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని తిరుపతి మాజీ ఎంపి చింతా మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థికి వందల్లోనే ఓట్లు వచ్చాయని దుయ్యబట్టారు. దీనికంతటికి మూల కారణం కాంగ్రెస్పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడంలో విఫలమయ్యారన్నారు. అభ్యర్థినే ఎంపిక చేయలేని పిసిసి అధ్యక్షుడు రాజీనామా చేస్తే కొంత మేలు చేకూరుతుందన్నారు. గత తిరుపతిలో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థిని నిలబెడితే సుమారు 10వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. దీంతో చంద్రబాబుకు చెమట్లు పట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తాన్ని తిరుపతిలో దించి దొంగ ఓట్లు వేయించు కున్నాడన్నారు. పిల్లికి బిక్షం పెట్టని జగన్ కూడా నంద్యాల్లో ఒక ఎంపి చేత 20కోట్లు ఇచ్చి పంచిపెట్టాడని తన అభిప్రాయాన్ని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ బన్వర్లాల్ దేశానికి పట్టిన శనిగ్రహం అని అన్నారు. ఇటు చంద్రబాబు, అటు జగన్ పంచిన డబ్బులతో అందరూ కోటీశ్వరులు అయ్యారన్నారు. టిడిపికి, వైకాపాలకు నైతిక సిద్ధాంతాలు లేవని, చిన్న పిల్లల చేత ఎస్పీ గోపీనాథ్జట్టి ఓట్లు వేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. రఘువీరారెడ్డి ప్రత్యేకహోదా పట్టుకొని వ్రేలాడుతున్నాడే తప్ప అభ్యర్థిని ఎంపిక చేయడం రాదనే విషయం బట్టబయలు అయ్యిందన్నారు. ఇటువంటి పొరపాట్లు కాంగ్రెస్పార్టీ ఏనాడూ చేయలేదని, కాంగ్రెస్ పార్టీనే స్వాతంత్ర్యం తెచ్చిందని, ప్రజాస్వామ్య ఇచ్చిందని, భారత రాజ్యాంగాన్ని రాసిచ్చిందన్నారు. వైఎస్ఆర్ పార్టీ, పార్టీ యే కాదని, జగన్ నాయకుడే కాదన్నారు. కాంగ్రెస్పార్టీ అధిష్ఠానం నాకు కీలకమైన బాధ్యతలు ఇస్తామన్నా తాను తిరస్కరించానని చింతా మోహన్ తెలిపారు. దేశ రాజకీయమంతా మత కల్లోలాలతో నిండిపోయిందని, డేరా బాబా 300 మంది మహిళలను రేప్ చేశాడని, మరో 300 మంది పురుషులకు హిజ్రాలుగా తయారు చేశాడని ఇదే దీనికి నిదర్శనం అని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి శాపంగా మారిన కెసిఆర్ పాలన

❖ బోగస్ అవార్డులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ❖ ఎన్నికల కోసమే రైతు సమన్వయ కమిటీలు

❖ పారదర్శకంగా ఉండాలంటే అఖిపక్ష సమావేశం పిలవాలి: పిసిసి చీఫ్ ఉత్తమ్



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ ఉత్తమ్. మల్లు రవి తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలన శాపంగా మారిందని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి బోగస్ అవార్డులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల కోసమే టీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీలను తెరపైకి తీసుకొచ్చిందని, అవి పారదర్శకంగా ఉండాలంటే వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని పిలవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడి గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఫుడ్ అగ్రికల్చర్ (ఇక్ఫా) అనే బోగస్ కంపెనీ కేసీఆర్‌కు ప్రకటించిన అవార్డును కర్షక రత్న అంటూ తప్పుడు పబ్లిసిటీకి వినియోగించుకోవడం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. ఈ అవార్డుపై గవర్నర్ సీఎంకు అభినందనలు తెలపడం దారుణమని, డబ్బులకోసం ఇచ్చే అవార్డుకు గవర్నర్ అభినందనలు ఎలా తెలుపుతారని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందని, రుణ మాఫీని పూర్తిగా అమలు చేయడం చేతకానందుకా ? లేక రైతులకు మద్దతు ధర ఇవ్వనందుకు ఈ అవార్డు ఇచ్చారా? అని ఎద్దేవా చేశారు. ఈ బోగస్ అవార్డుపై వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు లేఖ రాస్తానని, ఇక్ఫాకు సంబంధించిన బోగస్ డాక్యుమెంట్లను మీడియాకు ప్రదర్శించారు. ఇక్ఫా ఒక బ్రోకరేజ్, లాబీయింగ్ కంపెనీ అనీ, ఆ సంస్థ చైర్మన్ ఎంజె ఖాన్ ఓ లాబీయిస్ట్ అని ఆరోపించారు. ఇక్ఫాకు సంబంధించిన బోగస్ డాక్యుమెంట్లను జతపరిచి కేసీఆర్‌కు ఓ లేఖ రాస్తానని తెలిపారు. 2015లో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలో రిజిస్టర్ అయిన ఈ కంపెనీ 2008 నుంచి దేశంలో వ్యవసాయాన్ని ప్రోత్స హిస్తుందని చెప్పుకుంటూ ప్రముఖ వ్యక్తులకు అవార్డులను ఇస్తున్నట్టు ప్రకటించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. కాన్సెప్ట్ అగ్రోటెక్ కన్సల్టెంట్స్ లిమిటెడ్, వ్యాపారపరమైన కంపెనీలను కలిగి ఉన్న ఎంజె ఖాన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కంపెనీలు వ్యాపారాభివృద్ధి, లాభాల ఆర్జనే లక్ష్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయని పేర్కొన్నారు. ఆ కంపెనీ బ్రోచర్‌లోనే మంత్రులు, ప్రముఖ వ్యక్తులకు విందులు ఇచ్చి తమ వ్యాపారాలను విస్తరించుకోవడమని పేర్కొన్నారని, అలాంటి అవార్డుకు కేసీఆర్‌ను ఎంపిక చేస్తున్నట్లు ప్రకటించడం ఆయనతో వ్యాపార లబ్ది పొందేందుకేనని ఆరోపించారు. కాగా, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఇక్ఫా కంపెనీ నిర్వహించే వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ నాయకుని ఆత్మహత్యాయత్నం

- తాండూరు పట్టణ కార్యకర్తల సమావేశంలో విషాదం
- పరిస్థితి విషమం, హైదరాబాద్‌కు తరలింపు
- ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని బాధితుని ఆవేదన



న్యాయం చేయాలని మంత్రిని ప్రాధేయపడుతున్న అయూబ్‌ఖాన్

తాండూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన టీఆర్ఎస్ నాయకునికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ సాక్షాత్ మంత్రి సమక్షంలో ఓ మాజీ అధ్యక్షుడు పెట్రోలు పోసుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకుంది. తెరాస పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ (56) సుమారు ఎనిమిదేళ్లుగా పార్టీలో పని చేస్తున్నారు. సాయంత్రం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన వివరాలు తెల పడలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇప్పించడంలో విఫలమైనారని, తరచూ సీనియర్లను అవమానాలకు గురి చేస్తున్నారంటూ ఆయన వాపోయారు. ఉద్యమకారుల పట్ల కొంతమంది అవహేళనగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం ప్రారంభం కాగానే రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అను మతి తీసుకుని ప్రసంగించిన అయూబ్‌ఖాన్ అనంతరం ఆగ్రహంతో బయ టకు వెళ్లిపోయారు. కొంతసేపటికే పెట్రోలు బాటిల్‌తో వచ్చిన ఆయన నిండు సభలో తగుల బెట్టుకున్నారు. ఈ హఠాత్‌పరిణామానికి షాక్ తిన్న తెరాస శ్రేణులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మంత్రి మహేం దర్‌రెడ్డి వేదిక దిగి అయూబ్‌ఖాన్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే 50 శాతం కాలిపోయిన అయూబ్ అరుపులు, పెడబొబ్బలు పెట్టారు. సీనియర్లకు న్యాయం చేయాలంటూ అప్పటికీ ప్రాధేయపడటం గమనార్హం. డీఎస్పీ రామచంద్రుడు వెంటనే పోలీసు జీపులో అతన్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. మంత్రి, తెరాస శ్రేణులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రాథమిక చికిత్స నిర్వహించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అయూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నంతో తెరాస శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆసుపత్రి వద్ద మంత్రి మహేందర్ మాట్లాడుతూ త్వరలో సీనియర్లకు పదవులు రానున్నాయని, ఇప్పటికే తాను సీఎంకు లేఖ ఇచ్చానని తెలిపారు. అయూబ్ తొందరపడ్డారని వ్యాఖ్యా నించారు. అతనికి మెరుగైన చికిత్స ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి ఆవరణ తెరాస నాయకులు, స్థానికులతో క్రిక్కిరిసిపోయింది.

ఇండియన్ ఆయిల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్



బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్‌వి బద్రినాద్

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 30, ప్రభాతవార్త: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులకు మూడవ పీఆర్‌సీ కమీషన్ ప్రతిపాదనలు యథాతదంగా వర్తింప చేయాలని ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏఆర్‌వి బద్రినాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ సెక్టార్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఉద్యోగులు ఎన్నో ఏళ్ళుగా జీతభత్యాలకు సంబందించి తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రాట్యువిటీ కరువభత్యం, ఇంటిభత్యం, కార్పస్ ఫండ్ తదితర అంశాలలో ఇండియన్ ఆయిల్ ఆఫీస్ ఉద్యోగులు తీవ్ర అంసతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని మూడవ వేతన సవరణ ప్రతిపాదనలు ఇండియన్ ఆయిల్ ఉద్యోగులకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు గ్రాట్యువిటీకి సంబందించిన సడలింపు, వర్క్ ప్రిక్స్‌ను కరువుభత్యంతో కలపాలని ఆరోగ్యానికి సంబందించిన కార్పస్ ఫండ్‌ను మూడు శాతం కొనసాగించాలని, ఇంటిభత్యంపై ఇన్‌కమ్ ట్యాక్స్ భారాన్ని తమపై మోపొద్దని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌ల సాధనకోసం దేశవ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 31న దేశవ్యాప్తంగా గేట్ మీటింగ్‌లు, సెప్టెంబర్ 5న నల్లబ్యాడ్జిన ప్రధర్శన, సెప్టెంబర్ 12న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సాయుధ బలగం కమాండెంట్ల బదలీ

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖ సాయుధ బలగంలో పనిచేస్తున్న నలుగురు కమాండంట్లు బదలీ అయ్యారు. ఈ మేరకు డిజిపి అనురాగ్ శర్మ బుధ వారం ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ సిఎస్‌డబ్ల్యులో వున్న నారాయణను హైదరాబాద్ హోంగార్డుల విభాగానికి బదలీ చేయగా అక్కడ వున్న విజయ్ కుమార్‌ను ఆయన స్థానంలో నియమించారు. హైదరాబాద్ సిటీ సిఎస్‌డబ్ల్యులో పనిచేస్తున్న ప్రతాప్‌ను తెలంగాణ హోంగార్డుల విభాగానికి బదలీ చేయగా అక్కడ వున్న దేవేంద్ర కుమార్‌ను ఆయన స్థానంలో నియమించారు. బదలీ అయిన కమాండంట్లు అదనపు డిసిపి హోదాలో వున్నారు.

భూ రికార్డుల అప్‌గ్రేడేషన్ మిషన్ డైరెక్టర్‌గా కరుణ

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: భూ రికార్డుల అప్‌గ్రేడేషన్ మిషన్ డైరెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి వాకాటి కరుణకు ప్రభుత్వం పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కరుణ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం (ఎన్‌హెచ్‌ఎం) పీడీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా ప్రజారోగ్య శాఖ కమిషనర్‌గా కూడా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా తాజాగా భూరికార్డుల అప్‌గ్రేడేషన్ మిషన్ డైరెక్టర్‌గా కరుణను నియమించారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ కరుణ ఆ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది.

బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారిగా భారతి కుట్టూర్ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, బంజారాహిల్స్‌కు చెందిన భారతి కుట్టూర్‌ను మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారిగా బుధవారం నియమించారు.

ఎడారి దేశంలోనే.. వలస కూలీ మృతదేహం

♦ బాధితులను పరామర్శించని స్థానిక ఎంపి, ఎమ్మెల్యే

♦ నిద్రాహారాలుమాని 89 రోజులుగా పడిగాపులు



కన్నీరు మున్నీరవుతున్న భార్య విజయలక్ష్మీ మృతి చెందిన పోచయ్య ఇన్‌సెట్- (ఫైల్)

మెదక్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి: ఉన్న ఊరిలో ఉపాధి లేక పొట్ట చేత పట్టుకుని కష్టాలు తీరుతాయని ఎడారి దేశం వలస వెళ్ళిన ఆ కార్మికునికి అక్కడ కాలం కలిసి రాక మృత్యువాత పడ్డాడు. కనీసం చివరి చూపు అయిన దక్కుతుందని శవం స్వగ్రామానికి తెప్పించాలని మృతుని భార్య, పిల్లలు నిద్రాహారాలు మాని 89 రోజులుగా కళ్ళ కాయలు కాసేలా ఎదురు చూస్తూ పడిగాపులు కాస్తున్నారు. మృత దేహాన్ని స్వగ్రామానికి రప్పించాలని కోరుతూ ఆ కుటుంబం అధికారుల నుండి ప్రజాప్రతినిధుల దాకా ఎక్కని గడప లేదు మొక్కని కాళ్ళు లేవు అయిన ఎవ్వరికి ఆ నిరుపేద కుటుంబంపై కనికరం కలగలేదు. దీంతో శవం ఎప్పుడు వస్తుందో తెలియక ఆ కుటుంబం పడే వేదన వర్ణనాతీతమైన వివరాలను తెలియ చేస్తూ ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం. బాధితుల కథనం ప్రకారం మెదక్ జిల్లాలోని హావేళిఘనాపూర్ మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో మర్పల్లి పోచయ్య జీవనం గడుపుతున్నాడు. ఇక్కడ చేసేందుకు ఏ పని లేక కుటుంబం గడవడం కష్టం కావడంతో గత 4 ఏళ్ళ క్రితం ఉపాధి కోసం ఎడారి దేశం అయిన సౌదికి వలస వెళ్ళాడు. అక్కడ ఓ కంపెనీలో కార్మికునిగా పనిలో చేరాడు. కొంత కాలంగా బాగానే గుడుస్తున్న విధి వక్రీకరించడంతో మర్పిలి పోచయ్య (55) జూన్3 వ తేదిన మృత్యువాత పడ్డాడు. 4వ తేదిన అక్కడి వారు స్వగ్రామంలోనే ఉన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య విజయలక్ష్మి, కొడుకులు శ్రీకాంత్, రోహిత్, కూతుళ్ళు శ్రావణి, రాజేశ్వరిలు ఉన్నారు. అప్పటి నుండి గత 89 రోజులుగా భార్య, పిల్లలు పోచయ్య మృత దేహం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు.

శవం కోసం ఎక్కని గడప లేదు..మొక్కని కాళ్లు లేవు:

సౌదిలో మృతి చెందిన తన భర్త శవాన్ని స్వగ్రామానికి రప్పించేలా చూడాలని కోరుతూ భార్య విజయలక్ష్మి తన పిల్లలతో కలిసి అధికారుల నుండి ప్రజాప్రతినిధుల వరకు అందరికి విన్నవిస్తు తన గోడును వెళ్ళబోసుకున్నారు. అయిన సంబంధిత ప్రజాప్రతినిధుల్లో మాత్రం చలనం కలగలేదు. జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు డా॥ కె. లక్ష్మణ్ ఇలా కనిపించిన ప్రతీ ఒక్కరికి తమ భాదను తెలియచేశారు. చివరికి మృతదేహాన్ని రప్పించాలంటూ ధర్నా నిర్వహించారు. అందరూ చేస్తామని హామి ఇస్తున్న 89 రోజులుగా మృతదేహాన్ని మాత్రం రప్పించలేకపోయారు. గతంలో హావేళిఘనాపూర్‌కు చెందిన ఒకరు సౌదిలో మృతి చెందితే అప్పటి ఎంపి విజయశాంతి కృషితో కేవలం నెల రోజుల వ్యవధిలోనే మృతదేహాన్ని రప్పించారు.కాని ప్రస్తుతం ఉన్న నేతలు ఆ తరహా కృషి చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. 89 రోజులుగా ఆ కుటుంబం పడుతున్న ఆవేదన పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికి స్థానిక నేతలు ఇప్పటి వరకు మృతుని కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదు అంటే ప్రజలు ఆవేదనను ఏవిధంగా పంచుకుంటున్నారు అనేది అర్థం అవుతుంది. మెదక్ నుండి ఎంపిక అయిన ఎంపి ప్రభాకర్ రెడ్డి గజ్వేల్‌కే పరిమితం కాగా ఇక స్థానిక ఎమ్మెల్యే నిత్యం మండలం చుట్టూ పర్యటిస్తు పరమర్శించేందుకు సమయం మాత్రం కేటాయించడం లేదు. తన పార్టీ నేతల ద్వార పది వేల ఆర్థిక సహాయం మాత్రం చేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికైన ప్రజాప్రతినిథులు మానవతా ధృక్పథంతో అయిన చొరవ తీసుకుని మృతదేహాన్ని రప్పించే ప్రయత్నం చేయాలని కన్నీరు ఇంకిపోతున్న తమ ఆవేదనను అర్థం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

ఎగ్జిబిషన్ సొసైటీ లీజు రద్దుపై దుష్ప్రచారం వద్దు: మంత్రి ఈటల

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఎగ్జిబిషన్ సొసైటీ భూమిలీజును ప్రభుత్వంరద్దు చేస్తున్నట్లు జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆర్థిక శాఖ మంత్రి,ఆ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎగ్జిబిషన్ సొసైటీకి భూమిని లీజుకు కేటాయించే పనిలో ప్రభుత్వ శాఖలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం ఇక్కడ విడుదల చేసిన మీడియా ప్రకటనలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనీ, తెలంగాణ ప్రజల ఆదరణ చూరగొన్న సంస్థలు, వ్యక్తులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్లు 76 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా 18 విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారనీ, వనిత మహా విద్యాలయ, కస్తూర్బా గాంధీ మహిళా కళాశాల, కమలానెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలు 50 ఏళ్లు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్లు కూడా పూర్తిచేసుకున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో పేద విద్యార్థులకు, ప్రత్యేకంగా మహిళలకు విద్యను అందించడానికి, ఈ సొసైటీ కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తొలిసంవత్సరం నుమాయిష్‌ను ప్రారంభించిన సీఎం ఎగ్జిబిషన్ సొసైటీకి భూమిని 99ఏళ్లపాటు లీజుకు ఇస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. సీఎం ప్రజల కోసం పనిచేసే సంస్థలను పెంచేప్రయత్నంచేస్తారు కానీ, తుంచే ప్రయత్నం చేయరని ఈ సందర్భంగా ఈటల పేర్కొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తుంది: మంత్రి తలసాని

సంగారెడ్డి,ప్రభాతవార్త ప్రతినిది: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం కుల వృత్తులకు ప్రోత్స హించాలని తలచి వాటికి జీవం పోస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రంలో రెండవ విడత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సంగారెడ్డి, జిల్లా సింగూరు జలాశయం నుండి మంత్రి లాంఛానంగా ప్రారంభించారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంభం ఆర్థికంగా నిలదొకుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి జిల్లాకు సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్వాతంత్ర్యం కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. చేప పిల్లలు వేసేటప్పుడు జాగ్రత్త వహించాలని మత్స్య కారులకు మంత్రి సూచించారు. చేపలను అమ్ముకునేందుకు రూ. 20 వేల విలువ గల మొబైల్ టెంట్లు మత్స్య కారులకు 5 వేల రూపాయలకే అందించనున్నట్లు మంత్రి తెలిపారు. జోగిపేటలో చేపల మార్కెట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసన సభ్యులు బాబుమోహన్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మార్కెట్ ఏర్పాటుకు రూ. 15 లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సింగూరు జలాశయంలో కేజ్ కల్చర్‌ను ప్రోత్స హించేందుకు యూనిట్లు కూడా మంజూరి చేయడం జరిగిందన్నారు. అందోల్ శాసన సభ్యులు బాబుమోహన్ మాట్లాడుతూ మత్స్య సంపదను పెంచి మత్స్య కారుల కుటుంబాలు బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ కమీషనర్ సువర్ణ జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ రాథోడ్ జిల్లా మత్స్యశాఖాధికారి సుజాత, జిల్లా పశుసవర్ధక శాఖాదికారి రామారావు మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింలు , తదితరులు పాల్గొన్నారు.

అర్జున్‌రెడ్డి సినిమాను తక్షణమే నిలిపివేయాలి: ఎఐవైఎఫ్

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: యువతులు, మహిళల ఆత్మగౌరవానికి భంగంకలిగించే సీన్లు ప్రదర్శిస్తున్న అర్జున్‌రెడ్డి సినిమాను తక్షణమే నిలిపివేయాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఎఐవైఎఫ్ హైదరాబాద్ నగరసమితి ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద అర్జున్‌రెడ్డి సినిమాదిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నదీమ్, ఎన్.శ్రీకాంత్‌లు మాట్లాడుతూ ఒకవైపు డ్రగ్స్, రమ్మీ, ఆన్‌లైన్ గేమ్స్ యువతపై చెడు ప్రభావాన్ని చూపుతుంటే వాటిని నిషేధిస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు ముద్దులు, రోమాన్స్‌తో కూడిన శృంగారం సన్నివేశాలతో కూడిన అర్జున్‌రెడ్డి సినిమాకుఎలా అనుమతించారని ఆయన ప్రశ్నించారు.

తుగ్లక్ పాలనను మరిపిస్తున్న కెసిఆర్

బిజెపి నాయకుడు ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: కెసిఆర్ ప్రభుత్వ పరిపాలన తుగ్లక్ పాలనను తలపిస్తుందని, ప్రతి మండలానికి రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని, తహిశీల్దార్లకే బాధ్యతలు అప్పగిస్తామని సిఎం మాట్లాడటం ప్రజలను మోసం చేయడానికి, మాయ చేయ డానికేనని బిజెపి భావిస్తుందని ఆపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్ర సేనారెడ్డి విమర్శించారు. ఇష్టానుసారంగా 31 జిల్లాలను ఏర్పాటుచేసి సరైన మౌలిక వసతులు కల్పించకుండా, అధికారులను నియమించకుండా, భవనాలను కేటాయించకుండా పరిపాలన అస్తవ్యస్తం చేశారని ఆయన మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటికి 21 జిల్లాల్లో జిల్లా రిజిస్ట్రార్లు లేరని, ఆదాయమిచ్చే రెవెన్యూ వ్యవస్థ పట్ల ఇలాంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటే మిగతా శాఖల పరిస్థితి అర్థం చేసుకోవచ్చున్నారు. కొత్తకొత్త పేర్లతో ప్రభుత్వం ప్రజలకు ఏమీచేయ్యాలో దాని గురించి ఆలో చించకుండా, మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన దాన్ని బహిర్గతం చేయకపోవడం, సాధాబైనామాల పేరుతో దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిశీలిచకుండా ఆటకెక్కించారని, భూ సమగ్ర సర్వే చేస్తామని చేయలేదని ఆయన దుయ్యబట్టారు. జీవో 39 ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారనీ, భూమి హక్కులను హరిస్తున్నారనీ గ్రామాల్లో భౌతికంగా రికార్డులను తనిఖీ చేయకుండా ఒకదగ్గర కూర్చుని ఏవిధంగా తయారు చేస్తారని ప్రశ్నించారు. గత మూడు రోజులుగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల కంప్యూటర్లలో సర్వీర్ అన్ అవైలబుల్ అనే మెసేజ్ చూపు తుందని, వీటి పరిస్థితి ఇలా ఉంటే, మండలాల్లో పరిస్థితి ఏలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వం భూములను సర్వే చేయడానికి రూ.255 కోట్లను తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిందని, గత ఏడాది రూ.85 కోట్లను విడుదల చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం భూముల సర్వేకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, నిధులను దారిమళ్లించిందన్నారు. సాయిల్ హెల్త్‌కార్డులకే కోసం కేంద్రం నిధులి చ్చిందని వాటివిషయంలో ప్రభుత్వం ఏంచేసిందో చెప్పాలని ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర సచివాలయానికి గత 600 రోజులుగా రాకుండా ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఇన్నిరోజలుగా సచి వాలయం ముఖం చూపెట్టని సిఎం కేసిఆర్ ఈదేశంలోనే మొదటివ్యక్తిగా గిన్నీస్‌బుక్ రికార్డులోకి ఎక్కుతారని ఆయన ఎద్దేవా చేశారు.

స్వయం ఉపాధి పథకాల అమలును వేగవంతం చేయాలి

అధికారులకు ప్రభుత్వ సలహాదారు రామ లక్ష్మణ్ ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల అమలు తీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పథకాల అమలును వేగవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారు (సంక్షేమం) ఎ.రామలక్ష్మణ్ సబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ శాఖల ద్వారా అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామలక్ష్మణ్ మ్లాడుతూ 2017-18 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఆమోదించిన కార్యాచరణ ప్రణాళికలను త్వరితగతిన జిల్లాలకు తెలియపరిచి లబ్దిదారుల ఎంపిక, సబ్సిడీల మంజూరు గురించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ఇప్పటికి 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ నిరుద్యోగుల నుండి ఆన్‌లైన్ ద్వారా సుమారు లక్షా 19 వేల దరఖాస్తులు స్వీకరించారని, ఇందుకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక గురించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసిట్లు వెల్లడించారు. మిగితా కార్పొరేషన్ అధికారులు కూడా వెంటనే ఈ విషయంలో చర్యలు చేపట్టాలని సూచించారు. బిటెక్ చదువుకొని న్యాక్‌లో శిక్షణ పొందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ప్రభుత్వశాఖలలో చేపట్టుతున్న భవన, రోడ్ల నిర్మాణంలో వారికి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా అమలు చేయుచున్న వివిధ శిక్షణా కోర్సులకు చదువుకున్న యువతీ యువకులను ఎంపికచేసి వాని నైపుణ్యతను పెంచుటకు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, డ్రైవింగ్, ప్లాస్టిక్ వర్క్స్, బ్యూటీ పార్లర్, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

భూమి కొనుగోలు పథకంకింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు 11,284 ఎకరాల భూమిని రూ.479 కోట్లతో కొనుగోలు చేసి 4,303 మంది భూమి లేని ఎస్సీలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. నాలుగు కార్పొరేషన్ల ద్వారా 2017-18 సంవత్సరంలో దాదాపు 2 వేల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ నిరుద్యోగ యువకులకు ట్యాక్సీకార్లు కొనిచ్చే పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉబెర్ సహకారంతో పథకంఅమలు చేయుటకు చర్యలుతీసుకుంటున్నట్లు వెల్లడించారు. పైనాలుగు శాఖలు నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల పనితీరును రామలక్ష్మణ్ సమీక్షించారు. ఈ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన 521 రెసిడెన్షియల్ స్కూల్స్‌లలో దాదాపు లక్ష మంది బాలబాలికలకు విద్యనందిస్తున్నట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తోందన్నారు. సమీక్షా సమావేశంలో ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఎండి లచ్చిరాం బుక్య, లియాఖత్, ఎస్ఎమ్ బారి (మైనారిటీ కార్పొరేషన్), విక్టర్ (క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్), కె.శంకర్‌రావు (ఎస్టి కార్పొరేషన్)లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాదు కదా..ఒక్క వార్డుమెంబర్ కూడా కాంగ్రెస్‌లో చేరడు: టీఆర్ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఎమ్మెల్యేలు కాదు కదా..రాష్ట్రంలోని ఏగ్రామంలోనైనా ఒక్క వార్డు మెంబర్ కూడా కాంగ్రెస్‌లో చేరడని..వట్టిమాటలే భట్టి' పగటికలలు కంటున్నాదని, 20 ఏళ్ల వరకు టిఆర్ఎస్‌దే అధికారమని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరడానికి సిద్దంగా ఉన్నారనీ భట్టి విక్రమార్క రాత్రినిద్రలో రంగుల కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ఉద్యమ పార్టని, ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమాన్ని కూడా ఉద్యమంలాగే ముందుకు తీసుకెళ్లుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులను కొందరిని కోవర్టు ఆపరేషన్ కోసమే టిఆర్ఎస్‌లోకి పంపామని భట్టి చేసిన వ్యాఖ్యలపై భానుప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భట్టికి ఉద్యమకాలంలో రేణుకాచౌదరి వంటి తెలంగాణ వ్యతిరేకులకు, సీమాంధ్ర నాయకులకు కోవర్టుగా పనిచేసిన అనుభవం ఉందని, కాబట్టే ఇలాంటి కోవర్టు ఆలోచనలు వస్తున్నాయనీ ఆయన దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి పోతుందని, ఇప్పుడున్న సీట్లు కూడా రావని వారి పార్టీకే చెందిన ఒక ఎమ్మెల్యే, గతంలో ఎంపీగా పనిచేసి ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న నేత బహిరంగంగానే చెప్పుతున్న విషయాన్ని భట్టి గుర్తు పెట్టుకోవాలన్నారు. గతంలో గ్రామాల్లో ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధిపొందడం కాంగ్రెస్‌కు అలవాటైన విద్య అని, కానీ ప్రజలను ప్రధానంగా రైతాంగాన్ని సమన్వయం చేసి పల్లెపల్లెలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తే ఏగ్రామంలోనూ అడుగు కూడా పెట్టలేకపోవడమేకాక అడ్రస్ గల్లంతవుతుందనే బెంగతోనే కాంగ్రెస్ నాయకులు రైతు సమాఖ్య ఏర్పాటుపై అక్కసు వెళ్లకక్కుతున్నారనీ ఆయన మండిపడ్డారు.

మెదక్‌లో మిషన్ భగీరథ పనులను పరిశీలించిన మధ్యప్రదేశ్ బృందం

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ప్రజలందరికి రక్షిత మంచినీటిని అందించడంలో కలిగే ప్రయోజనాలను వెలకట్టలేనివని మధ్యప్రదేశ్ తాగునీటి శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ ఏకె. శ్రీవాత్సవ అన్నారు. మూడు రోజుల పర్యటనలో ఉన్న మధ్యప్రదేశ్ బృందం బుధవారం మెదక్-సింగూర్ సెగ్మెంట్‌లలో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. ఒక ప్రభుత్వ పథకం పనులు ఇంత వేగంగా పూర్తవ్వడం ఇదే తొలిసారని వారు అభిప్రాయపడ్డారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో అవుతున్న పనులను మధ్యప్రదేశ్ బృందం పరిశీలించింది. మెదక్ జిల్లా పెద్దారెడ్డిపేట వద్ద జరుగుతున్న ఇంటెక్‌వెల్స్, హెడ్‌వర్క్స్ పనులను మధ్యప్రదేశ్ అధికారుల బృందం పరిశీలించింది. అత్యంత నాణ్యతతో పనులు జరుగుతున్నాయని వారు ప్రశంసించారు. అనుకున్న సమయానికంటే ముందే పనులు పూర్తవ్వడం అంత సులభం కాదని, కానీ తెలంగాణ ఆరడబ్ల్యుఎస్ఎస్ అధికారులు దీన్ని చేసి చూపిస్తున్నారన్నారు. ఆ తరువాత సంగారెడ్డి జిల్లా బుస్సారెడ్డిపేట వద్ద జరుగుతున్న పనులను ఇంటెక్‌వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి రక్షిత మంచినీటిని అందించాలన్న తెలంగాణ సిఎం ఆశయం గొప్పదన్నారు.

రసాయనాలతో 'బ్యూటీ' వస్తుందా!

హెయిర్‌కట్, మానిక్యూర్, పెడిక్యూర్, వ్యాక్సింగ్ దేనికోసమైనా పార్లర్‌కు వెళ్తున్నారా? అయితే జాగ్రత్త. గ్రూమింగ్ కోసం వాడే కెమికల్స్, యాంటీ ఏజింగ్ కోసం తీసుకునే ఇంజక్షన్స్, లేజర్ ట్రీట్‌మెంట్స్, దీర్ఘకాలిక వ్యాధులకు దారితీయవచ్చంటున్నారు నిపుణులు. సెలూన్‌కు వెళ్లినప్పుడు, వెళ్ళే ముందూ, ఆ తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



హెయిర్ వాష్: హెయిర్ కట్‌కోసం వెళ్ళినప్పుడు హెయిర్ వాష్ చేసి కట్ చేయడం సాధారణం. ఆ సమయంలో హెయిర్‌డ్రస్సర్‌కు తల ఇచ్చేసి పనయి పోయిందని రిలాక్స్ అవ్వొద్దు. ఈ సమయంలో మీ నెక్ కేర్ తప్పనిసరి. వాష్ బేసిన్, చైర్‌ల ఫిట్టింగ్ సరిగా లేక మీకు మెడనొప్పులు రావడం ఖాయం. అందుకే ఆ సమయంలో మీ మెడకు సపోర్ట్‌గా టవల్‌కానీ, ప్యాడ్‌కానీ ఉంచాలి.

వ్యాక్సింగ్: అన్‌వాంటెడ్ హెయిర్‌ను రిమూవ్ చేయడం కోసం వ్యాక్సింగ్ చేస్తారు. ఈ వ్యాక్సింగ్ వల్ల వెంట్రుకలతో పాటు చర్మాన్ని రక్షించే ఓ పొర కూడా తొలగిపోతుంది. అంతేకాదు ఒకరికి ఉపయోగించిన క్లాత్‌నే మరొకరికి ఉపయోగిం చడం వల్ల స్కిన్ ఇన్ఫెక్షన్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. మీరు వ్యాక్సింగ్ కనుక చేయించుకోవాలంటే క్లాత్స్‌కు బదులు స్ట్రిప్స్‌ను వాడమని అడగాలి. అంతేకాదు ఫ్రెష్ స్ట్రిప్స్‌ను వాడమని చెప్పాలి.

పెడిక్యూర్: ఫిష్ పెడిక్యూర్ ఇప్పుడు ఫ్యాషన్ అయిపో యింది. కానీ దీనివల్ల ప్రమాదముందంటున్నారు వైద్యనిపుణులు. హెపటైటిస్, హెచ్ఐవీ, రక్తం నుంచి వ్యాపించే రకరకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. నిల్వ ఉంచిన నీళ్ళ, చేపలతో ఇవి ఎక్కువగా వ్యాపించే అవకాశముందని అంటు న్నారు. లింక్ ఉన్న ఫిష్ ట్యాంక్‌లను వాడొద్దని నిర్వాహకులకు చెప్పండి. ఎపుడూ తాజా నీటిని, బ్యాక్టీరియా లేకుండా ఉన్న నీళ్ళట్యాంకులనే ఉపయోగించమని చెప్పండి. పెడిక్యూర్ కోసం ఉపయోగించే టబ్స్‌లో ఎక్కువగా నీరు నిల్వ ఉంటుంది. దీంతో ఎక్కువ ఫంగస్, ఇతర ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి బాగా శుభ్రపరిచిన టబ్‌ను మాత్రమే ఉపయోగించమని చెప్పాలి.

మానిక్యూర్: మీరు పార్లర్స్‌లో మానిక్యూర్ చేయించే టప్పుడు గోళ్ళను పూర్తిగా కత్తిరించేస్తారు. వీటితో పాటుగా పక్కనే ఉన్న క్యూటికల్స్ కట్ అవుతాయి. కట్ అయిన క్యూటికల్స్‌తో ఇన్‌ఫెక్షన్స్ సులువుగా వచ్చే అవకాశం ఉంది. గోళ్ల కత్తిరించే సమయంలో వేడినీటిలో ముంచి తీసిన వస్తువులనే వాడమని చెప్పాలి. క్యూటికల్స్ తెగిపోకుండా జాగ్రత్తపడాలి.

బొటక్స్ ట్రీట్‌మెంట్: ముఖంపై ముడతలు ఎక్కువగా ఉంటే నివారణకోసం, యాంటీఏజింగ్ ట్రీట్‌మెంట్‌కోసం బ్యూటీసెలూన్‌కు వెళ్తే జాగ్రత్తగా ఉండండి. తాత్కాలికమైన ఉపశమనం కోసం చికిత్స తీసుకో వచ్చు. కానీ అవి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తు న్నాయి. బొటక్స్ ట్రీట్‌మెంట్‌తో కండరాల బలహీనత, మెదడు, వెన్నెముకను దెబ్బతీసే మల్టిపుల్ స్కెరోసిస్, పక్షవాతం, రక్తస్రావం వంటి వ్యాధులకు దారితీస్తున్నాయి. దీనిని నివారించాలంటే సెలూన్‌కు వెళ్లే కంటే ముందే మీరు డాక్టర్‌ని కలవాలి. దీనివల్ల మీ స్కిన్ టైప్ తెలుసుకుని ఏరకమైన ఉత్పత్తులు వాడితో బాగుంటుందో ముందే డాక్టర్ వివరిస్తారు.

పిగ్మెంటేషన్, హెయిర్ రిమూవల్

ఈకాలంలో అందరినీ వేధిస్తున్న సమస్య పిగ్మెంటేషన్, అన్‌వాంటెడ్ హెయిర్, పిగ్మెంటేషన్ కోసం చేసే ట్రీట్‌మెంట్స్ హైపో పిగ్మెంటేషన్, హైపర్ పిగ్మెంటేషన్ ఏదైనా మీ స్కిన్‌కు సరిపడని చికిత్స అయితే అది స్కిన్‌క్యాన్సర్‌కు దారితీస్తుంది. చర్మం పూర్తిగా కమిలిపోయే అవకాశం ఉంది. ట్రీట్‌మెంట్‌కు ముందు, తరువాత పాటించాల్సిన నియమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకోండి.

హెయిర్ కలరింగ్

హెయిర్ కలరింగ్ వల్ల జుట్టుకళ కోల్పోవడమే కాదు, పూర్తిగా రాలిపోయి బట్టతలకు దారితీయ వచ్చు. అందువల్ల హెయిర్ కలరింగ్‌కోసం ఆర్గానిక్ కలర్స్‌ని అమోనియా లేని రంగులను మాత్రమే వాడమని చెప్పండి. మీ హెయిర్ కలర్‌ను కాపాడే షాంపూస్ కండీషనర్స్‌ను మాత్రమే వాడమని హెయిర్‌డ్రెస్సర్‌కు చెప్పాలి. దీనివల్ల జుట్టురాలిపోవడం తగ్గడమే కాదు ఆరోగ్యంగా కూడా ఉంటుంది. ❒



బరువు తగ్గాలంటే...

పరుగుతో ఆరోగ్యంగా ఉండటమే కాదు శరీరాకృతిని కావాల్సిన తీరుగా మార్చుకోవచ్చు. తొడల దగ్గర, పిరుదుల్లో, పొట్ట చుట్టూ... అదనంగా చేరిన కొవ్వుని తగ్గించుకోవడానికి వలయాకారంలో ఉండే ట్రాక్‌లో రోజూ 40నిమిషాల్లో 4.కి.మీ. పరిగెత్తాలట. ఇలా పరిగెత్తేటపుడు మధ్యమధ్యలో పరుగు వేగంలో ఎలాంటి మార్పులు అవసరమంటే... మొదట వార్మప్ కోసం నాలుగు రౌండ్ల పాటు (రౌండు 400మీటర్లుగా తీసుకోవాలి). మామూలుగా నడవాలి. తర్వాత ఒక రౌండు వేగం పెంచి నడ వాలి. తర్వాత రెండు రౌండ్లు నడకలాంటి పరుగుతో వెళ్ళాలి. ఒక రౌండు వేగవంతమైన నడక, రెండు రౌండ్లు నడకలాంటి పరుగు...ఇలా మరోసారి చేయాలి. తర్వాత ఒక రౌండు వేగం పెంచి నడిచి ఒక రౌండు కాస్త తక్కువ వేగంతో నడవాలి. చివరగా రెండు రౌండ్లు సాధారణమైన నడకతో వ్యాయామం ముగించాలి. ఎక్కువ దూరం పూర్తిచేయాలన్న కోరికతో ఏ దశలోనూ వేగంగా పరిగెత్తకుండా జాగ్రత్తపడాలి. ❒

దంత సంరక్షణ

▮ ఎలాంటి పంటినొప్పి వచ్చినా మొదట డెంటిస్ట్‌ను కలవాలి. చిగుళ్లలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే యాంటీ బయాటిక్స్‌తో చికిత్స చేస్తారు. ఒక్కోసారి ఇన్ఫెక్షన్ చాలా తీవ్రమైతే పంటిని రక్షించేందుకు రూట్‌కెనాల్ చికిత్స కూడా చేయవచ్చు

▮ దంత సంరక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. ప్రతిరోజూ రెండుసార్లు పళ్ళు తోముకోండి.

▮ మీ డెంటిస్ట్‌ను కలిసి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోండి. మీరు బ్రష్ చేసుకునేందుకు మృదువైన బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌నే వాడండి.

▮ దంత సంరక్షణను అందించే మంచి టూత్‌పేస్ట్‌ను ఎంచుకోండి. పైన చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటి నుంచి కింద మళ్లీ చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటు వరకు నిలువుగా బ్రష్ చేసుకోండి.

▮ బ్రష్ చేసుకునే సమయంలో చాలా మృదువుగా బ్రష్ చేసుకోండి. రఫ్‌గా బ్రష్ చేసుకుంటే అది మీ చిగుళ్లకు హాని చేకూర్చవచ్చు. అలాంటప్పుడు అవి త్వరగా వ్యాధుల బారినపడే అవకాశం ఉంటుంది.

▮ మీ పంటికి బయటివైపే కాదు...లోపలివైపునా బ్రష్ చేసుకోవాలి. నమిలే ప్రదేశాల్లో పంటిపైన వెడల్పుగా ఉంటే ప్రాంతంలోనూ బ్రష్ చేసుకోవాలి.

▮ లోపలివైపున బ్రష్ చేసుకోడానికి బ్రష్‌ను నిలువుగా పట్టుకొని పైకీ, కిందికీ మృదువుగా కదలించండి. కనీసం రెండు నిమిషాల పాటు బ్రష్ చేసుకోవాలి.

▮ పళ్ల వెనుకభాగాన్ని నెమ్మదిగా బ్రష్ చేయండి.

▮ బ్రష్‌ను ఉపయోగించే ముందు ఉప్పునీటిలో కొంచెం నానబెట్టండి. ముఖం కడుక్కోవటానికి వేడినీరును వాడండి.

▮ నాలుకపై నున్న బ్యాక్టీరియాను తొలగించుకోడానికి కనీసం 30 సెకన్లపాటు స్క్రబ్ చేయండి.

▮ బ్రషింగ్ తర్వాత టూత్‌బ్రష్‌ను మృదువుగా రుద్దండి.

▮ చేత్తో చిగుళ్లపై మృదువుగా మసాజ్ చేసినట్లు రుద్దితే దంతాల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

▮ ప్రతిమూడు నెలలకు ఓమారు బ్రష్‌ను మార్చేయండి. లేదా బ్రిజిల్స్ వంగినట్లు, దెబ్బతిన్నట్లు కనిపించినా బ్రష్‌ను వెంటనే మార్చండి.

▮ ప్రతిరోజూ పడుకోబోయే ముందు మౌత్‌వాష్ చేసుకోవాలి. పండ్లను శుభ్రంగా తోమాలి. ❒



పిల్లలే మీకు ముద్దు.. వేరే ఆలోచన వద్దు

వ్యధ

నేను అనుబంధాలకు బందీని. పాతికేళ్లకే వృద్ధాప్యం ఆవహించింది. తియ్యటి కలలు కనాల్సిన వయస్సులో కునుకు తీయడమే గగణమైపోతున్నది. శీలం లేని భర్తను వదిలించుకోలేను, చచ్చిబిడ్డల్ని అనాధలుగా మిగల్చలేను. కళ్లు మూస్తే పీడకలలు, నిద్రలేస్తే సమస్యలు కల్లోల పరుస్తున్నాయి. భయం, ఆందోళన, కుంగుబాటు (డిప్రెషన్)తో సతమతమవుతున్నాను. నా సమస్యలకు పరిష్కారమార్గాలు తెలియక పరితపిస్తున్నాను. మాది సాంప్రదాయ కుటుంబం. మా తల్లిదండ్రులకు ఇద్దరు ఆడపిల్లలం. మా చిన్నతనంలోనే నాన్న తీవ్రస్థాయి అనారోగ్యానికి గురయ్యారు. తను బ్రతికి వుండగానే మమ్మల్ని ఓ అయ్యచేతిలో పెట్టాలనుకున్నాడు. పదిహేడేళ్ల ప్రాయంలో అక్కకు, పద్నాలుగేళ్ల వయసులో నాకు పెళ్లి చేశారు. ఇద్దరినీ సమీప బంధువులకే ఇచ్చారు. నా పెళ్లయిన రెండేళ్లకే నాన్న కన్నుమూసారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగి కావడంతో, తన ఉద్యోగం అమ్మకిచ్చారు. ఉద్యోగపు ఆసరాతో అమ్మ మాకు ఏలోటు లేకుండా చూసుకుంటున్నది. అయితే మా ఇద్దరి భర్తలు పశుప్రాయులు. మా బావ వ్యసనపరుడు. ఆయనకు అప్పులు చేయడం, జల్సాగా తిరగడం వెన్నుతో పెట్టిన విద్య. ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ, భార్యను వేపుకుతింటూ, సిగ్గు, శరం వదిలేసి జీవిస్తున్నాడు. పెళ్లయిన కొత్తలో కొన్నాళ్లు అక్క బాధపడేది. తరువాత గుండె నిబ్బరం సాధించి, ధైర్యంగా జీవించడం అలవర్చుకున్నది. నేను మాత్రం గుండె గాయాన్ని మాన్పలేక, మనసు మార్చుకోలేక సతమతమవుతున్నాను. నా భర్త శీలభ్రష్టుడు, శాడిస్టు కూడా. అతనికి అమ్మాయిలతో తిరగడం హాబీ. భార్యను వేధించడం సరదా. నా పెళ్లయిన ఏడాదికే అతని నిజజీవితం పూర్తిగా అవగతమైపోయింది. నేను ఇంట్లో లేని సమయంలో తన తమ్ముని భార్యను ఇంటికి తెచ్చుకునేవాడు. ఓరోజు త్వరగా నేను ఇంటికి రావడంతో వారి రంకు బయటపడింది. పడకగదిలో సరసాలాడుతూ నా కంటపడ్డారు. తట్టుకోలేక మా అత్త, మామ, మరిది, ఇతర బంధువులకు చెప్పి, న్యాయం చేయమని కోరాను. రంకు నేర్చిన వాడు బొంకు నేర్వరా అన్నట్టు ఇద్దరు కలిసి అబద్దాలు చెప్పి నన్నే పిచ్చిదాన్ని చేశారు. అందరు కలిసి నాకు అనుమానపు జబ్బును అంటగట్టారు. అప్పటి నుంచి నా భర్త నన్ను మరింత వేధించడం ప్రారంభించాడు. పడకగదిలో పడుకుని మరదల్ని లేదా మరో ప్రియురాలిని కలరించేవాడు. నాముందే వారి అందాలను సాంగత్యపు మధురిమలను పొగిడేవాడు. ఈ గొడవల మధ్యనే ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం తెచ్చుకున్నాను. అయితే రానురాను కుంగుబాటుకు గురయ్యాను. సైకియాట్రిస్టును సంప్రదించి మందులు వాడుతున్నాను. దీనివల్ల బాగా బరువు పెరిగి 90 కిలోలు అయ్యాను. రాత్రులు నిద్రపట్టడం లేదు. భయంకరమైన పీడకలలు కలవరాన్ని సృష్టిస్తున్నాయి. భర్త ప్రేమానురాగాలు పూర్తిగా దూరమయ్యాయి. కొన్నాళ్లు భర్తను విడిచి అమ్మతోనే ఉన్నాను. బంధువులందరు నాపై ఒత్తిడి తెచ్చి మళ్లీ భర్త బందీఖానాలోకి నెట్టేశారు. ఎన్ని మందులు తిన్నా మనసు కుదుటపడటం లేదు. ప్రతి నిత్యం ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తుంది. అయితే బిడ్డల్ని అనాధల్ని చేయలేక ఆ ప్రయత్నాన్ని విరమిస్తున్నాను. అలాగే విడాకులు తీసుకుంటే పిల్లలు తండ్రిలేని వారవుతారని భయపడుతున్నాను. ఈ నేపథ్యంలో నాకో మార్గం చూపండి.

- కవిత, తెనాలి



అమ్మా! మీ వ్యధ నాకర్థమయ్యింది. మీ బాల్యం ఇక తిరిగిరాదు. కలలుకనే కన్నె వయసును తిరిగి ఇవ్వలేం. అయితే మీ సమస్యలన్నిటికి పరిష్కారాలున్నాయి. ముందు మీ నుంచే ప్రారంభిద్దాం. మీరు మీ భర్త వ్యవహార శైలిని చూసి తట్టుకోలేకపోతున్నారు. దీనివల్ల మీలో మానసిక ఒత్తిడి పెరిగి, భయం, ఆందోళనలకు గురవుతున్నారు. దీని పర్యవసానంగా కుంగుబాటు ఆవహించింది. ఆకలి వేయకపోవడం, నిద్ర పట్టకపోవడం, పీడకలలు, నిరాశ, నిస్పృహ, ఆత్మహత్యా భావన లాంటి వన్నీ కుంగుబాటు లక్షణాలే. శరీరంలో తలెత్తే రసాయనాల అసమతుల్యతే కుంగుబాటుకు మూలకారణం. అలాగే మీ ఆలోచనాధోరణులు, సెంటిమెంట్లు, స్వభావం లాంటి అంశాలు మూలాలుగా మారుతాయి. ఈ వాస్తవాన్ని గ్రహించి ఈ సమస్య నుంచి బయటపడటానికి ప్రయత్నించండి. క్రమం తప్పకుండా మందులు వాడటం, వ్యాయామాలు, యోగా, నడక లాంటివి చేయడం ద్వారా డిప్రెషన్ నుంచి బయటపడవచ్చు. నిత్యం ధ్యానసాధన చేయడం వల్ల కూడా మంచి ప్రయోజనం ఉంటుంది. అలాగే మీ ఆలోచనా ధోరణి, ద ృక్పథం మార్చుకునే ప్రయత్నం చేయండి. మీ భర్త తప్పుల్ని క్షమించి దగ్గరవడానికి వున్న మార్గాలను అన్వేషించండి. మీ భర్త దారి తప్పడానికి గల కారణాలు, అతన్ని మార్చడానికి వున్న మార్గాలను పరిశీలించండి. మీ భర్త అమ్మాయిల వెంట తిరగడం ప్రవర్తనా లోపం, లేదా హార్మోన్ల ఉద్దీపణ వల్ల కావచ్చు అని గుర్తించండి. అనుభవజ్ఞులైన సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టు ద్వారా మీవారి ప్రవర్తనలో మార్పు తీసుకురావచ్చు. వివేక కల్పన చికిత్స, హార్మోన్ల సమతుల్య చికిత్సల ద్వారా అతన్ని మార్చుకోవచ్చు. అలాగే 90 కిలోల బరువున్న మీరు మీ ఎత్తుకు తగిన బరువు వచ్చే వరకు వ్యాయామాలు, ఇతర పద్ధతులు పాటించండి. ఒకవేళ ఎన్ని చేసినా మీ భర్త మార్పు రాకుంటే, మీ మనసును మార్చుకోండి. ఎదుటివారిలో మార్పు కోరుకోవడం కంటే మనం మారడం సులభం అన్న విషయం నమ్మండి. అతన్ని పట్టించుకోవడం మాని పిల్లల పెంపకం, వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టండి. ఇంకా అవకాశముంటే మీ విద్యార్హతలు పెంచుకోవడం, మెరుగైన ఉద్యోగంలోకి వెళ్లడం లాంటి ప్రయత్నాలు చేయండి. మీ జీవితం, మీ పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేసుకునేందుకు కృషి చేయండి. మీరు, మీ పిల్లలు, కుటుంబం గాడిలో పడేకొద్ది మీభర్తలోను మార్పు వచ్చే అవకాశాలున్నాయి. యే చికిత్సకూ తగ్గని సమస్యలు, గాయాలను మాన్పగలిగే శక్తి కాలానికి వుంటుంది. కాబట్టి కుంగు బాటును వీడి, భర్తను మార్చుకుని, పిల్లల్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా భావించండి. మీ సమస్యలన్ని తప్పకుండా తీరిపోతాయి.

- డాక్టర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి,
సైకాలజిస్ట్

తినుటకు ముందు

ఆధ్యాత్మికం

మనం దేనినైనా సాయిబాబాకు సమర్పించిన ఎడల అది నైవేద్యంగా అవుతుంది. సాయి దానిని స్వీకరించగా మిగిలినది ప్రసాదమవుతుంది. భగవానుని ప్రసాదం ఇతర పదార్థాల కంటే పవిత్రతను, శక్తిని కలిగి ఉంటాయి. కనుక మామూలు పదార్థం తినే కంటే సాయినాధునకు అర్పించి, మిగిలిన దానిని ప్రసాదాన్ని స్వీకరించడం వలన కలిగే లాభాలు ఎన్నో ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే సాయి ప్రసాదాన్ని తినడం పాపహరణము, పుణ్యాదాయకము కూడా. ఇదే విషయాన్ని భగవద్గీత, ఉపనిషత్తులు, పురాణాదులు చెప్పటమే కాదు, వివిధ మతాలలో ఈ నివేదన సాంప్రదాయాన్ని గమనించ వచ్చును. 'నీవు ఏదైనా తినుటకు ముందు నాకు అర్పించు చున్నావా?' అని సాయిబాబా హేమాడ్‌పంత్‌ను అడుగుతాడు. జాగ్రత్తగా పరిశీలిస్తే, మరో అంశం కూడా కనిపిస్తుంది. సాయి తన కోసం ప్రత్యేకంగా తయారు చేసిగాని, పత్రం, పుష్పం, ఫలం, తోయం ఏదో ఒకటి నిత్యపూజలో భాగంగా నివేదింపుమని అడగలేదు. సాయిబాబా మనలను అడిగింది మనం ఎటూ తినబోయే పదార్థాలనే తనకు సమర్పింపుమని తెలిపారు సాయి. అంతే ఈ సందర్భంగా సాయి భక్తులైన స్వామికేశవయ్యజీ తనకు జరిగిన అనుభవాన్ని ఇలా తెలిపారు.

'ఒకరోజు మా ఇంట్లో మడిలేకుండా ఓళిగలు తయారు చేసి, శ్రీసాయి నాధునకు సమర్పించకుండా (నివేదింపకుండా) మేమందరము భుజించితిమి. ఆ రాత్రి సాయిబాబా నాకు స్వప్నంలో కనిపించి, 'నాకు పెట్టకుండా మీరందరూ భుజించారు' అని జ్ఞాపకం చేశారు. మహాపరాధమును చేసితిమని, తప్పును మన్నించవలయునని సాయిబాబాను ప్రార్థించాను'. ఇక్కడ సాయిబాబా తనకు ప్రత్యేకంగా ఒక విధానంలో ఉదాహరణగా పూజ చేసిన తరువాత తనకు సమర్పింపవలయును అని చెప్పలేదు. సాయికి పూజాతంతో పనిలేదు. ఆ పదార్థము, తినబోయే ముందు సమర్పణ చేసిన చాలును. ఇంకను ఆ పదార్థము స్వయంగా మడితో చేసితివా, లేదా బయట నుండి కొని వచ్చి సమర్పించుచుంటివా అని సాయి అడగలేదు. అది కేవలం తినబడు పదార్థమైన చాలును, తినుటకు ముందు నివేదించిన చాలును. ఈ విషయాన్నే సాయి సచ్చరితలో హేమాడ్‌పంత్ తనకు జరిగిన సంఘటనలో చెప్పారు. బజారులో కొనిన శనగలను తినుటకు ముందు నాకు ఏల సమర్పింపలేదని హేమాడ్‌పంత్‌ను సాయి అడిగారు. ఉన్నచోట నుండి కదలక, తినబోవు పదార్థాము సాయికి అర్పిద్దామా!

- ఎం.పి.సాయినాధ్

ఈతకొలనులో ఇలా!

ఏరోబిక్ ఎక్సర్‌సైజెస్‌లో ఈత ఒక మంచి వ్యాయామం. కొద్దిపాటి జాగ్రత్తలతో స్విమ్మింగ్ చేస్తే ఫిట్‌నెస్ పెంచుకోడానికి, శరీరంలో కొవ్వు పాళ్ల తగ్గించుకోవడానికి ఈత చాలా బాగా ఉపయోగపడుతుంది. అయితే ఈత కొలనులో దిగినప్పుడు అలర్జీ రావడం చాలామందిలో చాలా సాధారణంగా కనిపించే అంశమే.

ఇందుకు చాలా అంశాలు దోహదం చేసినా, అన్నింటికంటే ముఖ్యమైనది ఈతకొలనులో కలిసే క్లోరిన్. దీన్ని క్రిమిసంహారిణిగా వాడుతుంటారు. ఇది కొందరి చర్మంపై దుష్ప్రభావం చూపేందుకు అవకాశం ఉంది. ఫలితంగా కొందరిలో వీటివల్ల బ్రాంకైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ ఇబ్బందులు సైతం తలెత్తే అవకాశం ఉంది. ఇక కొందరిలో సూర్యరశ్మి నేరుగా తగిలేలా ఈదడం వల్ల సూర్యకిరణాల్లోని అల్ట్రావయొలెట్ తరంగాల కారణంగా చర్మంపై దద్దుర్లు రావచ్చు. ఇంకా...మీరు చెప్పినట్లుగానే మరికొంతమందిలో ఈత వల్ల సైనసైటిస్, తలనొప్పి, వంటి సమస్యలు రావచ్చు. అందుకే స్విమ్మింగ్ చేసేప్పుడు ఈ కింద పేర్కొన్న కొన్ని జాగ్రత్తలు తీసుకోండి అవి...



◆ స్విమ్మింగ్ పూల్‌లోకి దిగడానికి ముందు, స్విమ్మింగ్ పూర్తయ్యాక శుభ్రంగా తలస్నానం చేయండి.

◆ తలకు క్యాప్ పెట్టుకోవడం, చెవుల్లోకి నీళ్ల పోకుండా ఇయర్‌ప్లగ్స్ పెట్టుకోవడం తప్పనిసరి.

◆ ఈతకొలను నీటిలో క్లోరిన్ కలిపే సమయంలో సరైన పాళ్లలో నిర్ణీత మోతాదులో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

◆ నేరుగా సూర్యకాంతి తగలకుండా ఈదాలి.

◆ ఈతను ఒక వ్యాయామంగా కొనసాగిస్తూ దానితోపాటు పుష్టికరమైన ఆహారం తీసుకుంటూ, మంచి పరిశుభ్రత (పర్సనల్ హైజీన్) కూడా పాటిస్తే మంచి ఫిట్‌నెస్ కూడా సాధ్యమవుతుంది. ❒

వార్తాఫలం

మేషం: సంతాన విషయ చర్చలు, సమస్యలకు అవకాశం. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. అధిక ధనవ్యయం చేస్తారు. శుభకార్యాలకు సంబంధించిన నిర్ణయాలను అమలుపరుస్తారు. వాహనయోగ సూచన.

వృషభం: దాంపత్య సుఖం, బంధుమిత్ర సందర్శనం చేస్తారు. విద్యా, వైద్య రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీ శక్తిసామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. ఓర్పు కలిగి ఉంటారు.

మిథునం: మానసిక బాధలు, సుఖహానికి అవకాశం. ఫాస్ట్‌ఫుడ్స్ ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటాయి. నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. కొనుగోళ్లు చేస్తారు.

కర్కాటకం: అధికార సందర్శనాలు చేస్తారు. భూమి గృహసంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. న్యాయపరమైన అంశాలపై నిష్ణాతులతో కలిసి సంప్రదింపులు సాగిస్తారు.

సింహం: గౌరవ మర్యాదలు, ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. రహస్య వ్యూహాలను అమలుపరుస్తారు. వ్యాపారదక్షతను కనబరుస్తారు. మనో ప్రశాంతతను కలిగి ఉంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

కన్య: రుణయోగం, సమస్యలకు అవకాశం. చంచలత్వంతో ఉంటారు. ఖర్చులు అధికంగా ఉంటాయి. మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు వాహనయోగం.

తుల: శారీరక శ్రమకు అవకాశం. భార్యాపుత్ర విరోధాలకు అవకాశం. ప్రకటనలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

వృశ్చికం: ఉద్యోగులకు ధనలాభాలను పొందుతారు. ఆరోగ్యం. రాయబారాలను సాగిస్తారు. మీ పైనున్న గుడ్‌విల్‌ను రుజువు చేసుకోగలుగుతారు. అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు.

ధనుస్సు: కుటుంబ సౌఖ్యం, ప్రమోషన్స్‌కు అవకాశం. సంతానాన్ని క్రమశిక్షణాయుతమైన బాటలో నడిపించడానికి ప్రయత్నాలు సాగిస్తారు. ప్రయోజనం ఆశించి మీరు చేసే అన్ని పనులలోను లబ్ది కలుగుతుంది.

మకరం: గృహ, భూ వసతుల ఏర్పాటు, వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. చిన్నపాటి విందు కార్యక్రమాలలో పాల్గొంటారు. కఠినమైన పనులను నిర్వహించగలుగుతారు.

కుంభం: దూరప్రయాణాలు చేస్తారు. వృత్తిరీత్యా ధనలాభాలను పొందుతారు. ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు. వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం.

మీనం: మానసిక చంచలత్వం, గొప్పవారిని దర్శిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న పనిదొంగలను కట్టుదిట్టంగా దైవదర్శనం చేసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్ ప్రారంభం



డిక్టేటర్ వంటి డీసెంట్ హిట్ తర్వాత డైరెక్టర్ శ్రీవాస్ యంగ్ అండ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా ఓ డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ సరసన సెన్సేషనల్ బ్యూటీ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. రామెజీ ఫిలిమ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో ఒక షెడ్యూల్ మరియు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర బృందం త్వరలో పొల్లాచ్చి వెళ్లనుంది. అక్కడ ఒక పల్లెటూరి సెట్‌లో కొన్ని ఇంపార్టెంట్ సన్నివేశాలను చిత్రించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ బలమైన కథ-కథనాలతో టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో మా బ్యానర్‌లో ప్రొడక్షన్ నం.గా శ్రీవాస్- బెల్లంకొండ శ్రీనివాస్‌ల కాంబినేషన్ మూవీ రూపొందుతోంది. ఇప్పటికీ రెండు షెడ్యూల్స్ అయ్యాయి. నెక్స్ట్ పొల్లాచ్చిలో 156 రోజులు భారీ షెడ్యూల్ జరగనుంది అందుకోసం విండ్ టర్బైన్స్‌తో కలిపి ఓ భారీ సెట్‌ను రూపొందించాం. పీటర్ హెయిన్స్ నేతృత్వంలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ప్లాన్‌చేశాం. శ్రీవాస్ చాలా సమయం వెచ్చించి ఈ స్క్రిప్ట్‌ను సిద్ధంచేశారు. తెలుగులో ఇది చాలా డిఫరెంట్ మూవీగా నిలిచిపోతుంది అన్నారు. బెల ంకొండ శ్రీనివాస్, పూజా హెగ్డే, జగపతిబాబు, శరత్ కుమార్, మీనా, వెన్నెల కిషోర్, రవికిషన్, అశుతోష్ రాణా, మధు గురుస్వామి, లావణ్య జయప్రకాష్, పవిత్ర లోకేష్, బ్రహ్మాజీ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ: ఎ.ఎస్.ప్రకాష్, కూర్పు: కోటరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ: ఆర్థర్ ఎ.విల్సన్, మాటలు: సాయిమాధవ్ బుర్రా, యాక్షన్: పీటర్ హైన్స్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాణం: అభిషేక్ పిక్చర్స్, నిర్మాత: అభిషేక్ నామా, రచన-దర్శకత్వం: శ్రీవాస్.



ఇన్‌స్టాగ్రామ్ లుక్
-కాజల్ అగర్వాల్

స్పైడర్ సాంగ్ షూటింగ్

మహేష్‌బాబు స్పైడర్ సాంగ్ షూటింగ్ రొమేనియాలో జరుగుతుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న సినిమా యూనిట్, మిగిలిన ఒక్కసాంగ్ షూటింగ్ ఫాస్ట్ పేజ్‌లో కంప్లీట్ చేసుకున్న ప్రాసెస్‌లో ఉంది. మరో మూడు రోజుల్లో కంప్లీట్ సాంగ్ షూట్ చేసుకున్న స్పీడ్‌లో ఉంది. మరోవైపు ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ ఆల్ రెడీ ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఇకపోతే ఇప్పటకే బూమ్ బూమ్ సాంగ్‌తో మ్యాగ్జిమం అటెన్షన్‌ని గ్రాబ్ చేసిన సినిమా యూనిట్, త్వరలో పుచ్చకాయ పుచ్చకాయ అంటూ సాగే సెకండ్ సాంగ్‌ని రిలీజ్ చేసే ప్రాసెస్‌లో ఉంది. సెప్టెంబరు 27న రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న ఈ సినిమా టాలీవుడ్‌లోనే కాదు అటు కోలీవుడ్‌లోను హైఎండ్ ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాతో మహేష్‌బాబు కోలీవుడ్‌లోను గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. సినిమా యూనిట్ ఈ గ్రాండ్ ఎంట్రీకి తగ్గట్టుగా ప్రమోషన్స్‌ని కూడా అదే రేంజ్‌లో ప్లాన్ చేస్తుంది. మహేష్‌బాబు ఇంటలిజెన్స్ ఆఫీసర్‌గా నటిస్తున్న ఈ సినిమాలో రకుల్ ప్రీత్‌సింగ్ హీరోయిన్‌గా నటిస్తుంది. హారిస్ జయరాజ్ మ్యూజిక్ కంపోజ్ చేశాడు.



సాహో.లో మరో బాలీవుడ్ నటి!

బాహుబలి తర్వాత ప్రభాష్ చేస్తున్న సినిమా కావడంతో సాహూపై అన్ని పరిశ్రమల ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ అంచనాలను దృష్టిలో పెట్టుకునే నిర్మాతలు సినిమాను భారీస్థాయిలో, అందరూ మెచ్చే విధంగా నిర్మించి ఒక జాతీయ స్థాయి ఔట్‌పుట్‌ను ప్రేక్షకులకు అందించాలని ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే ప్రముఖ తారాగణంలో ఎక్కువ మందికి హిందీ నుండే తీసుకుంటున్నారు. ఇప్పటికే హీరోయిన్‌గా శ్రద్ధకపూర్‌ను తీసుకోగా ప్రతి నాయకులుగా నీల్ నితిన్ ముఖేష్, చుంకీ పాండే, జాకీ ష్రాఫ్, టిన్ను ఆనంద్‌లను నిర్ణయించిన టీమ్ మరొక బాలీవుడ్ నటి మందిరా బేడీని కూడా ప్రాజెక్టులోకి తీసుకుంటున్నట్లు బీ-టౌన్ వర్గాల సమాచారం. మందిరా బేడీ కూడా నెగెటివ్ పాత్రలోనే కనిపిస్తుందని కూడా అంటున్నారు. అయితే ఈ విషయంపై సాహూ టీమ్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. సుమారు 150 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ తీసుకున్నారు. రన్ రాజా రన్ ఫేమ్ సుజీత్‌సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను యువీ క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తోంది.

10న జైలవకుశ ట్రైలర్



వరుస విజయాలతో దూసుకుపోతోన్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, సోదరుడు కళ్యాణ్ రామ్ నిర్మాణంలో ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై భారీ స్థాయిలో రూపొందుతోన్న చిత్రం జై లవకుశ. యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్రిపాత్రాభినయం చేస్తోన్న ఈ చిత్రానికి ఇప్పటికే మార్కెట్‌లో విశేషమైన ఆకర్షణ ఉన్న సంగతి తెలిసిందే. .ఐ, లవకుమార్ టీజర్‌లకు సోషల్ మీడియాలో రికార్డు స్థాయి వ్యూస్ వచ్చాయి. ఈ చిత్రం ఆడియోను సెప్టెంబరు 3న డైరెక్ట్‌గా మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. తొలుత భారీ స్థాయిలో ఆడియో ఫంక్షన్‌ను ప్లాన్ చేసినప్పటికీ, భారీ వర్ష సూచనతో పాటు, వినాయక నిమజ్జనంలో పోలీస్‌శాఖ నిమగ్నమై ఉండటంతో, అభిమానుల భద్రతకి ప్రాధాన్యం ఇస్తూ, డైరెక్ట్‌గా మార్కెట్‌లోకి విడుదల చేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు చిత్ర బృందం తెలిసింది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. సెప్టెంబరు 10న, హైదరాబాద్‌లో అభిమానుల మధ్య, జై లవకుశ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్మాత కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ, సోదరుడు ఎన్టీఆర్‌తో, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై జై లవకుశ చిత్రాన్ని నిర్మించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో, అత్యుత్తమ సాంకేతిక విలువలతో నిర్మించాం. అభిమానుల భద్రతకి ప్రాధాన్యం ఇస్తూ, ఆడియోని డైరెక్ట్‌గా మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాం. కానీ ట్రైలర్‌ను మాత్ర అభిమానుల నడుమ సెప్టెంబరు 10న హైదరాబాద్‌లో విడుదల చేస్తాం అని అన్నారు. కె.ఎస్.రవీంద్ర ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాశీఖన్నా, నివేత థామస్ ఈ చిత్రంలో కథానాయికలు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించే ఈ చిత్రానిక చోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్ ఏఎస్.ప్రకాష్, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, తమ్మిరాజు, విజువల్ ఎఫెక్ట్స్: అనిల్ పాదూరి (అద్వైత క్రియేటివ్ స్టూడియోస్)



న్యూ ఫొటోలుక్
-తాప్సీ

'శాలిని' రెడీ



స్వర్ణ ప్రొడక్షన్స్ పతాకంపై ఆమోగ్ ధ్శపతి, అర్చన, శ్రేయవ్యాస్ హీరో హీరోయిన్‌లుగా పార్సిల్ ఫేమ్ షెరాజ్ దర్శకత్వంలో లయన్ సాయి వెంకట్ సమర్పణలో పి.వి.సత్యనారాయణ నిర్మించిన హారర్ థ్రిల్లర్ మరియు లవ్ ఎంటర్‌టైన్మెంట్ మూవీ చిత్రం షాలిని. ఈ చిత్రం అన్నీ కార్యక్రమాలను పూర్తిచేసుకొని విడుదలకు సిద్ధమయిన సందర్భంగా యూనిట్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు షిరాజ్ మాట్లాడుతూ ఈ చిత్ర ట్రైలర్, పాటలు ఇటీవలే విడుదల చేవాము. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఒక పల్లెటూరి నుంచి వచ్చిన యువతీ యువకులు సిటీకు వచ్చినప్పుడు వారిక్కడ ఎలాంటి సమస్యలను భయాందోళనను ఎదుర్కొన్నారు. వారిలో అసలు దెయ్యంగా ఉన్నది ఎవరు అనే ముఖ్య కథాంశంతో తెరకెక్కించాము. ఆడియెన్స్‌ను థ్రిల్‌కు గురిచేసే విధంగా ఉంటుంది కథ అంతా సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాము అంటూ తెలిపారు. ఈ సెప్టెంబరు 2న ఆంధ్ర, తెలంగాణ అంతటా దాదాపు 80నుండి 100 థియేటర్స్ వరకు విడుదల చేయనున్నామని తెలిపారు నిర్మాత పి.వి.సత్య నారాయణ. అనంతరం ఈ చిత్ర సమర్పకుడు లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ ఈ సినిమా లైన్ బాగుండటంతోనే సమర్పకుఇగా మారడం జరిగింది. షిరాజ్ ఈ చిత్ర తరువాత హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూటర్స్ కోరిక మేర సెప్టెంబరు 2న విడుదల చేయనున్నాము. చాలా భయపెట్టే చిత్రం ఈ షాలిని. ఇటీవలే వైజాగ్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించాము. మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా అదే మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాము. పెద్ద డిస్ట్రిబ్యూటర్స్ కాస్త దయతో చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చే సహకారాన్ని అందించాలని కోరారు.


సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నూతన చిత్రాలు





ఉత్తమాభిరుచితో కూడిన వినోదాత్మక చిత్రాల నిర్మాణ సంస్థగా అనతికాలంలోనే ప్రఖ్యాతి గడించింది. ప్రేమమ్, బాబు బంగారం చిత్రాలే ఇందుకు నిదర్శనం. హారిక అండ్ క్రియేషన్స్ కుసితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అనుబంధ సంస్థ అన్న విషయం విదితమే. సినిమా రంగంలో తమ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తూ మరో రెండు చిత్రాల శ్రీకారం చుటిటంది సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ రాధాకృష్ణ (చినబాబు) పుట్టినరోజు(31.8.17)ను ఇందుకు వేదికగా చేసుకుంది. నిర్మాత సూర్య దేవర నాగవంశి చిత్రాల వివరాలను ఈ విధంగా ప్రకటించారు. ప్రొడక్షన్





నంబర్:3అక్కినేని నాగచైతన్య హీరోగా, ప్రముఖ దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న అలాగే....ప్రొడక్షన్ నంబర్:4ప్రముఖ హీరో శర్వానంద్, ప్రముఖ దర్శకుడు సుదీర్‌వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ రెండు చిత్రాలు త్వరలోనే ప్రారంభమవుతాయి. వీటికి సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటిస్తామని చిత్ర సమర్పకులు పిడివి ప్రసాద్ తెలిపారు.

లగ్జరీ కార్లపై జిఎస్‌టి సెస్ 25% కి పెంపు

కేంద్ర కేబినెట్ ఆమోదం


న్యూఢిల్లీ, ఆగస్టు 30: కేంద్రకేబినెట్ తాజాగా విలాసవంతమైన కార్లపై పరిహారం సెస్సను ప్రస్తుతం ఉన్న 15శాతం నుంచి గరిష్ఠంగా 25 శాతానికి పెంచేందుకు జిఎస్‌టి మండలికి అనుమతులిచ్చింది. బుధ వారం సమావేశమైన కేంద్రకేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసు కుంది. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ మాట్లాడుతూ జిఎస్‌టి కౌన్సిల్‌కే ఎంతమేర సెస్‌ను పెంచాలన్న నిర్ణయాన్ని వదిలివేసారని అన్నారు. మొత్తం ఆటోమొబైల్స్ రంగంలో 12 విభిన్న కేటగిరీలున్నాయి. వీటన్నింటిపైనా కేబినెట్ తాజా నిర్ణయం అమలవుతుంది. అంతకు ముందు ఈ నెల 5వ తేదీ జరిగిన జిఎస్‌టి మండలి సమావేశంలో జిఎస్‌టి సెస్ ను ఎస్‌యువిలు, మిడ్‌సైజ్, పెద్దసైజు, లగ్జరీ కార్లపై సుంకం పెంచాలని నిర్ణయించింది. జిఎస్‌టి అమలయి వెంటనే వీటి పై ధరలు తగ్గాయి. ఈ అంశం గమనించిన కేంద్రం వెనువెంటనే లగ్జరీకార్లపై సెస్‌ను పెంచాలని నిర్ణయించింది. జిఎస్‌టి మండలి వచ్చేనెల 9వ తేదీ మరోసారి సమావేశం అయి నిర్ణయాలు తీసుకుం టుంది. సెస్‌ను పెంచాలంటే జిఎస్‌టి చట్టానికి సవరణ చేయాల్సి ఉంటుంది. పరిహారం సెస్ కేవలం కార్లకే కాకుండా పొగాకు, బొగ్గుపై కూడా వర్తింపచేస్తారు. జిఎస్‌టి అమలుద్వారా రాబడి నష్టానికి ఒక నిధిగా ఏర్పాటుచేసి రాష్ట్రాలకు పంపిణీచేస్తారు. జిఎస్‌టి అమలు తర్వాత ఎదురయ్యేరాబడి నష్టానికి ఈనిధులు వినియోగిస్తారు. ప్రభు త్వం సైన్యానికి సంబంధించి లెఫ్టినెంట్ జనరల్ షేత్కార్ చేసిన సిఫారసును 65వరకూ క్లియర్‌చేసింది. సైన్యానికి సంబంధించి వివిధ విభాగాల్లో 57 వేల మందికిపైగా అధికారులను పునిర్ణయమించేందు కు వీలు కలుగుతోంది. ఇక ఇతర వెనుకబడిన తరగతులకు సంబం ధించి (ఒబిసి)లకువార్షికఆదాయ పరిమితి ప్రస్తుతం ఉన్న రూ.6లక్షల నుంచి 8లక్షలకు పెం చింది. విని



యోగరంగ ధరల సూచి పెరుగుదలను ప్రామా ణికంగా తీసుకుని పెంచింది. గ్రూప్‌ఎ,బి అధికారుల పిల్లల కు ఒబిసి రిజర్వేషన్ కింద ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లులేవు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రభుత్వరంగ బ్యాం కులు వంటివాటిలో మాత్రం ఉన్న అధికారులకు ఈనిబంధన వర్తిస్తుం ది. 1993 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అంశాన్ని పరిష్కరించింది. భారత్ బ్రెజిల్‌ల మధ్య గతఏడాది జరిగిన జెబు పశు జనోమిక్స్ పరి శోధన సాంకేతిక పరమైనవృద్ధి, పునరు త్పత్తి విధానాలపై సంయుక్తంగా పని చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భారత్ ఇజ్రాయిల్ పారిశ్రామిక ఆనర్ అండ్‌డి టెక్నాలాజిక్ఇన్నొవేషన్ ఫండ్ ఐ4ఎఫ్‌పై సంయుక్తంగా పని చేయాలని నిర్ణయించారు. ఐ4ఎఫ్‌కు భారత్ ఇజ్రాయిల్ లు రెండూ కూడా నాలుగు మిలియన్ డాలర్ల చొప్పున వచ్చే ఐదేళ్లపాటు పెట్టు బడులు పెట్టేందుకు నిర్ణయిం చాయి. అల్బేనియా, ఆఫ్ఘని స్థాన్, భూటాన్, ఈక్వెడార్, గునియా, మైన్మార్ వంటి దేశాల్లో ఆదేశాలయు పరస్ప రం సహకారంఅందించేందుకు భారతఎన్నికల సంఘం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మైన్మార్‌లోని బగాన్ ప్రాంతంలో ఇటీవలి భూకంప ప్రభావానికి దెబ్బతిన్న పగోడాలనుమరమ్మతులు చేసేం దుకు ఒక ఒప్పందం చేసుకుంది. సెప్టెంబరు మొదటివారంలోనే ఇం దుకు సంబంధించి ప్రధానిమోడీ ఈ దేశంలో పర్యటన ఖరారయింది.

విప్రో రూ.11వేల షేర్ బైబాక్‌కు వాటాదారుల ఆమోదం

ముంబయి, ఆగస్టు 30: భారత్‌లోని మూడో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ విప్రో రూ.11వేల కోట్ల షేర్‌బైబాక్‌కు వాటాదారులు ఆమోదం తెలిపినట్లు స్టాక్ ఎక్ఛేంజిలకు తెలియజేసింది. గత ఏడాది బెంగ ళూరు కేంద్రంగా ఉనన ఈ సంస్థ 343.75 మిలియన్ వాటాలను ఒక్కొక్క వాటా ధర రూ.343.75 చొప్పున కొనుగోలుచేసేందుకు నిర్ణఇంచింది. దీనివల్ల మొత్తం వాటాల కొనుగోలు విలువ రూ.11వేల కోట్లు, డాలర్లలో అయితే 1.7 బిలియన్ డాలర్లుగా చెపుతోంది. పోస్టల్ బ్యాలెట్, ఈవోటింగ్ వటి వాటి ఆధారంగా బైబాక్ ఆమోదం సాధించినట్లు బిఎస్‌ఇకి విప్రో తెలియజేసింది. ఈనెల 28వ తేదీ ఓటింగ్ ముగిసిందని, 99.68శాతం మంది బైబాక్ ఆఫర్‌కు సానుకూలంగా స్పందించి నట్లు విప్రో వెల్లడించింది. విప్రోషేర్లు బిఎస్‌ఇలో రూ.291.40రూపాయలుగా కొనసాగుతాయి వాటాల బైబాక్ అనేది ప్రతిషేరు విలువ, మిగు లు రిటర్నులు క్యాష్ వంటివి వాటాదారులకు ఎరుగుతాయి. మార్కెట్లు మందగమనంలో ఉన్న సమయంలో కూడా కంపెనీ కి మద్దతునిచ్చేవారికి ఈ బైబాక్ ఎంతో ఉపకరిస్తుందని కంపెనీ విశ్లేషించింది. జూన్30వ తేదీనాటికి విప్రో నగదు నగదు సంబం ధితమైనవి రూ.5432కోట్లుగా ఉన్నాయి. పెట్టుబడులు రూ.31,772 కోట్లుగా ఉన్నాయి. మొత్తం రెండూ కలిపి రూ.37,204 కోట్లుగా ఉన్నట్లు కంపనీ ప్రకటించింది. భారతీయ ఐటి కంపెనీల్లో టిసిఎస్‌కూడా తనవద్ద ఉన్న నగదు నిల్వలురూ.43 వేల కోట్లనుకరిగించేందుకుగాను రూ.16వేల కోట్ల నగదు బైబాక్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది ఇన్ఫోసిస్ కూడా ఇటీవలే రూ.13వేల కోట్ల బైబాక్‌ను ప్రకటించిన సంగతితెలిసిందే. 2018 ఆర్థిక సంవత్సరంలోనే వాటాదారులకు ఈ మొత్తం అందుతుంది.



భారత్ ఆర్థికవృద్ధి సానుకూలమే-హెచ్‌ఎస్‌బిసి

న్యూఢిల్లీ, ఆగస్టు 30: భారత్ ఆర్థికవృద్ధి సానుకూలంగా పెరుగుతుందని, ఏప్రిల్-జూన్ మధ్యకాంలో 6,.1శాతం నుంచి ఆరుశాతానికి వచ్చిందని అయితే రానున్నరోజుల్లో జిఎస్‌టి, ఆర్థిక సంస్కరణలు ఆర్థిక వృద్ధిని పెంచుతాయని హెచ్‌ఎస్‌బిసి ప్రకటించింది. ప్రైవేటువినిమయం, ప్రభుత్వవ్యయం వంటివి కొంతమేర తగ్గాయని, నీరసించిన పెట్టుబడులు ఎగుమతుల వృద్ధి ఈత్రైమాసికంలోప్రభావం చూపించిం దని హెచ్‌ఎస్‌బిసి వెల్లడించింది. స్థూల విలువల జోడింపు ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైనదిగా గుర్తి స్తారు. వచ్చే కొన్ని త్రైమాసికాల్లో ఇదే కీలకం అవుతుంది పెద్దనోట్లు రద్దు ప్రహసనం, జిఎస్‌టి అమలు వంటి వాటితో మళ్లీ క్రమేపీ కోలుకుంటుందని అంచనా. జిడిపి కంటే స్థూల విలువలజోడింపుపైనే ఎక్కువ ఆధారపడి మదింపు చేయాలని హెచ్‌ఎస్‌బిసి వివరించింది. ఫిబ్రవరి ఒకటవ తేదీ కేంద్ర బడ్జెట్ విడుదలయిందని, ముందు సంవత్సరాలకంటే ఒకనెల ముందుగానే విడుదలచేసిందని దీనివల్ల సత్వ రమే అనుమతులకు అవకాశం కలుగుతున్నట్లు స్టార్ రేటింగ్ ్స అంచనావేసింది. కొత్త పన్నుల వ్యవస్థ స్థిరపడేంత వరకూ జిఎస్‌టి అమలు వల్ల కొంత అనిశ్చితిని తెస్తుంది. అలాగే పన్ను వసూళ్లలో కూడా మార్పులుఉంటాయని హెచ్‌ఎస్‌బిసి వెల్లడించింది. తొలిత్రైమాసిక జివిఎవృద్ధి 6.2శాతంగా ఉంటుందని, పెద్ద నోట్లరద్దు జరిగినత్రైమాసికంలో 5.6శాతం నుంచి పెరుగుతుందని వెల్లడించింది. ఇక ఉత్పత్తి పరంగా వ్యవసాయం, వాణిజ్యసేవలు వంటివిపటిష్టంగాఉన్నాయి. ఉత్పత్తిరంగం ఐఐపి గణాంకాలకు అనుగు ణంగా మెరుగుపడుతుంది. ఆర్థికసేవలు కొంత మందగమనంతోనే ఉంటాయని హెచ్‌ఎస్‌బిసి వివరించింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జిందాల్‌స్టీల్	137.10	4.38
గ్రాసిమ్	1174.10	3.83
హిందాల్కో	236.45	3.80
రిల్‌ఇన్‌ఫ్రా	506.45	1.76
ప్రెస్టీజ్	270.35	2.72
జెట్‌ఎయిర్‌వేస్	559.70	2.49
జెఅండ్‌కెబ్యాంకు	79.85	1.65
మదర్‌సన్‌సుమి	309.10	1.69
టివిఎస్‌మోటార్స్	611.50	2.82
టాటాగ్లోబల్	196.90	3.55
ఎన్‌ఎండిసి	126.35	3.74

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

టెక్‌మహీంద్ర	425.65	-1.36
ఎన్‌టిపిసి	168.00	-0.30
ఎంఅండ్‌ఎం	1360.10	-1.28
గ్లాస్కో	2407.00	-1.02
డాక్టర్‌రెడ్డీస్	2040.35	-0.16
ఇన్ఫోసిస్	926.65	-0.10
లూపిన్	987.00	-0.07
క్రిసిల్	1875.00	-0.59
అపోలోటైర్స్	248.30	-0.56
హెచ్‌సిఎల్	851.80	-0.05
ఐడిబిఐ	55.20	-0.36

కలిసొచ్చిన అంతర్జాతీయ ధోరణులు

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి, ఆగస్టు 30: ఉత్తరకొరియా క్షిపణి ప్రయోగ ఆందోళనలు తాత్కా లికంగా ఉపశమించడంతో దేశీ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిసాయి. ప్రధా నంగా మెటల్‌కౌంటర్లకు భారీ డిమాండ్ కనిపించడంతో ఎన్‌ఎస్‌ఇలో మెటల్ సూచి 2.6శాతం జంప్‌చేసింది. ఇదే బాటలో రియాల్టీ, ఎఫ్‌ఎంసిజి, బ్యాం కింగ్ ఆటో ఫార్మా రంగాలు 0.5 నుంచి 1.5శాతం మధ్య లాభపడ్డాయి. ప్రధాన సూచీలు పటిష్టలాభాలతో ముగిసాయి. సెన్సెక్స్ 258 పాయింట్లు జంప్‌చేసి 31,646 వద్ద స్థిరపడితే నిఫ్టీ కూడా 88 పాయింట్లు పైకిఎగిసి 9884పాయింట్ల వద్దట్రేడింగ్ నిలిపింది. నిఫ్టీ దిగ్గజాల్లో బాష్ ఆరుశాతం పెరిగింది. హిందాల్కో, ఐఒసి, బిపిసిఎల్, వేదాంత, అల్ట్రాటెక్, రిలయన్స్, అంబూజా, ఎస్‌బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సిలు 1.6శాతం నుంచి 4శాతం మధ్య పెరిగాయి. అయితే టెక్ మహీంద్ర ఎంఅండ్‌ఎం డాక్టర్‌రెడ్డీస్ ఎన్‌టిపిసి లూపిన్‌లు మాత్రమే ప్రస్తావించదగ్గ స్థాయిలో 0.3శాతం నుంచి 1.4శాతం మధ్య బలహీనపడ్డాయి. మెటల్‌షేర్లలో జెఎస్‌డబ్ల్యు, జిందాల్ స్టీల్ ఎన్‌ఎండిసి, నాల్కో కంపెనీలు 2-5శాతం మధ్య పుంజుకున్నాయి. మార్కెట్లను మించుతూ చిన్నషేర్లకు డిమాండ్ కనిపించింది. బిఎస్‌ఇలో మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు 1.5శాతం చొప్పున ముందుకు దూకాయి. ట్రేడ్ అయిన మొత్తం షేర్లలో 1780 షేర్లు లాభపడితే 801 మాత్రమే నష్టపోయాయి . దేశీస్టాక్‌లో ఇటీవల అమ్మకాలకే ప్రాధాన్యతనిస్తూ వస్తున్న విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మంగళవారం దాదాపు రూ.1460 కోట్ల పెట్టుబడులు వెనక్కు తీసుకున్నారు. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలోను ఎఫ్‌పిఐలు రూ.5600 కట్లు విలువైన స్టాక్స్ విక్రయించారు మరోవైపు గడచిన ఐదు రోజుల్లో రూ.3200 కోట్ల విలువైన స్టాక్ కొనుగోలు చేసిన దేశీయ ఫండ్స్ మంగళవారం మరో రూ.1391 కోట్లను పెట్టుబడులు పెట్టాయి. సెన్సెక్స్‌లో టాప్ ఐదు కంపెనీల్లో రిలయన్స్ 2.12శాతం, అదాని పోర్టులు 1.94శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.83శాతం, కోల్ ఇండియా 1.39శాతం,టాటాస్టీల్ 1.35శాతం లాభపడితే మహీంద్ర అండ్ మహీంద్ర 1.28శాతం, పవర్‌గ్రిడ్ 0.35శాతం, ఎన్‌టిపిసి 0.3శాతం, సిప్లా 0.19శాతం, డా.రెడ్డీస్ 0.16శాతం నష్టపోయాయి.



రీనాల్ట్ నుంచి అత్యాధునిక 'కాప్చర్ రాక'

న్యూఢిల్లీ, ఆగస్టు 30: రీనాల్ట్ ఆటోమొబైల్ సంస్త కొత్తగా కాప్చర్ మార్కెట్లకు వస్తోంది. దేశవ్యాప్తంగాఉన్న 300 డీలర్‌షిప్‌లకు కాప్చర్ అందుబాటులోకి వస్తుంది. రీనాల్ట్ క్యాప్చర్ ఒక గేమ్‌ఛేంజర్‌గా నిలుస్తుం దని, రీనాల్ట్ కాప్చర్ ఒక ప్రీమియం ఎస్‌యుబిగా పటిష్టమైన క్రాస్‌ఓవర్ డిఎన్‌ఎతో వస్తున్నట్లు రీనాల్ట్ వెల్లడించింది. కంపెనీ సిఇఒ సుమీత్ సాహ్నీ మాట్లాడుతూ తమకు భారత్ ఒక కీలకమైనమార్కెట్ అని భారత్‌లోనే వృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అందుకనే కాప్చర్‌ను భారత్‌లో ఈ ఏడాది చివరినాటికి విడుదల చేస్తామని వెల్లడించారు. నెట్‌వర్క్ విస్తరణపరంగా 2020 నాటికి మరో ఐదు ఆటోమోటివ్‌బ్రాండ్లు విడుదల చేస్తామని, దేశంలోనే టాప్ ఐదో సంస్థగా నిలుస్తుందని అన్నారు. రెండోతరం నగరాలకు సైతం ఈ వాహనాలు అందుబాటు లోకి తెస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 300 డీలర్‌షిప్‌లు ఉన్నాయని, రీనాల్ట్ స్టోర్ కాన్సెప్ట్ పరంగా ఈ స్టోర్లు అత్యాధునికంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. రీనాల్ట్‌సెక్యూర్ రీనాల్ట్ అసిస్ట్, రీనాల్ట్ అష్యూర్, వర్క్‌షాప్ ఆన్ వీల్స్, కస్టమర్ యాప్స్, నిత్యం రోజువాకి కస్టమర్ సేవా శిబిరాలు ఉంటాయని ఆయన అన్నారు చిన్న మార్కెట్లలో సైతం కస్టమర్లకు చేరుకునేందుకు వీలుగా ప్యాషన్ ఆన్ వీల్స్ ప్రారంభించినట్లు వివరించారు. దేశంలో ఇప్పటికే తాము నంబర్‌వన్ యూరోపియన్ బ్రాండ్‌గా నిలిచామన్నారు. ఫ్రాన్స్ రీనాల్ట్ ఎస్‌ఎఎస్‌కు అనుబంధంగా ఉన్న రీనాల్ట్ భారత్‌లో ఇప్పటివరకూ 4,80 లక్షల కూనిట్లు ఉత్పత్తిచేసే కర్మాగారం చెన్నైలో కలిగి ఉంది 300కు పైగా సేల్స్ ఔట్‌లెట్లతో పాటు 230 సేవా సౌకర్యాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.



మీరాఇన్‌ఫామ్‌కు అసోచామ్ ఎక్సెలెన్సీ అవార్డు

న్యూఢిల్లీ,ఆగస్టు 30: క్రెడిట్ సమాచార కంపెనీ మీరా ఇన్‌ఫామ్ అసోచామ్ ఎక్సెలెన్సీ అవార్డు ను సాధించింది. ఈనెల 25వ తేదీ ఢిల్లీలో జరిగిన సదస్సులో ఈ అవార్డును బహూకరిం చారు. బిజినెస్ ఇన్ఫర్మేషన్ నివేదికల కేటగిరీ లో ఈ అవార్డును కంపెనీ డైరెక్టర్ రాకేష్ గాంధీ స్వీకరించారు. పార్లమెంటు సభ్యులు డా.ఉదిత్‌రాజ్ ఈ అవార్డు బహూకరించారు. డి.ఎస్‌రావత్, డా.గుల్షన్ శర్మ వంటివారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ కంపెనీలకుసంబంధించి క్రెడిట్ సమాచారాన్ని సేకరిస్తుంది. భారత్‌లోను విదేశాల్లో కూడా ఈ కార్యకలాపాలు నిర్వహిస్తూ బ్యాంకులు, బీమా కంపెనీలు, కార్పొరేట్లు, ప్రభుత్వ సంస్థలకు సమాచారం అందచేస్తుంది కంపనీకి ఈ అవార్డు రావడం గర్వకారణంగా ఉందని డైరెక్టర్ గాంధీ పేర్కొన్నారు. కంపెనీ హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, కోయం బత్తూరు, న్యూఢిల్లీ, అహ్మదాబాద్‌లలో కూడా కార్యకలాపాలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రపంచ దేశాల్లోని వివిధ కంపనీలకు సంబంధించి ఇప్పటివరకూ 200 మిలియన్ల నివేదికలు అం దించింది. 1983లో రాకేష్ గాంధీ, మినేష్‌గాంధీలు స్థాపించిన ఈసంస్థ ధావల్ గాంధీ, సౌమ్యగాంధీల మద్దతుతోనడిచింది. అలాగే 2013 లో జపాన్‌లో కూడా కేంద్రం ప్రారంభించింది. అమెరికాలో 2014లో కూడా స్థాపించింది.



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	87
డ్రెస్స్‌డ్	(Dressed)	102
విత్ స్కిన్	(with skin)	143
స్కిన్‌లెస్	(Skinless)	168

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (31 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	355	New Delhi
కోల్‌కతా	394	Kolkata
బెంగళూరు	382	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	30 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30340	29820
22 క్యారెట్లు (10గ్రా)99.5	28460	27940
వెండి .999 (కేజీ)	43322	42219
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30330	29800
22 క్యారెట్లు (10గ్రా)99.5	28450	27920
వెండి .999 (కేజీ)	43318	42212
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30370	29830
22 క్యారెట్లు	28490	27990
వెండి బార్ (కేజీ)	43366	42233
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30340	29870
22 క్యారెట్లు (10గ్రా)	28460	27750
వెండి (కేజీ)	43351	42255
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30370	29830
22 క్యారెట్లు (10గ్రా)99.5	28490	27950
వెండి .999 (కేజీ)	43322	42219
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30370	29830
22 క్యారెట్లు	28490	27950
వెండి బార్ (కేజీ)	43322	42219

తక్కువ టారిఫ్ ఓచర్లతో టెలినార్

హైదరాబాద్, ఆగస్టు 30: కంపెనీ నెట్‌వర్క్ పరిధిని మరింత పటిష్ఠంచేస్తున్నామని, నాణ్యతాపరమైన ఫోన్‌కాల్స్‌తోపాటు 3జి, 4జి ఇంటర్నెట్ సేవలు అత్యంత తక్కువధరలకే పొంద వచ్చని టెలికాం సేవల సంస్థ టెలినార్ ప్రకటించింది. రెండు రాష్ట్రాలమధ్య ప్రయాణించేటపుడు లేదా ఏదేని రాష్ట్రంలో అయినా హైస్పీడ్ ఇంటర్నెట్ పొందగలుగుతారు. టెలినార్ ఇండియా ఇప్పటికే 2జి డేటా, 4జి సేవలను ఇన్నొవేటివ్ నారోబ్రాండ్ ఎల్‌టిఇ టెక్నాలజీ ద్వారా ఎపి తెలంగాణల్లోని 13 నగరాల్లో అందిస్తోంది తక్కువధరలతో హైస్పీ డేటాను రెండు రాష్ట్రాల్లో అదనంగా 14,254 పట్టణాలు గ్రామాల్లో పొంద గలుగుతారని టెలినార్ ఎపి తెలంగాణ హెడ్ శ్రీనాద్ కొటియన్ అన్నారు. ఎస్‌టివి రూ.9 నుంచి రూ.349 వరకూ 28 జిబి వరకూ డేటా అందించే టారిఫ్ ఓచర్లు ఉన్నాయి. ఏడు రోజుల కాలపరిమితితో 200 ఎంబి డేటా ను రూ.28కే అందిస్తున్నట్లు శ్రీనాథ్ వివరించారు. ఎపి, తెలంగాణల్లో 222 అధీకృత స్టైర్లు, 47వేల పాయింట్ ఆఫ్ సేల్‌ద్వారా సుమారు 3.8మిలియన్ల కస్టమర్లకు రెండుసర్కిళ్లలో సేవలందుతున్నాయన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో కెవిబి డిజిటల్ సేవలు

చెన్నై, ఆగస్టు 30: కరూర్ వైశ్యాబ్యాంకు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లావాదేవీలను మరింత ప్రోత్స హిస్తోంది. చెన్నైలోని మారుమూల గ్రామం ఎరోడ్ జిల్లాలోని కథిరంపట్టిలో డిజిటల్‌లావాదేవీలు చేపట్టింది. గ్రామంలో క్యాష్ రీస్లైర్ మెషిన్ పాస్ బుక్ ప్రింటర్‌ను కూడా ప్రారంభించింది. హైస్పీడ్ వైఫై కనెక్టివిటీ ఉంటుంది. కస్టమర్లకు రెండు ట్యాబ్ పిసిలు కూడా ఏర్పాటుచేసింది. స్థానిక వ్యాపా రులకు మైక్రో ఎటిఎంలు ఏర్పాటుచేసామని, ఆధార్ అనుసంధానిత చెల్లింపులకోసం ఎఇపిఎస్ ను అమలుచేసేందుకు నిర్ణయించింది. అలాగే వేలి ముద్రల సాయంతో మైక్రో ఎటిఎం ఆధార్ ఆధారిత బ్యాంకు వివరాలు సేకరిస్తుంది. నగదుబదిలీ మరిం త వేగవంతం అవుతుందని బ్యాంకు చెపుతోంది. భీమ్‌యాప్, యుపిఐ యాప్ వంటివి కూడా బ్యాంకు లావాదేవీలకు పకరిస్తాయని బ్యాంకు వెల్ల డించింది. రూపే ఆధారిత డెబిట్‌కార్డులు కూడా మైక్రో ఎటిఎంలలో ఉపయోగించుకోవచ్చని బ్యాంకు వెల్లడించింది. కెవిబి ఇప్పటికే 57శాతం స్థానిక జనాభా తమ బ్యాంకు ఖాతాలు ప్రారం భించేందుకు ప్రోత్సహించిందని వెల్లడిం చింది. బ్యాంకు ఎండిసిఇఒ కె వెంకటరత్నం మాట్లాడుతూ కరూర్‌వైశ్యాబ్యాంకు గ్రామాన్ని దత్తత తీసుకుని మొత్తం నగదురహిత లావాదేవీలు నిర్వహించడం గర్వకారణమ న్నారు. అంతేకాకుండా క్రమేపీ గ్రామీణ ప్రాం తాల్లో తమ బ్యాంకు డిజిటల్ సేవలను మరింత పెంచుతుందని అన్నారు.725 శాఖ లు, 1751 ఎటిఎంలు, 464క్యాష్ రీసైక్లర్లు భారత్ లో ఏర్పాటయ్యాయి. 39 అల్ట్రాస్మాల్ శాఖలు ఇప్పటివరకూ బ్యాంకింగ్ సేవలు లేని గ్రామాలకు విస్తరించింది. మొత్తం 117గ్రామాలు బిజినెస్ కరె స్పాండెంట్ మోడల్‌లో నెట్‌వర్క్ విస్తరించామన్నారు.



రద్దయిన నోట్ల లెక్కలను తేల్చిన రిజర్వుబ్యాంకు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: పెద్దనోట్ల రద్దు వివరాలపై ఇప్పటివరకూ తాత్సారం చేస్తూ వచ్చిన రిజర్వు బ్యాంకు ఆనోట్లలెక్కను తేల్చింది. ఎన్నినోట్లు తమ వద్ద డిపాజిట్ అయ్యాయో ప్రకటించింది. బుధ వారం విడుదలచేసిన వార్షికరిపోర్టులో 99శాతం పెద్దనోట్లు తమ డిపాజిట్‌అయినట్లు ఆర్‌బిఐ వెల్ల డించింది. పెద్దనోట్ల రద్దు ప్రకటననుంచి ఇప్పటి వరకూ రు.15.28 లక్షలకోట్ల విలువైన 15.44 లక్షల పాతనోట్లు సెంట్రల్ బ్యాంకుకు వచ్చాయి. 2016 మార్చివరకూ చెలామణిలో ఉన్న 632.6 కోట్ల వెయ్యిరూపాయల నోట్లలో ఇంకా 8.9 కోట్ల వెయ్యిరూపాయల నోట్లు తమ వద్దకు రాలేదని వెల్ల డించింది. అంటే కేవలం 1.3శాతం వెయ్యిరూపా యల నోట్లు మాత్రమే వెనక్కిరాలేదని ఆర్‌బిఐ వివరణ ఇచ్చింది. తిరిగొచ్చిన పెద్దనోట్లలో ఏడు లక్షల 62 వేల నకిలీనోట్లేనని చెప్పింది. పెద్దనోట్ల రద్దు తర్వాత కొత్తగా విడుదలచేసిన రూ.2000 నోట్లు మొత్తం చెలామణిలోఉన్న బ్యాంకునోట్ల విలు వలో సగతం శాతం ఉన్నట్లు ఆర్‌బిఐ రిపోర్టు నివేదిం చింది. అంతేకాకుండా 20916-17లోకొత్తకరెన్సీ నోట్ల ప్రింటింగ్‌కు కేంద్రబ్యాంకు రూ.7965 కోట్లు వెచ్చించి నట్లు వివరించింది. మార్చి ముగిసేనాటివరకూ ఏడాది ఏడాదికి మొత్తంగా చెలామణిలో ఉన్న కరెన్సీ వాడకం 20.2శాతానికి తగ్గిందని ఆర్‌బిఐ వెల్లడించింది. తక్కు వ విలువలు కలిగిన బ్యాంకునోట్లను ఎక్కువగా మార్కెట్‌లోకి తెస్తుండటంతో బ్యాంకునోట్ల విలువలు మాత్రం 11.1శాతంపెరిగినట్లు కేంద్రబ్యాంకు వివరిం చింది. ఈఏడాది మొత్తంగానాణేలకుఏర్పడిన డిమాండ్ లో స్థిరమైన వృద్ధి కనిపించింది. గత ఏడాది 12.4 శాతం మాత్రమేఉన్న డిమాండ్ ఈఏడాది 14.7శాతా నికి పెరిగాయని వివరించింది. ఒకటి, రెండు రూపా యల నేణాలు మొత్తం నాణేల విలువల్లో 69.2 శాతం ఉంటే విలువలపరంగా 44.8శాతం ఉన్నా యి. కాగా గతఏడాది నవంబరు ఎనిమిదిన ప్రధాని నరేంద్ర మోడీ అకస్మాత్తుగా పెద్దనోట్లు రూ.100, రూ.500 నోట్లు రద్దుచేసినట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నిర్దేశించిన గడువు విధించిన ప్రభుత్వం ఆనోట్లను బ్యాంకుల వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. వాటి స్థానంలో కొత్త నోట్లను ఆర్‌బిఐ చెలామణిలోకి తీసుకు వచ్చింది. నిర్దేశించిన గడువులోపల బ్యాంకుల వద్ద పాతనోట్లను డిపాజిట్ చేయనివారిపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశించింది. అవినీతిపైనా, నల్లధనం నిర్మూలనకు జరుపుతున్న పోరాటంలో ప్రభుత్వం పెద్దనోట్లను రద్దుచేసినట్లు ప్రచారం చేసిన సంగతి తెలిసిందే.



బ్రిడ్జిస్టోన్ కంపెనీకి పి.వి.సింధు ప్రచారకర్త

హైదరాబాద్, ఆగస్టు 30: ప్రపంచంలోనే అతిపెద్ద టైర్ల కంపెనీ బ్రిడ్జిస్టోన్ తాజాగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడా కారిణి పివిసింధును బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిం చింది. మూడేళ్లపాటు సింధు కంపెనీ ఉత్పత్తులకు ప్రచారం చేస్తారు.బ్రిడ్జిస్టోన్ యాక్టివేషన్స్‌లో పివి సింధు ఇక భాగస్వాములవుతారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కజుతొషి ఒయామా మాట్లాడుతూ బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా మొదటిప్రచారకర్తగా సింధును స్వాగతిస్తున్నామ న్నారు. ఒలింపిక్‌గేమ్స్‌తో బ్రిడ్జిస్టోన్ అంతర్జాతీయ అనుబంధాన్ని ప్రతిధ్వనించే విధంగా ఉంటుందని, మా బ్రాండ్‌వ్యక్తిత్వాన్ని ఆమెప్రతిబింబిస్తారని ఆయన అనానరు. బ్రిడ్జిస్టోన్ పటిష్టమైన క్రీడానుబంధం కలిగి ఉందని,ప్రపంచ వ్యాప్త ఒలింపిక్ పార్టనర్‌షిప్‌తో ఇది మరింత ధృఢం అయింది. దీర్ఘకాలిక ఫలప్రద మైన భాగస్వామ్యంతో సింధుప్రచారంతో తమ మార్కెట్ మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. బ్రిడ్జిస్టోన్ ప్రపంచ వ్యాప్త ఒలింపిక్ భాగస్వామ్యం కమిటీతో ప్రకటించింది. 2014నుంచి 2022 వరకూ ఈ ఒప్పందం కొనసాగుతుందని కంపెనీ ప్రకటించింది. సామాజిక సేవ, సామాజిక బాధ్యత, వైవిద్యం పట్ల తాముతమ కంపెనీ నిబద్దతతో వ్యవహరిస్తామని బ్రిడ్జిస్టోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెల్లడించారు.



ఎయిర్‌ఇండియాపై బర్డ్‌గ్రూప్ ఆసక్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 30: నష్టాలతోకునారిల్లుతున్న ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరణ చేసే దిశగా పావులు కదుపుతున్న కేంద్రానికి దేశీయసంస్థలనుంచి గట్టి పోటీ వస్తోంది. తాజాగా బర్డ్‌గ్రూప్ ఎయిర్‌ఇండియాకు బిడ్డింగ్ వేసేందుకు ఆసక్తి చూపిస్తోందని పౌరవిమానయాన శాఖ కార్యదర్శి ఆర్‌ఎన్‌చౌబే అన్నారు. అసోచామ్ ఏవియేషన్ సదస్సులో పాల్గొన్న చౌబే మాట్లాడుతూ ఈగ్రూప్ ప్రస్తుతం హోటళ్లు, ఏవియేషన్ సేవల్లో ఉందని అన్నారు. బర్డ్‌గ్రూప్ అధికారప్రతినిధి కూడా సంస్థ బిడ్డింగ్ వేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. అయితే ఎయిర్ ఇండియా అనుబంధ సంస్థ గ్రౌండ్ హ్యాండ్లింగ్ విభాగానికి ముందు బిడ్డింగ్ వేస్తుంది. ఎయిర్ ఇండియా ట్రాన్స్‌పోర్టు సేవలకు ఈ బిడ్డింగ్ ఉంటుంది. ఈగ్రూప్ ఇప్పటికే దేశంలోని ఏడు ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్‌సేవలు అందిస్తోంది. కంపనెఈద్వారానే బిడ్డింగ్ దాఖలు చేస్తుంది. కంపెనీ వార్షిక వృద్ధిలో భాగంగానే ఎయిర్ ఇండియా గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలకు బిడ్డింగ్ వేస్తున్నట్లు వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా ఉన్న ఇండిగో కూడా ఎయిర్ ఇండియాకు బిడ్డింగ్‌కు ఆసక్తిచూపిస్తోంది. ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు మాత్రమే ఇండిగో ఆసక్తిచూపు తోంది. కేంద్ర కేబినెట్ గడచిన జూన్ 28వ తేదీనే ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణకు ఆమో దం తెలిపింది. సాధ్యమైనంత సత్వరమే ఈ బిడ్డింగ్‌ప్రక్రియ పూర్తిచేయాలని భావిస్తోంది. ఎయిర్ ఇండియాకు రూ.57వేల కోట్ల రుణభారంతో మగ్గుతున్న సంగతి తెలిసిందే. ఇప్ప టికే కీలకమైన స్థిరాస్తులను నగదీకరించి కొంతమేరరుణభారం తగ్గించుకోవాలని చూస్తోంది.

పతంజలి నుంచి 'దివ్యజల్'

ముంబయి, ఆగస్టు 30: పతంజలి బ్రాండ్‌ద్వారామరో కొత్త ఉత్పత్తి విడుదలచేసేందుకు యోగా గురు బాబారాందేవ్ రెడీ అయ్యారు. దంత్‌కాంతి వంటి విజయవంతమైన స్వదేశీ ఉత్పత్తులతో విదేశీ బ్రాండ్ లకు గట్టిపోటీనిస్తున్న పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ నుంచి దివ్యజల్ మినరల్ వాటర్‌ను మార్కెట్‌కు తెస్తోంది. దీపావళిరోజున దివ్యజల్ వాటర్‌బాటిళ్లు అందుబాటులో ఉంటా యని రాందేవ్ ప్రకటించారు. వచ్చేమూడు నుంచి ఆరునెలల కాలంలో ఈ బాటిళ్లు దేశవ్యాప్తంగా అన్ని స్టోర్స్‌లోలభిస్తాయి. మంచినీటిని హరిద్వార్ లక్సోలలోని తమ ప్లాంట్లలో బాటిలింగ్ చేస్తున్నట్లు వివరించారు. రోజుకు లక్ష బాటిళ్లను ప్యాకేజింగ్ చేసే సామర్థ్యంతో లక్సోప్లాంట్ నడుస్తోందన్నా రు. పాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ విభాగంలో 2019 ఆర్థికసంవత్సరం లక్ష్యం రూ.1000కోట్లుగా నిర్ణయించామన్నారు. 2016లో ఈ మార్కెట్ అంచనా అమ్మకాలు రూ.7040కోట్లుగా ఉంటే ఇందులో 24శాతం మార్కెట్ వాటా తో బిస్లరీ ముందువరుసలో ఉందన్నారు. 2021 నాటికి ప్యాకేజి డ్రింకింగ్‌వాటర్ బాటిళ్ల అమ్మకాలు రూ.15,080 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని, పతంజలి బ్రాండ్ నేమ్‌తో ఎఫ్‌ఎంసిజి రంగంలోనే బలమైన ముద్ర వేసినట్లు రామ్‌దేవ్ వెల్లడించారు. త్వరలోనే దుస్తుల విభాగంలోకి ప్రవేశిస్తున్నారు.



'సిటిజన్‌చార్టర్'తోనే అవినీతికి అంతం



ప్రధాని మోడీకి అన్నాహజారే లేఖ

కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్తల ఏర్పాటుకు డిమాండ్

స్వామినాథన్ సిఫార్సుల అమలుతోనే రైతులకు పండుగ

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : ప్రతి కార్యాలయంలో పౌర సేవా పత్రాలు ఉంచడం ద్వారా అవినీతికి పూర్తి అడ్డుకట్ట వేయగలుగుతామని స్పష్టం చేసారు అన్నాహజారే. ఈ మేరకు బుధవారం ఆయన ప్రధాని మోడీకి లేఖ పంపిస్తూ, కేంద్రంలో ఎన్‌డిఎ సర్కారు అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తయినా నేటికీ లోక్‌పాల్ నియామకాన్ని పూర్తి చేయక పోవటంపై మండి పడ్డారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పుకునే ప్రధాని మోడీ లోక్‌పాల్ నియామకంపై మాట్లాడరెందుకో అర్థంకావట్లేదన్నారు. భారతదేశాన్ని అవినీతి రహితదేశంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని, ఇందుకు తనుచేపట్టిన ఉద్యమానికి ఆరేళ్లు నిండిందని అన్నారు. ప్రభుత్వం పలువ్యవస్థల పట్ల ఉదాశీనంగా వ్యవహరిస్తోందని, లోక్‌పాల్ నియామకంతో పాటు రైతాంగ రక్షణ, ఆహారభద్రతలపై తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నట్లు హజారే చెప్పారు. దేశంలోని అవినీతిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామన్న ప్రధాని ఆదిశగా ఒకచట్టాన్నికానీ, కనీసం ఒక్క నిర్ణయాన్ని కూడా తీసుకోలేదని విమర్శించారు హజారే. ప్రతి రాష్ట్రంలోనూ లోకాయుక్తలు ఏర్పాటు, కేంద్రంలో లోక్‌పాల్ ఏర్పాటు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేసారాయన. రైతుసంక్షేమమే ధ్యేయంగా స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన నివేదికను అమలులోనికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అన్నా కోరారు. లేనిపక్షంలో దేశరాజధానిలో ఉద్యమాన్ని నిర్వహిస్తామని, ఈ ఉద్యమంలో దేశంలోని యావత్‌రైతాంగం, యువతరం పాల్గొంటారని అన్నా ప్రధానికి రాసిన లేఖలో స్పష్టం చేశారు.

మరో లాటరీ మోసగాడు అరెస్టు

సిఐడికి చిక్కిన కేరళ చీటర్

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: లాటరీల పేరిట అమాయకులను ముంచుతున్న మరో మోసగాడు పోలీసులకు దొరికిపోయాడు. మూడురోజుల క్రితం సైబరాబాద్ పోలీసులకు ఇటువంటి మోసానికి పాల్పడ్డ కేసులో ముగ్గురు నైజీరియన్లతో పాటు మరో భారతీయుడు అరెస్టవగా తాజాగా కేరళకు చెందిన చీటర్‌ను సిఐడి అధికారులు కటకటాల్లోకి నెట్టారు. సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. మహబూబ్‌నగర్‌జిల్లా నారాయణ్‌పేట్‌కు చెందిన ఓ చిరు వ్యాపారికి 2004 మే 19వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి మీకు లాటరీలో పాతిక లక్షలరూపాయలు వచ్చాయని నమ్మించాడు. దీనిపై నిజా నిజాలు విచా రించుకోని బాధితుడు ఫోన్ చేసిన వ్యక్తి మాటలను నమ్మి అతను కోరినట్లుగా పలు బ్యాంకు ఖాతాలలో కొన్ని నెలల వ్యవధిలో 11 లక్షల రూపాయలు జమ చేశాడు. ఇదే సమయంలో లాటరీ వచ్చిందని ఫోన్ చేసిన వ్యక్తి బాధితుడిని నమ్మించి మీకు వచ్చిన బహుమతిని కోటి రూపాయలకు పెంచుతున్నట్లు ఊరించి చివరకు ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో తాను మోసపోయానని నిర్ధారణకు వచ్చిన బాధితుడు 2014 అక్టోబర్ నెలలో నారాయణ్‌పేట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు ఏడాది తరువాత ఈ కేసును సిఐడికి బదిలీ చేశారు. ఈ కేసును విచారిస్తున్న సిఐడి అధికారులు ఫోన్ చేసిన వ్యక్తి వివరాలు ఆరా తీయగా అతను కేరళకు చెందిన హంజా ఒత్కుం పురత్‌గా తేలింది. అతను ఖతర్ దేశంలో ఉండి ఈ మోసానికి పాల్పడినట్లు తేలింది. ఇతనిపై నిఘా ఉంచగా కొంత కాలం తప్పించుకు తిరిగాడు. చివరకు ఇతను ఇండియాకు వస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్న తరువాత పట్టుకునేందుకు పథకం రచించారు. చివరగా పురత్ మంగళవారంనాడు మలేషియా నుంచి చెన్నైకి రాగా అక్కడే కాపుకాసిన సిఐడి అధికారులు విమానాశ్రయంలోనే అరెస్టు చేసి, పాస్ పోర్టును జప్తు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి బుధవారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన కోర్టు నిందితుడికి రెండువారాల రిమాండు విధించగా అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐడి చీఫ్ కోరారు.

రాజీనామా ప్రసక్తే లేదు



విపక్షాల డిమాండ్‌కు హర్యానా సిఎం ఖట్టర్ జవాబు

డేరా అల్లర్లు పూర్తిగా అదుపు చేశామని వెల్లడి

నిగ్రహంతో వ్యవహరించి విజయం సాధించామని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారి పోయిందంటూ విపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని, వారు డిమాండ్ చేస్తున్నట్లు తను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పారు ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి మనోహార్‌లాల్ ఖట్టర్ మీడియాకు చెప్పారు. బుధవారం ఆయన బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో ప్రత్యేక సమావేశమై రాష్ట్రంలో పరిస్థితిని వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హర్యానాలో అత్యాచార కేసులో డేరా సచ్చసౌధ అధిపతి గుర్మీత్ రామ్ రహీం సింగ్ బాబా అలియాజ్ డేరా బాబా అనుచరులు చేసిన అల్లర్ల కారణంగా నష్టం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరిస్తూ పంచకులలో అల్లర్లను నియంత్రణలోనికి తీసుకు వచ్చామని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నట్లు చెప్పారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని, హర్యానాలో క్రమ క్రమంగా శాంతి నెలకొంటుదని, తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నుంచి క్రమంగా కోలుకుంటున్నట్లు ఆయన వివరిస్తూ, ఇందుకు సంబంధించి తమ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షాకు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. తాము తీసుకున్న చర్యలు పూర్తిగా సంతృప్తి నిచ్చాయని, నిగ్రహంతో తమ ప్రభుత్వ వ్యవహరించి పూర్తిగా విజయం సాధించినట్లు చెప్పారు.

డేరా బాబా అనుచరుల విధ్వంసంపై కోర్టు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని, అల్లర్లలో జరిగిన నష్టాన్ని ఇప్పటికే అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలిపారు సిఎం ఖట్టర్. డేరా ప్రధాన కార్యాలయం నుంచి బాబా అనుచరులను బైటకు తీసుకువచ్చి వారి ఇళ్లకు ప్రత్యేక వాహనాల ద్వారా పంపించి వేస్తున్నారని, వీరిలో పలువురు బాలలు, బాలికలు ఉన్నారని, వీరిలో చాలా మంది అనాథలు కావటంతో ప్రభుత్వమే వారి రక్షణను స్వీకరించనున్నట్లు చెప్పారు ఖట్టర్.

దినకరన్‌కి మద్దతుగా హీరో విశాల్?

గంటకు పైగా ఇరువురు ఏకాంత చర్చలు

నేడు రాష్ట్రపతి చెంతకు రెబల్ ఎమ్మెల్యేలు

చెన్నై, ఆగస్టు 30 : పళనిసామి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు దినకరన్ సినీ పరిశ్రమను సైతం తెరమీదకు తీసుకువస్తున్నారు. తాజాగా బుధవారం దినకరన్‌ని తమిళ హీరో విశాల్ కలిసి గంటకు పైగా చర్చ జరిపారు. ఈ సమావేశం అనంతరం దినకరన్ మీడియాతో మాట్లాడుతూ విశాల్‌కు నాయకత్వ లక్షణాలున్నందున రాజకీయాలలోకి రావాలని కోరానని, ఈ మేరకు శశికళ మీద ఉన్న గౌరవంతో తనని వచ్చి కలిసాడని, త్వరలోని విశాల్ తమ వర్గంలో చేరే విషయమై సానుకూల ప్రకటన ఉండబోతోందని ప్రకటించారు. విశాల్-దినకరన్‌ల చర్చపై తమిళ రాజకీయ వర్గాలు వినూత్నంగా స్పందిస్తున్నాయి. స్టాలిన్‌తో కల్సి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాడనుకున్న దినకరన్ వ్యూహాత్మకంగా విశాల్‌ని తెరమీదకు తీసుకురావటంతో మరోమారు సరికొత్త రాజకీయాలకు తమిళనాడు వేదిక కానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 20 మందికి పైగా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకున్న నేపథ్యంలో మళ్లీ ప్రారంభమైన సంక్షోభాన్ని కొనసాగిస్తూ తన మద్దతుదారులందరిని పాండిచ్చేరిలో కేంపు రాజకీయాలు నిర్వహిస్తున్న దినకరన్ తాజాగా మరి 27 మంది వస్తున్నారన్న బాంబు పేల్చారు. దీంతో పళని, పన్నీర్‌లు అప్రమత్తమయ్యారు.

అయితే పళనిసామిని బల పరీక్షకు గవర్నర్ అంగీకరించడం లేదంటూ గురువారం రాష్ట్రపతికి ఫిర్యాదు చేసేం దుకు తన వర్గ సభ్యులను ఢిల్లీ తీసుకువెళ్లాలని దినకరన్ భావిస్తున్నారు. ఈ క్రమంలోనే వీరంతా పాండిచ్చేరి రిసార్ట్స్ నుంచి చెన్నై మీదుగా ఢిల్లీ వెళ్లనున్నారు.

లాటరీలు, బహుమతుల పేరిట అమాయకులను ముంచుతున్న మోసగాళ్లు

ఆశతో ఉన్నది పోగొట్టుకుంటున్న అత్యాశాపరులు

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: లాటరీలు, బహుమతులు, పేరిట కొందరు మోసగాళ్లు అమాయకులను నిండా ముంచుతున్న ఉదంతాలు ఎక్కువవుతున్నాయి. గడచిన నెల రోజుల వ్యవధిలో ఈ తరహా కేసుల్లో పదిమంది నేరగాళ్లు దొరికిపోగా ఇందులో నైజీరియన్లతోపాటు స్వదేశీయులు కూడా ఉండడం గమనార్హం. లాటరీలు, ఖరీదైన బహుమతులు వచ్చాయంటూ మోసగాళ్లు చేస్తున్న ఫోన్‌లకు స్పందిస్తున్న కొందరు అత్యాశపరులు లేనిదానికి ఆశపడుతూ ఉన్న దానిని కూడా పోగొట్టుకుంటుండడం గమనార్హం. ఇటువంటి ఘటనలపై పోలీసులు ప్రజలను పదేపదే హెచ్చరిస్తున్నా మోసగాళ్లు రెచ్చిపోతుండగా బాధితులసంఖ్య పెరిగిపోతుండడం విశేషం.

అమాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం మోసగాళ్లు వారిని మోసాలు చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో బాధితులు లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెను కా ముందు ఆలోచించకుండా మోసగాళ్లు చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండా మునుగుతున్నారు. తెలంగా ణతో పాటు ఉమ్మడి ఎపిలో ఈ తరహా మోసాలు చాలా కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ తరహా మోసాలపై సిఐడితో పాటు సైబర్ క్రైం, ఆయా జిల్లాల పో లీసులు ప్రత్యేకంగా వాల్‌పోస్టర్లు ఏర్పాటు చేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్య తగ్గడం లేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహించుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసే వారు ఎక్కువగా నైజీరియా దేశస్తులే వుండడం మరో విశేషం. ఇందులో కొందరు నైజీరియా నుంచే చక్రం తిప్పుతుండగా ఇంకొందరు ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతాలలో వుంటూ స్థానిక నేరగాళ్లతో మిలాఖత్ అవుతూ మోసాలు చేస్తున్నారు. ఈ మోసా లు చేసే వ్యక్తులు ముందుగా బల్క్ ఎస్‌ఎంఎస్‌లను దేశ వ్యాప్తంగా లక్ష మందికి ఒకేసారి పంపుతారు. మీకు విదేశీ లాటరీ వచ్చిందని, దీని విలువ కోటి రూపాయల ని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకు ఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది. ఈ లాటరీ, బహుమతిని తీసుకోవడానికి కొంత ఖర్చు అవుతుంద ని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్‌ఎంఎస్‌లను చాలా మంది నమ్మరు. కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్లు చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని త రువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా పలానా బ్యాంకుల్లో కొంత నగదు జమా చేయ ండని మోసగాళ్లు చెబుతారు. అయితే మోసగాళ్లు చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం. బ్యాంకుల్లో నగదు జ మా చేయడం వల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేస్తే మోసగాళ్లు ఎలాగూ పట్టుబడతారనే ఉద్దేశం తో చాలా మంది వారు సూచించినట్లుగా ఢిల్లీ, ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుల్లో నగదు జమ చేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్లు వెంటనే వాటి నుంచి నగదును డ్రా చేసేస్తుంటారు. ఒకసారి నగదు డ్రాచేసుకున్న తరువాత మోసగాళ్లు బాధితులకు మళ్లీమళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకు మించి నగదు పంపాలని కోరుతూ డబ్బులను తెప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో లాటరీలు, బహుమతుల విలువలను పెంచుతున్నారు. ఇది నిజమని నమ్ముతున్న బాధితులు ఐదారు నెలల పాటు మోసగాళ్లు చెబుతున్నట్లు ప్రతిసారి 25 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయలు పంపుతున్నారు. మొత్తం మీద ఒక్కో బాధితుడి నుంచి మోసగాళ్లు కనీస పక్షంలో ఐదారు లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు వసూలు చేస్తూ ఆనక సెల్‌పోన్లను స్విచాఫ్ చేస్తూ తప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించిన సొమ్ముతో నేరగాళ్లు జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్లను కూడా మారుస్తున్నారు. ఇక వీరి చేతిలో మోసపోయిన బాధితులు బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ తరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసులు కొంత అసహనంగా వున్నా చివరకు చేసేదిలేక కేసులు నమోదు చేస్తూ ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా నగరాలల్లో వుంటున్న నేరగాళ్లను అరెస్టు చేస్తున్నారు. వారిని ఇక్కడి కి తీసుకువస్తూ జైళ్లకు తరలిస్తున్నారు. అయితే వారి వద్ద నయాపైసా కూడా లేక పోవడంతో పోలీసులు బాధితులకు ఎలాంటి మేలు చేయలేక పోతున్నారు. ఈ తరహా మోసాలకు సంబంధించి మూడు రోజుల క్రితం సైబరాబాద్ పోలీసులు ఓ ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠాకు నాయకుడు నైజీరియాకు చెందిన గౌజ ఆరిస్టైడ్‌గా తేలింది. ఇతని ఆదేశాల మేరకు పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆనంద్ సగేషియా అనే మరో వ్యక్తి రంగంలో దిగి ఈ తరహా మోసాలు చేస్తున్నట్లు తేలింది. లాటరీల పేరిట అనేక మందికి ఫోన్ చేయగా ఇందులో హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు బుట్టలో పడ్డాడు. ఇతని నుంచి డబ్బులు వసూలు చేసేందుకు కావాల్సి న బ్యాంకు ఖాతాలను నైజీరియాకు చెందిన ఓమెకె ఎరిక్ టౌచుక్వు, ఒక్వెరుకు టౌచుక్వులు సహకరించారు. ఇలా నలుగురు మోసగాళ్లు కలిసి హైదరాబాద్‌కు చెందిన వైద్యుడిని లాటరీ పేరిట 21 లక్షల 95 వేల రూపాయలను ముంచారు. ఈ కేసులో నిందితులందరూ అరెస్టయినా బాధితుడికి నయా పైసా కూడా లభించలే దు. ఇక మరో ఘటనలో బుధవారం నాడు కోల్‌కతాకు చెందిన హంజా ఒత్కుం పురత్ అనే కేరళ మోసగాడిని సిఐడి అధికారులు అరెస్టు చేశారు. ఇతగాడు 2014 లో మహబూబ్‌నగర్ జిల్లా నారాయణ్‌పేట్‌కు చెందిన ఓ చిరు వ్యాపారిని మూడు నెలల వ్యవధిలో లాటరీ పేరిట 11 లక్షల రూపాయలు వసూలు చేసి ఫోన్ స్విచాఫ్ చేశాడు. ఈ కేసులో కూడా నిందితుడు అరెస్టయినా బాధితుడికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ఇంతకు ముందు నెలరోజుల వ్యవధిలో సిటీ సిసిఎస్ పోలీసులు ఈ తరహా మోసాలకు సంబంధించి ఆరుగురిని అరెస్టుచేయగా ఇందులో ముగ్గురు నైజీరియన్లు ఉన్నారు. ఈ కేసుల్లో కూడా బాధితులకు ఏమీ ఒరగలేదు. ఇటు వంటి ఘటనల్లో నిందితులు ఏడాది తరువాత కానీ దొరకడం లేదు. విదేశాల్లో వుంటున్న వారు అసలు దొరకడం లేదు.

లాటరీలు, బహుమతుల పేరిట వచ్చే ఫోన్లు, ఎస్‌ఎంఎస్‌లను నమ్మవద్దు: సిసిఎస్ పోలీసుల స్పష్టీకరణ

ఇదిలావుండగా లాటరీలు, బహుమతుల పేరిట వచ్చే ఫోన్లు, ఎస్‌ఎంఎస్‌లను ప్రజలునమ్మవద్దని సిసిఎస్ పోలీసులు చెబుతున్నారు. ఇటువంటిఫోన్లు, ఎస్‌ఎంఎస్‌లు మోసపూరితమైనవని తమతోపాటు అన్ని విభాగాల పోలీసులు ఎప్పటి నుంచో చెబుతున్నా చాలా మంది ఇప్పటికీ వీటిని నమ్మకుండా మోసగాళ్ల వలలో చిక్కుకుని నిండా మునుగుతున్నారని వారువాపోయారు. ఈ తరహా ఘటనల్లో మోసపోయిన వారికి తాము ఏమీచేయలేక పోతున్నామని వారు చెబుతున్నారు. మోసాలు చేస్తున్న నేరగాళ్లు మోసం ద్వారా వచ్చిన డబ్బులతో జల్సా చేస్తూ అంతా ఖర్చు చేసేస్తుండడం వల్ల వారి వద్ద ఒక్కరూపాయి కూడా ఉండడంలేదని, తాజా ఘటనల నేపథ్యంలోనైనా ప్రజలు ఈ తరహా ఫోన్లు, ఎస్‌ఎంఎస్‌లపట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సిసిఎస్ పోలీసులు కోరుతున్నారు.

గ్యాంగ్ రేప్ కేసులో ఐజి, డిఎస్పీ సహా

8మంది పోలీసు అధికారుల అరెస్ట్

కస్టడీలోని ప్రధాన నిందితుల మరణంపై అనుమానాలు



బుధవారం సిట్ అరెస్ట్ చేసిన సిమ్లా పోలీసుల అధికారులు

సిమ్లా,ఆగస్టు 30 : హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఓ గ్యాంగ్ రేప్ ఘటన అనూహ్యంగా పోలీసుల మెడకు చుట్టుకుని ఎనిమిది మంది పోలీసు అధికారులను అరెస్టు చేసే పరిస్థితికి దారి తీసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిమ్లా జిల్లా, కొట్‌ఖైల్‌లోని ఓ పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిపై జూలై 4వ తేదీన అత్యాచారం, హత్య జరిగాయి. బాలిక శవాన్ని సమీప అటవీ ప్రాంతంలో గుర్తించిన స్థానికులు చేసిన ఆందోళనలు తీవ్రరూపం దాల్చి, సిమ్లా వ్యాప్తంగా ప్రదర్శనలు సాగాయి. దీంతో దిగి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ పోలీసు అధికారి జహూర్ జైదీ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసి విచారణచేపట్టింది. దర్యాప్తు బృందం విచారణలు జరుగుతున్న నేపథ్యంలో కోట్‌ఖై పోలీసులు ఈ కేసులో ప్రధాన నిందితులైన సూరజ్ సింగ్‌తో పాటు రాజేంద్ర సింగ్, మరి నలుగురిని అదుపులోనికి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయటంతో సూరజ్ సింగ్ కోట్‌ఖై పోలీస్ ఠానాలో జూలై 18నమరణించాడు. ఈ లాకప్ డెత్‌పై మరో విచారణ ప్రారంభం కాకమునుపే మరో ప్రధాన నిందితుడు రాజేంద్రసింగ్‌సైతం వంటి మీద అనేక గాయాలతో చనిపోవటంతో అనేక అనుమానాలకు తావిచ్చింది. పోలీసులే వీరి ఇద్దరినీ చంపేసారని ఆరోపణల పరంపర కొనసాగుతున్న క్రమంలో ఐపిఎస్ అధికారి జైదీ విచారణ పూర్తి చేసి తన నివేదికని ప్రభుత్వంకు అందించారు. కస్టడీలో ఉన్న నిందితులు చనిపోవటానికి కేసు సిట్‌కు అందించేందుకు కన్నా ముందు విచారణ ప్రారంభించిన స్థానిక డిఎస్పీ మనోజ జోషితో పాటు ఐజిస్థాయి అధికారి మరోఆరుగురు పోలీసు అధికారులు కార ణమని తేల్చిచెప్పింది. ఈనివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవటం ప్రారంభించిన అధికారులు ఐజి,డిఎస్పీ సహా ఎనిమిదిమంది పోలీసు అధికా రులపై హత్యకేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి జైలుకు పంపారు. బాలిక అత్యాచార కేసులో మిగిలిన నిందితులపై విచారణసాగుతుందని, కస్టడీలో ఉన్ననిందితులు మరణించిన వ్యవహారంలోనే పోలీసుఅధికారుల ను అరెస్టు చేసినట్లు సిమ్లా రాష్ట్ర ప్రధాన పోలీసు కార్యాలయ అధికారులు మీడియాకు చెప్పారు.

మాజీ సైనికులకు ఆహ్వానం



సైనిక వ్యవస్థమరింత పటిష్టతకు సంస్కరణలు వేగవంతం

షెకాట్కర్ కమిటీ సిఫార్సుల అమలుకు కేబినెట్ ఆమోదం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసికి ప్రత్యేక కోటా కేటాయింపు

పెద్ద కార్లు, విడి భాగాలపై జిఎస్‌టి 15% నుంచి 25%కు పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : భారత సైనిక వ్యవస్థని మరింత పటిష్టం చేసేందుకు వారిలో పోరాట సామర్థ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ లెఫినెంట్ జనరల్ డిబీ షెకాట్కర్ కమిటీ చేసిన 99 సిఫార్సులలో 65% సిఫార్సులను అమలు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు. బుధవారం కేంద్రకేబినెట్ సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన మీడియాకు వెలువరిస్తూ 2019 చివరి నాటికి షెకాట్కర్ కమిషన్ సిఫార్సులన్నింటిని అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్కరణల అమలులో భాగంగా తొలి విడతగా 57 వేల మంది మాజీ సైనికులను తిరిగి రక్షణ వ్యవస్థలోనికి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అంతే కాకుండా యుద్ధ సామర్థ్యం పెంచుకొనేందుకు, రక్షణ రంగ ఖర్చులను నియంత్రించుకునేందుకు చేసిన సిఫార్సుల అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నలిచ్చినట్లు చెప్పారు జైట్లీ. అలాగే బీమా కంపెనీలలో, బ్యాంకులతో సహా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో నియా మకాల ప్రక్రియలలో రిజర్వేషన్ ప్రక్రియ సమ తూల్యతను పాటించేలా ఆర్థికంగా వెనుకబాటు తరగతి (ఓబిసి)కి ప్రత్యేక కోటాని అమలు చేయా లని కేంద్రం నిర్ణయించినట్లు వివరించారు. భారత ఎన్నికల సంఘం పలు దేశాల ఇంటిలిజన్స్ ఏజన్సీలతో ఎన్నికలవ్యవస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలకు ఆమోదముద్ర వేసినట్లు చెప్పారు. అలాగే రానున్న దీపావళి పండుగతో పాటు భారత్-కెనడా సంబంధాలపై రెండుస్మారక పోస్టల్ స్టాంపులు విడుదల చేయనున్నట్లు జైట్లీ తెలిపారు. ఇటీవల ప్రధాని ఇజ్రాయిల్ పర్యటన సందర్భంగా పారిశ్రామికాభివృద్ధి పరిశోధన, సాంకేతిక నవీకరణలు తదితర అంశాలపై కుదుర్చుకున్న పలు ఒప్పందాలను, బ్రెజిల్ పర్యటనలో జెబూ ఆవుల సంతతి అభివృద్ధికి సంబంధిత ఒప్పందాలపైనా మంత్రి వర్గం ఆమోదాన్ని తెలియ జేసిందని చెప్పారు.

వీటితో పాటు మయన్మార్, భూటాన్ తదితర ప్రాంతాలలో భూకంపాల ప్రభావంతో దెబ్బతిన్న గోపురాల పునరుద్దరణ ఒప్పందాలను అమలు చేసేందుకు వీలుగా ఆమోదాన్ని తెలి పినట్లు జైట్లీ మీడియాకు వివరించారు. ఇటీవల అమలు చేసిన జిఎస్‌టి చట్టం ప్రకారం మధ్య తరహా, పెద్ద కార్లు, వాటి విడి భాగాలపై ఇప్పటి వరకు ఉన్న 15% పన్నును 25%కు పెంచాలన్న నిర్ణయానికి సైతం కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్న లిచ్చినట్లు చెప్పారాయన.

ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వ శిక్షణపై రాజుకుంటున్న వివాదం

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి


ఐఎంఎ, జూడా, ఆయుష్ వైద్యులు

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి చట్టబద్ధత కల్పి స్తామని తెలంగాణ, ఎపి ప్రభుత్వాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారుతోంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ), జూనియర్ డాక్టర్ల అసోసియేషన్, ఆయుష్ వైద్యుల సంఘం డిమాండ్ చేశాయి. ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ, సర్టిఫికెట్లు జారీతో సమాజంలో వైద్య రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తే ఎంబీబీఎస్, ఎండీ వైద్యులకు అభ్యంతరం ఏమిటని ఆ సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ, వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ లేనటువంటి 108అత్యవసర సిబ్బంది (డ్రైవర్, టెక్నీషియన్)లు ఆకస్మిక పరిస్థితులలో డెలివరీలు చేయడంలేదా ? అలాంటిది ఆర్ఎంపీ, పీఎంపీలకు సరైన శిక్షణ, తగిన పారితోషికం ఇచ్చి వారి సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి ందేనని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. క్వాలిఫైడ్ డాక్టర్లు ఫీజుల రూపంలో రూ. కోట్లు డొనేషన్లు చెల్లించి ఎంబీబీఎస్ పూర్తి చేస్తున్నారనీ, వీరంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కాదా ? అని గుర్తు చేశారు. క్వాలిఫైడ్ వైద్యులలో చాలామంది గ్రామీణ ప్రాంతాలలో జన్మించిన వారేననీ, వారి తల్లిదండ్రులకు వైద్యసేవలు అందించింది ఆర్ఎంపీ, పీఎంపీలు కాదా అని పేర్కొన్నారు. ఇదిలాఉండగా, ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడాన్ని వ్యతిరేకిస్తున్న ఐఎంఎ వైద్యులు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వైద్యులుగా చెలామణి అవుతున్న ఆర్ఎంపీ, పీఎంపీలు నర్సి ంగ్ హోంలు, ప్రైవేటు ఆసుపత్రుల నుంచి కమిషన్లు తీసుకుంటూ రోగులను ఆయా ఆసుపత్రులకు పంపిస్తున్నారనీ, అలాంటిది వారికి చట్టబద్ధత ఎలా కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీకి వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో వైద్యుల పేరిట ఆర్ఎంపీ, పీఎంపీలు ఆపరేషన్ల పేరిట ఎంతోమంది ప్రాణాలను సైతం తీశారనీ, వీటిపై కేసులు కూడా నమోదైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. సరైన శిక్షణ, విద్యాభ్యాసం లేకుండా, తమకున్న కొద్దిపాటి అనుభవంతో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించి బాధ్యతలు అప్పగిస్తే శాంతిభద్రతల సమస్యలు సైతం తలెత్తుతాయని పేర్కొన్నారు.

నా వర్గానికి టిక్కెట్లివ్వకుంటే పోటీ చేయను

కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు హిమాచల్ సిఎం వీరభద్ర సింగ్ హెచ్చరిక

అవసరమైతే పార్టీ నుంచి వెళ్లి పోతానని వెల్లడి



హిమాచల్ సిఎం వీరభద్రసింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : అసలే ఇబ్బందుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా హిమాచల్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ పార్టీకి గుడ్‌బై చెప్తానంటూ అధినేత్రి సోనియా గాంధీకి హుకుం జారీ చేసారు. ఇటీవల ఓ కోర్టు కేసు పని నిమిత్తం ఢిల్లీ వచ్చిన ఆయన సోనియాగాంధీని కలిసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. అయితే ఎఐసిసి ప్రతినిధులుఎవ్వరూ స్పందించకపోవటంతో సిఎం పలు మార్లు అధ్యక్షురాలి ఇంటికి వెళ్లి వెనుదిరగాల్సి వచ్చింది. త్వరలో హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ టిక్కెట్ల పంపిణీలో ఖచ్చితంగా తన అభిప్రాయాన్ని పరిగణలోనికి తీసుకోవాలని ప్రకటించారు. అయితే సిఎం ప్రకటనలపై విభేదించిన హిమాచల్ పిసిసి ఛీఫ్ సుఖ్వీందర్ సింగ్ అధినేత్రి నిర్ణయం మేరకు అభ్యర్థులెవరో తను నిర్ణయించబోతున్నట్లు మీడియా సమావేశాలలో చెప్పుటంతో సిఎం గత వారం సోనియాకు సుదీర్ఘ లేఖరాస్తూ తక్షణమే పిసిసి చీఫ్ సుఖ్వీందర్‌ను తొలగించి ఆతని స్థానంలో ఆశాకుమారిని నియమించాలని కోరారు. అయితే తనకు వ్యతిరేకంగా సిఎం లేఖ రాయటంపై సుఖిందర్ మండి పడుతూ, ఇలాంటి గిల్లికజ్జాల వ్యవహారం వల్లనే సోనియా అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చేందుకు నిరాకరించిందని ఎద్దేవా చేసారు. దీంతో వీరభద్రసింగ్, సుఖ్వీందర్‌ల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఇప్పటికే 37 మంది సభ్యులలో 29 మంది సభ్యులు వీరభద్రసింగ్ వెంటే ఉంటామని ప్రకటనలు చేయటంతో ఎన్నికలలో తన వర్గం వారికి టిక్కెట్లు నిరాకరిస్తే తను పోటీనుంచి తప్పుకుంటానని, అవసరమైతే పార్టీని వీడేందుకు సిద్దమేననిఅధిష్టానాన్ని హెచ్చరించారు సిఎం. ముఖ్యమంత్రే పార్టీ నుంచి పోటీకి దిగకుంటే తాము సైతంపోటీలో ఉండబోమంటూ పలువురు మంత్రులు, శాసనసభ్యులు ప్రకటించడంతో అధిష్టానం పరిస్థితి చక్కదిద్దే పనిలో పడ్డట్టు కనిపిస్తోంది.

బలహీన వర్గాలకు 'చంద్రన్న పెళ్లి కానుక'

కాపు విద్యార్థులకు బిసిల తరహాలో స్కాలర్‌షిప్‌లు

బిసి కుటుంబాల్లో పెళ్లికి రూ.25వేల ఆర్థికసాయం

ఏటా 40వేల పెళ్లిళ్లకు సహాయం

చేతివృత్తుల వారికి ఆదరణ పథకంతో పనిముట్లు

వరాలు ప్రకటించిన ఎపి సిఎం చంద్రబాబు



బుధవారం విజయవాడలో బిసిల అభివృద్ధిపై సమీక్ష జరిపిన ఎపి సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు30 ప్రభాతవార్త: దశాబ్దాలుగా దగాపడ్డ బిసిలకు తమ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, వారి సంక్షేమమే తమ ధ్యేయమని, కాపుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాపు సామాజిక వర్గానికి, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వరాలు ప్రకటించారు. బుధవారం తన కార్యాయలంలో ఏర్పాటు చేసిన బిసి ఫెడరేషన్లు, కాపు, బ్రహ్మణ కార్పొరేషన్ల సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ బలహీన వర్గాల కుటుంబాలకు చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని ప్రకటించారు. ఈ వివాహకానుక కింద తమ ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.25వేల వంతున పెళ్లిఖర్చులకు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆదరణ పథకం ద్వారా బలహీన వర్గాల వారం దరికీ అత్యంత అధునాతన పనిముట్లు ఇవ్వను న్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. బిసిల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు వృత్తినైపుణ్యానికి శిక్షణనిస్తూ సహకారం అందజేస్తునానమని తెలిపారు. గుర్తు చేత గతంలో ఏ ప్రభుత్వమూ వారి సంక్షేమం ఊసెతత్తలేదని, తాము కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. కాపు విద్యార్థులందరికీ బీసీల మాదిరిగానే స్కాలర్ సిప్‌లు ఇవ్వడానికి నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బీసీ ఫెడరేషన్ ద్వారా ఐదు గురితో కూడిన గ్రూప్‌నకు రూ.10లక్షల వంతున యూనిట్ ఖరీదుతో స్వయం ఉపాధి పథకాలు చేపట్టే ప్రతిపాదనకు ఆమోదం తెలుపు తున్నట్లు ఇందుకోసం జీవో ఇస్తామని సిఎం చంద్రబాబు నాయుడు వివరించారు. ఎక్కడ సంక్షేమ పథకాలు అవసరమవుతాయో అక్కడ అమలు చేస్తామని, కచ్చితంగా పథకాల ఫలితాలు చివరి లబ్దిదారుని వరకూ చేరాల్సిందేనని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలును తాను తరచూ సమీక్షిస్తానని, ఈ పథకాలను సక్రమంగా అమలుచేయాలని, ఫలప్రదం కావాలని ఆదేశించారు. అభివృద్ధి పథకాల అమ లులో ఫలప్రదంకావాలని ఆదేశించారు. అభివృద్ధి పథకాలు అమలులో మరింత సమన్వయంతో ముందుకు సాగాలని చంద్రబాబు కోరారు. సమాజంలో ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో ఉన్న బీసీలకు ఆదరణ పథకం ద్వారా తాము ఇస్తున్న చేయూతతో వారి సామాజికవర్గాలు బాగుడపాలని, ఆర్థిక కార్యాకలాపాలు పెరగాలని అన్నారు. కాపు కార్పొరేషన్‌కు రూ.1000కోట్లు, స్కాలర్ షిప్‌లు రూ.1474.75కోట్లు, వసతి గృహాలకు రూ.845కోట్లు, బీసీ ఫెడరేషన్లకు రూ.300కోట్లు, స్వయం ఉపాధికి రూ.366కోట్లు మొత్తం రూ.5013.50కోట్లు కేటాయించినట్లు వివరించారు.

2017-18లో 8,80,000 మంది బిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు

2017-18లో 8,80,000మంది బిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయిచుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటిదాకా 6,77,976మంది విద్యార్థులు నమోదు చేయించుకున్నా రన్నారు. 2017-18లో 3,30,000మంది ఈబీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలివ్వాలని లక్ష్యం నిర్ధేశించుకున్నామని చెబుతూ ఇప్పటి దాకా 2,34,132మంది ఈబీసీ విద్యార్థులు నమోదు చేయించుకున్నట్లు విరవించారు. బిసిలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ రూ.274.50కోట్లు కేటాయించగా, రూ.137.25కోట్లు రెండు విడతలుగా విడుదల చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆగస్టు 16దాకా అరియర్స్ కోసం రూ.76.35కోట్లు వ్యయం చేశామని చెప్పారు. ఇప్పటిదాకా 487.92కోట్లు విడుదల చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. మొత్తం 4,83,714మంది బిసి విద్యార్థులు లబ్ది పొందారన్నారు. పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ కింద 3,77,510మంది విద్యార్థులు లబ్ది పొందారన్నారు. ట్యూషన్ ఫీజురీఇంబర్స్‌మెంట్ కింద రూ.1042కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, రూ.521కోట్లు విడుదల చేశామన్నారు. ఈబీసీలకు ట్యూషన్ ఫీరీయింబర్స్‌మెంట్ కింద బడ్జెట్‌లో రూ.432.50కోట్లు కేటాయించగా రెండు విడతలుగా రూ.216.37కోట్లు విడుదల చేశామని, రూ.216.14కోట్లు అరియర్స్ విడుదల చేశామన్నారు. లక్షా 24వేల 595మందికి లబ్ది చేకూరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇదిలా ఉంటే బ్రహ్మణ కార్పొరేషన్ రూపొందించిన పథకాల కరదీపికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎం అదనపు కార్యదర్శి గిరిజాశంకర్, విద్యాశాఖ కార్యదర్శి ఉదయలక్ష్మీ, కాపు, బ్రహ్మణ కార్పొరేషన్ల ఛైర్మన్లు సిహెచ్ రామానుజయ, వేమూరి ఆనందసూర్య, బిసి ఫెడరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్ పాతబస్తీలో పర్యటన చేస్తున్న సిపి మహేందర్‌రెడ్డి జనార్ధన్‌రెడ్డి తదితరులు

రైతులకోసం కొత్త పథకాలు

శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్

హైదరాబాద్, అగస్టు 30, ప్రభాతవార్త: రైతులకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కొత్త పథకాలను ప్రవేశపెడుతోందని శాసనమండలి ఛైర్మన్ కె స్వామిగౌడ్ అన్నారు. తద్వారా అవి రైతులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని చెప్పారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరుగున్న తెలంగాణ ఉద్యాన మహోత్సవం నాల్గవ రోజైన బుధవారం శాసనమండలి ఛైర్మన్ వివిధ రకాల స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవాసుల కోసం అమలు చేస్తున్న అర్బన్ ఫార్మింగ్ ద్వారా కూరగాయలను పెంచడం అనేది మంచి కార్యక్రమని వ్యాఖ్యానించారు. పట్టు పరిశ్రమ కూడా తెలంగాణలో విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్వామిగౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే ఆగ్రోస్ ఛైర్మన్ కిషన్‌రావు ఉద్యాన ప్రదర్శనను సందర్శించారు. అదేవిధంగా వివిధ పాఠశాలలు, కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ఉద్యాన మహోత్సవానికి తరలివచ్చారు. అంతేకాకుండా రాష్ట్రంలోని కరీంనగర్, మంచిర్యాల, సిరిసిల్లా, సిద్ధిపేట్, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ తదితర జిల్లాల నుండి పలువురు రైతులు ఈ ప్రదర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగు, పాలీహ ౌస్‌ల్లో జర్బారా, కార్నేషన్ పూలసాగు, పట్టు పురుగుల పెంపకం, మల్బరీ సాగుపై శిక్షణ ఇచ్చారు. వీటితోపాటు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యాన శాఖ ద్వారా అమలు పరుస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. కాగా ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ మహోత్సవాన్ని ఒక రోజు అనగా సెప్టెంబర్ 1వ తేదీ వరకూ పొడిగించినట్లు ఉద్యాన శాఖ అధికారులు ప్రకటించారు.

మంత్రి కెటిఆర్‌ను కలిసిన రిథమిక్ జిమ్నాస్టిక్స్ జాతీయ ఛాంపియన్

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: రిథమిక్ జిమ్నాస్టిక్ జాతీయ చాంపియన్ మేఘనారెడ్డి బుధవారం మంత్రి కెటిఆర్‌ను కలిసింది. జాతీయ క్రీడల్లో మేఘనరెడ్డి రిథమిక్ జిమ్నాస్టిక్స్‌లో బంగారు పథకం సాధించారు. తన తదుపరి లక్ష్యం కామన్‌వెల్త్ గేమ్స్ తరుపున బంగారు పథకం సాధించడమే లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. దీని కోసం దేశ విదేశాల్లో శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందని, దీనికి ఆర్థిక సహాయం అందించాలని మంత్రిని కోరారు. తదుపరి శిక్షణ కోసం సాధ్యమైనంత మేరఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామి ఇచ్చారు. ఈ సందర్భంగా మేఘనారెడ్డికి ఒక జ్ఞాపికను అందించారు. దీని కోసం తల్లిదండ్రులు చేస్తున్న కృషిని అభినందించారు.

బెటర్ లక్ నెక్స్ట్ టైమ్: పివి సిందుకు కెసిఆర్ సత్కారం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు30: ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు,కోచ్ గోపిచంద్‌తో కలిసి బుధవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలిశారు. సింధు, గోపిచందన్‌ను సిఎం కెసిఆర్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రపంచ బా ్యడ్మింటన్ చాంపియన్‌షిప్ ఫైనల్ పోటీలో కొద్దిలో ఓడిపోయినా మంచి ప్రతిభ కనబరిచిందని పివి సింధూను కొనియాడిన సిఎం ఆమెకు 'బెటర్ లక్ నెక్స్ట్ టైమ్, ఆల్ ది బెస్ట్' అని తెలియజేశారు.

ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 'ఫ్రీడం స్వయం ఉపాధికి కుకరీ శిబిరం'

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఎన్టీఆర్ ట్రస్టు, ఫ్రీడం రిఫైండ్ సన్‌ప్లవర్ అయిల్‌తో కల్సి ఫ్రీడం స్వయం ఉపాధికి కుకరీ శిక్షణా శిభిరాన ఇన నిర వ్రహించిందని, దీనికి అపూర్వమైన స్పందన లభించిందని ఎన్టీఆర్ ట్రస్టు కార్యనిర్వహణాధికారి టి. విష్ణువర్ధన్ తెలిపారు. ఈశిభిరంలో పాల్గొన్న అభ్యర్థులకు వినోదంతోపాటుగా ఉత్సాహాన్ని అందించేరీతిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ, హైదరాబాద్‌లో ప్రారంభం ఈ శిభిరాన్ని ఏపితోపాటుగా తెలంగాణలోని పలు జిల్లాల్లో నిర్వహించడానికి ప్రణాళికలు చేశామన్నారు.

నోట్ల రద్దుతో సాధించిందేమిటి..?

సిపిఐ నేత సుధాకర్‌రెడ్డి సూటి ప్రశ్న

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: నల్లధనం వెలికితీత, బోగస్ నోట్ల కట్టడి పేరుతో రూ. 1000, రూ.500 నోట్లను రద్దు చేసి ఏమి సాధించారని సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రద్దైన కరెన్సీలో ఇప్పటివరకు 99 శాతం కరెన్సి వెనక్కి వచ్చిందని ఆర్‌బిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నోట్ల రద్దుతో కేంద్రం సాధించిందేమటని ఆయన ప్రశ్నించారు. దేశంలో అవినీతి, నల్లధనం నిర్మూలనే లక్ష్యంగా నోట్ల రద్దు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొన్నదని ఆర్బీఐ గణాంకాల ప్రకారం 90 శాతం రద్దైన కరెన్సి ఆర్బీఐకి చేరిందని 8,900 కోట్లు వెనక్కి రావాల్సి ఉందని ఇందులోనూ 50 శాతానికి పైగా ఎన్ఆర్ఐలు సకాలంలో డిపాజిట్ చేయలేక పోయారని పేర్కొన్నారు. పేదలు కష్టించి సంపాయించిన డబ్బును తీసుకోడానికి కేంద్రం నిరాకరించిందన్నారు. 99 శాతం డబ్బు తిరిగి వచ్చినపుడు ప్రభుత్వం క్లెయిమ్ చేసిన నల్లధనం ఏమయ్యిందని ఆయన ప్రశ్నించారు.

అభివృద్ధి పథకాలు సకాలంలో పూర్తయితే ప్రజలకు మేలు

కేంద్ర అటవీ పర్యావరణ శాఖ రీజనల్ ఆఫీసర్ రామ్‌గోపాల్‌రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 30 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయితే ప్రజలందరికి మేలు జరుగుతుందని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ రీజనల్ ఆఫీసర్ రామ్‌గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అరణ్యభవన్‌లో బుధవారం ప్రాజెక్టులు, అటవీ అనుమతుల తాజా స్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర భ్ంగా ఆయన మాటా ్లడుతూ వివిధ ప్రాజెక్టుల కోసం నెలల తరబడి ఆలస్యం చేస్తే ప్రయోజనం చేకూరదన్నారు. రోడ్లు భవనాలు, విద్యుత్, సింగరేణి, సాగునీటి ప్రాజెక్టులు, గిరిజన అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన 179 పనులకు మొదటి అనుమతులు వచ్చినా తదుపరి చేపట్టాల్సిన చర్యల్లో జాప్యం వల్ల తుది అనుమతులు నిలిచిపోయాయన్నారు. శాఖల వారిగా సమీక్ష తరువాత మూడు నెలల్లో అన్ని పనులు పూర్తి చేసి తుది అనుమతులకు నివేదికలు పంపుతామన్నారు. సెప్టెంబరు నెలాఖరులో మరోసారి అనుమతుల పురోగతిపై సమీక్షిస్తామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. చిన్న చిన్న కారణాల వల్ల అనుమతుల్లో జాప్యం వల్ల ప్రాజెక్టుల టార్గెట్ నెరవేరదన్నారు. క్షేత్ర స్థాయిలో అటవీ అధికారులు కూడా తమ పరిదిలో సొంతంగా నిర్ణయం తీసుకోవటం వల్ల, సంప్రదింపులు, టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులను ఫాలోఅప్ చేయడం వల్ల జాపాన్ని నివారించవచ్చన్నారు.

రెండవ దశ కోసం అనుమతులు: వ్యాప్తంగా ఇప్పటి వరకు 263 ప్రాజెక్టు పనులకు రెండవ దశ అనుమతులు లభించినట్లు రామ్‌గోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో రోడ్లకు సంబంధించిన పనులు 51, ఇరిగేషన్ 46, విద్యుత్ 27, మిషన్ భగీరథ 11 పనులు ఉన్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ ఏర్పడిన మూడు సంవత్సరాల కాలంలో 37 ప్రాజెక్టులకు ప్రభుత్వం తుది అటవీ పర్యావరణ అనుమతులు కేంద్రం నుంచి సాధించటం గొప్ప విషయమన్నారు.

మాజీ ఐపిఎస్ అధికారి రామకృష్ణారావు మృతికి సిఎం సంతాపం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు30: మాజీ ఐపిఎస్ అధికారి డివిఎల్ఎన్ రామకృష్ణారావు మృతికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ రరావు సంతాపం తెలిపారు. ఆయన గతంలో ప్రింటింగ్ స్టేషనరీ డైరెక్టర్‌గా, నగర పోలీసు అదనపు కమిషనర్‌గా, ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ డిజిపిగా, ఇండియన్ హిమాలయన్ మౌంటేనరింగ్ ఫౌండేషన్ చైర్మన్‌గా విదులు నిర్వహించారు. ఆయన అంత్యక్రియలు పోలీస్ లాంచనాల ప్రకారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్‌ను ఆదేశించారు.

పేద బ్రాహ్మణులకు ఉచిత ఆరోగ్య బీమా

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమపరిషత్ నాలుగు లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్న నిరుపేద బ్రాహ్మణులకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించనుంది. ఈమేరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను కూడా జత పరచాలనీ, మిగతా అన్నివివరాలకు తెలంగాణబ్రాహ్మణ సంక్షేమపరిషత్‌వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు.

భూ సర్వేకు వ్యతిరేకంగా టిడిపి ఆందోళనలు

- మంత్రుల ఇష్టానుసారమే రైతు సమన్వయ సమితిలు ఏర్పాటని ఆక్షేపణ!

- పటేల్, పట్వారీ వ్యవస్థను దొడ్డిదారిన మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుందని మండిపాడు!!

హైదరాబాద్, ఆగష్టు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత ్మకంగా గ్రామల్లో చేపట్టనున్న సమగ్ర భూసర్వేతో రైతులకు తీవ్ర నష్టం జరగ నుందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఆక్షేపిస్తోంది. మంత్రుల ఇష్టానుసారంగా టిఆర్ఎస్ అను కూలురైన రైతులతోనే ఈ సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తారనీ..తద్వారా ఆయా గ్రామాల్లో వందలాది రైతు కుటుంబాలను తమ చెప్పుచేతుల్లో ఉంచుకోవాలనే కుట్ర ఇందులో దాగి ఉందని ఆపార్టీ రాష్ట్ర నేతలు చెబుతున్నారు. ప్రధానంగా స్వర్గీయ ఎన్‌టి.రామారావు రద్దు చేసిన తెలంగాణ గ్రామాల్లోని పటేల్, పట్వారీ వ్యవస్థను తిరిగి దొడ్డిదారిలో ప్రవేశపెట్టే కుట్రకు సిఎం కేసిఆర్ తెరలేపారని వారు ధ్వజమెత్తుతున్నారు. ఈవిషయాలను క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించేందుకు ఇక దశల వారీగా కార్యక్రమాలు చేపట్టేందుకు..మరోవైపు న్యాయపరంగా కూడా దీనిపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 39కి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సిద్ధపడుతోన్నారు. ఈమేరకు బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో టి.టిడిపి రాష్ట్ర అద్యక్షులు ఎల్. రమణ అధ్యక్షతన జరిగిన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు..రాష్ట్ర ముఖ్యనేతల సమావేశంలో కూడా చర్చించారు. ప్రధానంగా భూముల క్రమబద్దీకరణ, వివాదాలను పరిష్కరించడం, కొత్త సర్వే నెంబర్లు ఇవ్వడం వంటి భూసమస్యల కోసమని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతు సమన్వయ సమితిలను ప్రభు త్వం వేస్తోంది. గ్రామస్థాయిలో 15 మంది, మండల స్థాయిలో 24 మంది, జిల్లాస్థాయిలో 23 మంది రాష్ట్రా స్థాయిలో 42 మంది సభ్యులతో ఈ రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తామంటున్నారు. అయితే ఈ సమితిలో టిఆర్ఎస్ కార్యకర్తలే ఉంటారని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదని టిటిడిపి నేతలు అంటున్నారు వీరికి విస్తృత అధికారాలను ఇవ్వనున్నారనీ, ఈప్రక్రియను జీవో 39 ద్వారా రైతుల హక్కులతో చెలగాటం ఆడటాఇనికి ప్రభుత్వం తెరలేపిందని వారు మండిపడుతోన్నారు. దీనివల్ల రాజ్యాంగం ద్వారా రైతులకు వచ్చిన ఆస్తి హక్కును టిఆర్‌ేస్ కార్యకర్తలు నిర్ణయించబోతున్నారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టం రాష్ట్రంలో ఉందని, ఇదేకాక కేంద్ర, రాష్ట్ర చట్టాలున్నాయనీ, వీటన్నింటికి తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.39 కాలరాస్తుందంటున్నారు. దివంగత ఎన్టీఆర్ భూమి శిస్తును, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి..తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన పొగిడిన వారిలో ఇప్పటి సిఎం కేసిఆర్ కూడా ఉన్నారని వారు గుర్తు చేస్తున్నారు. ఈదశలో 39 జీవో ద్వారా మళ్లీ కొత్త పటేల్, పటా ్వరీ వ్యవస్థ వస్తుందనే భయం రైతుల్లో నెలకొందంటున్నారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతుల భూముల్లోకి తొంగిచూడటమే కాక, చొరబడి రెవెన్యూ రికార్డులను సవరించే అధికారం ఈజీవోలో కల్పించారని, ఇంత అధికారం ఇస్తున్న రైతు సమన్వయ సమితిలోని సభ్యుల అర్థతేమిటంటే గ్రామంలో కొంతభూమి ఉంటే చాటునంటున్నారు. అదీగాక టిఆర్ఎస్ కార్యకర్త అయి ఉంటే చాలుననీ లోపాయికారి విషయమన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని, గతంలో పటేల్, పట్వారీల ఇళ్ల చుట్టూ తిరిగిన చిన్న, సన్నకారు రైతులు ఇప్పుడిక రైతు సమన్వయ సమితిలో సభ్యుల ఇండ్ల చుట్టూ తిరిగే పరిస్థితులు రాబోతున్నాయని అనుమానాలు వ్యక్తం అవుతోన్నాయి. క్యాబినెట్ నిర్ణయం కాకుండా ముఖ్యమంత్రి నామినేట్ చేస్తారనీ జీవో 39లో ఇచ్చారనీ ఇలా నామినేట్ చేసి రైతు సమన్వయ సమితి వేయడం వల్ల రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టం ఏమౌతుంది? రెవెన్యూ రెన్యూవల్స్ ఏమవుతాయి? డిఐఎల్ఆర్‌పిఎంపి పథకం కింద భూరికార్డులను డిజిటలైజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని టిటిడిపి నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ హయాంలో భూభారతి పేరుతో నిజామాబాద్‌లో జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టును ప్రారంభించి రూ.కోట్లు ఖర్చు చేశారని దీని ఫలితమేమిటో తెలియదన్నారు. ఇప్పుడు ఆ భూభారతి కార్యక్రమాన్ని టిఆర్ఎస్ భారతిగా చేయబోతున్నారనీ, డిఐఎల్ఆర్ఎంపి కిందవచ్చే నిధులను కూడా రైతు సమన్వయ సమితిత ద్వారా ఖర్చు చేయిస్తామంటున్నారన్నారు. 15 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామంలోని వందలాది మంది రైతుల జాతకాన్ని రాస్తామనడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, ఈ రైతు సమన్వయ సమితిలు ఆచరణలోకి రావడం వల్ల సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, జెడ్పీటిసిల పరిస్థితి మరింత ఆగమ్యగోచరంగా మారనుందనే ఆందోళనను వ్యక్తం అవుతోంది. కలెక్టర్లను నామమాత్రం చేస్తూ 31 జిల్లాలకు ఇన్‌ఛార్జీ మంత్రులను పెడుతున్నామని జీవోలో చెప్పారనీ సెప్టెంబర్ 9 లోపు రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారనీ, గ్రామ, మండల, జిల్లా రైతు సమస ్వయ సమితిల కోఆర్డినేటర్‌లన కూడా మంత్రులే నియమిస్తారని, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ ఆఫీసర్లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు ఎందుకు దొడ్డిదారిన టిఆర్ఎస్ కార్యకర్తలను న్యాయ వ్యవస్థలోకి తెచే ్చ ప్రయత్నం చేస్తున్నారనీ వారు మండిపడుతున్నారు. ఎకరాకు పెట్టుబడి వ్యయం రూ.4 వేలను రైతు సమన్వయ సమితి ద్వారా చేయాలని చెప్పారనీ, చర్చలేకుండా ఏకపక్షంగా నామినేషణ ప్రక్రియ ద్వారా నియమిస్తున్న ఈసమితిలకు మానిటరింగ్, ఎగ్జిక్యూటీవ్, జ్యూడిషియరీ అధికారాలను కూడా ఇస్తున్నారనీ, ఇన్నీ అధికారాలను రైతు సమన్వయ సమితులకు అప్పచెప్పడానికి ప్రభుత్వమిచ్చిన జీవోనెం. 39ని న్యాయశాఖ చదివిందా? అని ప్రశ్నిస్తున్నారు. దీనితో తమ హక్కులు దెబ్బతింటాయనే ఆందోళనను రైతులు వ్యక్తం చేస్తున్నారనీ వారు చెబుతున్నారు. రెవెన్యూ శాఖన అపహాస్యం చేస్తున్న ఈజీవోపై రెవెన్యూ సంఘాలు తప్పక స్పందించాలని వారు కోరుతున్నారు. కాగా ఈఅంశంపైనే టిటిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీల, ముఖ్యనేతల సమావేశంలో ప్రాథమికంగా చర్చించినట్లు అనంతరం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయడానికి త్వరలో మరిన్నీ సమావేశాలు నిర్వహించి..ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసేందుకు టిటిడిపి సన్నహాలు చేస్తోంది.

మూడేళ్లలో 14 వేల కి.మీ.ల రహదారుల నిర్మాణం

కొత్త చెక్‌డ్యాంలతో నీటి లభ్యత పెంపునకు చర్యలు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మూడేళ్లలో 14,000 కి.మీ.ల నిడివి గల రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. నవ సమాజ అభివృద్ధికి కొత్త రహదారుల నిర్మాణం తోడ్పడుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాజధానితో పాటు ఇతర ముఖ్య పట్టణాలకు అనుసంధానిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఒక వరుస రహదారులను రెండు వరుసలుగా, రెండు వరుసల రహదారులను నాలుగు వరుసలుగా వెడల్పు చేయడంతో పాటు పటిష్ట పరచడం వంటి పనులను ప్రభుత్వం అధికారులకు నిర్దేశించిందని చెప్పారు. ఈ రహదారుల నిర్మాణంలో భాగంగా 532 వంతెనలను పునర్నిర్మిస్తున్నామనీ, ఈ నిర్మాణ పనులకు రూ. 2,782 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు వంతెనల నిర్మాణంలో సాంకేతికంగా వీలున్న ప్రాంతాలలో చెక్ డ్యాంల నిర్మాణాన్ని సైతం పొందుపరచినట్లు వెల్లడించారు. వాటి డిజైన్, నిర్మాణ ప్రక్రియలో మెళకువలు అధ్యయనం చేయడానికి మహారాష్ట్రకు ఉన్నత బృందాన్ని పంపామనీ, ఆ బృందం పలు వంతెనల నిర్మాణాలను పరిశీలించి 174 ప్రాంతాలలో చెక్ డ్యాంల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయని నివేదికలు సమర్పించిందని వివరించారు. కేవలం 12 నుంచి 15 శాతం అదనపు ఖర్చుతో ఎలాంటి అదనపు వనరుల అవసరం లేకుండా చెక్ డ్యాంల నిర్మాణం చేపడుతున్నామనీ, వంతెనకు సమాంతరంగా కేవలం రెండు మూడు వరుసల కట్టడంతో ఈ చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ చెక్ డ్యాంల నిర్మాణంతో వాటి పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాల పెరుగుదల మెరుగుపడినట్లు నిరూపితమైందన్నారు. వీటి నిర్మాణంతో గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలతో పాటు కర్బన ఉద్గారాల తీవ్రత తగ్గి పర్యావరణానికి మేలు చేసినట్లవుతుందన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ, జంతువుల తాగునీటి అవసరార్థం ఇతర నీటి వినియోగ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పెద్ద నదులపై నిర్మించే ఆనకట్టల వలన కలిగే ముంపు, వన్య ప్రాణుల అంతరింపు వంటి అభ్యంతరాలు లేకుండా చిన్నచిన్న మొత్తాలలో పలు ప్రాంతాలలో నీటి నిలువ సాధ్యపడుతుందని పేర్కొన్నారు.

పోలీసు శాఖలో పదోన్నతులపై హోం శాఖ సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 30. ప్రభాతవార్త: పోలీసు శాఖలో ఖాళీగా వున్న నాన్ కేడర్ ఎస్పీలు, అదనపు ఎస్పీలు, డిఎస్‌పి పోస్టుల భర్తీపై హోం శాఖ బుధవారం సమీ క్ష నిర్వహించింది. హోం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్, నిఘా విభాగం చీఫ్ నవీ న్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని సమాచారం. పోలీసు శాఖలో చాలా కాలంగా ఖాళీగా వున్న నాన్ కేడర్ ఎస్‌పిలతో పాటు అదనపు ఎస్పీ పోస్టులు, డిఎస్‌పి ఖాళీల భర్తీకి నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. నాన్ కేడర్ ఎస్పీ, అదనపు ఎస్పీ పోస్టుల భర్తీలో 1985, 1989 బా ్యచ్ అధికారులతో పాటు 2007, 2011 గ్రూప్ వన్ అధికారులకు పదోన్నతులు రానున్నాయి. డిఎస్‌పిల భర్తీలో 1991 బ్యాచ్ అధికారులు ప్రయోజనం పొందను న్నారు. అయితే డిఎస్‌పి పోస్టులు 186 ఖాళీగా వుండగా 106 పోస్టులను మాత్రమే భర్తీ చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో ఈ పోస్టుల భర్తీలో తమకు మేలు జరుగుతుందని ఆశించిన 1995 బ్యాచ్ అధికారులకు నిరాశ తప్పలేదు. మిగతా ఖాళీలను మూడు నెలల తరువాత భర్తీ చేయాని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. గణేష్ నిమజ్జనం తరువాత పదోన్నతులపై ఉత్తర్వులు జారీ అయ్యే వీలుంది.

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, రాష్ట్ర నేతల సమావేశం

క్షేతస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారంపై చర్చ..

హైదరాబాద్, ఆగష్టు 30 ప్రభాతవార్త: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ అధ్యక్షతన బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో ఆపార్టీకి చెందిన 40 అసెంబ్లీ నియోకవర్గాల ఇన్‌చార్జీలు, రాష్ట్ర ముఖ్యనేతల సమావేశమైనారు. ఇందులో ప్రధానంగా రైతాంగ సమస్యలపై చర్చించారు. ఇందులో సెప్టెంబర్‌లో ప్రభుత్వం చేపట్టనున్న గ్రామాల్లో భూసర్వేపై కూలంకుషంగా చర్చించారు. దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుందనే అభిప్రాయాన్ని పలువురు నేతలు వ్యక్తం చేశారు. ఇటీవల కాలంగా వరుసగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా ఈసమావేశంలో చర్చించారు. వీటన్నింటిని క్రోడీకరించి పార్టీ భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటించాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలో మిగతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీల సమావేశాన్ని కూడా నిర్వహించి దీన్ని ఖరారు చేయనున్నారు. ఈసమావేశంలో పార్టీ సీనియర్ నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌బాబు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఉమామాధవరెడ్డి, బుచ్చిలింగం, సాయిబాబ, 40 నియోకవర్గ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, గురువారం, ఆగస్టు 31, 2017

నేడు శ్రీలంక-భారత్ నాలుగో వన్డే

కెరీర్‌లో 300వ వన్డే ఆడుతున్న ధోనీ

శ్రీలంక జట్టులో కపుగెదర అవుట్

4వ వన్డేకు శ్రీలంక కెప్టెన్‌గా మలింగ



కొలంబో: ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా గురువారం భారత్, శ్రీలంక జట్ల మధ్య నాలుగో వన్డే జరగబోతుంది. ఇప్పటికే సిరీస్ కైవసం చేసుకున్న భారత్ సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌ను చేయాలని చూస్తుంటే...చివరి రెండు మ్యాచ్ లైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని శ్రీలంక జట్టు భావిస్తోంది. అయితే భారత మాజీ కెప్టెన్ ధోనీ కెరీర్‌లో ఈవన్డేతో మరో అత్యుత్తమ మైలు రాయిని చేరుకోనున్నాడు. ఈవన్డేతో ధోనీ కెరీర్‌లో 300వ వన్డే మా ్యచ్. ఈ రికార్డుతో పాటు మరో రెండు అరుదైన ఘనతలు కూడా ధోనీ ఖాతాలో చేరనున్నాయి. అందులో ఒకటి వికెట్ కీపర్‌గా...మరొకటి మ్యాచ్ ఫినిషర్‌గా అతను సాధించిన విజయాలకు నిదర్శనంగా క్రికెట్ చరిత్రలో నిలవనున్నాయి. డిసెంబర్ 23, 2004లో వన్డే కెరీర్‌ని ఆరంభించిన ధోని ఇప్పటివరకు 299మ్యాచ్‌ల్లో 10శతకాలు, 65 అర్ధశతకాలు సాధించాడు. ఈ సుదీర్ఘ కెరీర్‌లో మ్యాచ్ ఫినిషర్‌గా మంచి గుర్తింపు పొందిన ధోనీ...72 సార్లు నాటౌట్‌గా క్రీజులో నిలిచాడు. వన్డే చరిత్రలో ఇప్పటివరకు షాక్ పొలాక్ (దక్షిణాఫ్రి యా), చమిందావాస్ (శ్రీలంక) మాత్రమే ఈఘనత సాధించారు. తాజాగా గురువారంజరిగే నాలుగోవన్డేలో ధోనీ నాటౌట్‌గా నిలిస్తే 73తో అగ్రస్థానానికి చేరకుంటాడు. మరోవైపు వికెట్ కీపర్‌గానూ ధోని ఇప్పటివరకు 99 స్టంపింగ్‌లతో శ్రీలంక మాజీ వికెట్ కీపర్ సంగక్కరని సమం చేశాడు. కొలంబో వన్డేలో ఒక స్టంపౌట్ చేయగలిగితే...అక్కడా ధోననే నెం.1...కెరీర్‌లో 300వ వన్డే ఆడుతూ ధోనీ ఈ రికార్డులను అందుకోగలిగితే అంతకంటే ఆనందం ఏముంటుందని భారత అభిమానికి.

కపుగెదర అవుట్...4వ వన్డేకు శ్రీలంక కెప్టెన్‌గా మలింగ....

శ్రీలంక క్రికెట్ పెను సంక్షోభంలో కూరుకుపోయింది. ఇప్పటికే ఐదు వన్డేల సిరీస్‌ను 0-3తో ఓటమిపాలై సిరీస్‌ను చేజార్చుకున్న శ్రీలంక జట్టుకు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. శ్రీలంక తాత్కాలిక కెప్టెన్ చమర కపుగెదర వెన్నునొప్పి గాయం కారణంగా నాలుగో వన్డేకు దూరమయ్యాడు. దీంతో నాలుగో వన్డేలో ఆ దేశ ఫాస్ట్ బౌలర్ లసిత్ మలింగ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈమేరకు శ్రీలంక క్రికెట్ బోర్డు అధికారిక ప్రకటన చేసింది. తద్వారా గత ఏడు మ్యాచ్‌ల్లో శ్రీలంక జట్టుకు బాధ్యతలు నిర్వహించే ఐదో కెప్టెన్‌గా మలింగ నిలిచాడు. స్వదేశంలో భారత్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో వరుసగా తొలి రెండు వన్డేల్లో స్లో ఓవర్‌రేట్ నమోదు కావడంతో శ్రీలంక జట్టు రెగ్యులర్ కెప్టెన్ ఉపుల్ తరంగపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) రెండు మ్యాచుల సస్పెన్షన్ విధించిన సంగతి తెలిసిందే. దీంతో అతడి స్థానంలో మూడో వన్డేలో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన కపుగెదర మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు.

దీంతో వైద్య పరీక్షల అనంతరం భారత్‌తో జరిగే మిగతా వన్డేల్లో అందుబాటులో ఉండడని శ్రీలంక క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. వన్డే సిరీస్‌కి ముందు జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా శ్రీలంక ఇద్దరు కెప్టెన్లను మార్చిన సంగతి తెలిసిందే. మూడు టెస్టు మ్యాచ్‌ల శ్రీలంక వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. తొలి టెస్టుకు రెగ్యులర్ కెప్టెన్ దినేశ్ చండీమాల్ గాయం కారణంగా దూరం కాగా అతడి స్థానంలో రంగనా హెరాత్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు టెస్టులకు దినేశ్ చండీమాల్ సారథ్య బాధ్యతలను చేపట్టినా శ్రీలంక జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ఇదిలా ఉంటే రెండో వన్డేలో గాయపడిన శ్రీలంక ఓపెనర్ దనుష్క గుణతిలక మిగతా వన్డేలకు అందుబాటులో ఉండేది లేనిది స్పష్టం చేయ లేదు. గుణతిలక బుధవారం ఫిట్‌నెస్ టెస్టులకు హాజరుకానున్నాడు. ఇదిలా ఉంటే ముందు ఆలోచనలో భాగంగా ప్రత్యామ్నా యంగా ధనుంజయ డిసిల్వా, దిల్షాన్ మునవీరాలను జట్టులోకి తీసుకున్నారు. భారత్-శ్రీలంక జట్ల మధ్య నాలుగో వన్డే కొలంబో వేదికగా గురువారం జరగనుంది. ఇదిలా ఉంటే శ్రీలంక జట్టు వరుస ఓటములకు బాధ్యత వహిస్తూ సనత్ జయసూర్య నేతృత్వంలోని శ్రీలంక క్రికెట్ సెలక్షన్ కమిటీ సభ్యులు తమ పదవులను మూకుమ్మడి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

భారత్‌తో జరిగిన టెస్టు, వన్డే సిరీస్‌లు కోల్పోవడం, అంతకుముందు జింబాంబ్వేతో ఘోర పరాజయం, ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలోనే ఇంటికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు చీఫ్ సెలెక్టర్ జయసూర్యతో పాటు కమిటీ సభ్యులు రంజిత్ మదురసింఘే, రమేష్ కలువితరణ, అసంక గురుసిన్హా, ఎరిక్ ఉపషంతలతో కూడిన సెలక్షన్ ప్యానల్ భారత్‌తో జరిగే ఏకైన టీ20 అనంతరం తప్పుకోనున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ మోహన్ సిల్వ తెలిపారు.

పివి సింధును సత్కరించిన కెసిఆర్



హైదరాబాద్: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో రజత పతకాన్ని సాధించిన తెలుగు తేజం పివి సింధు బుధవారం తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్‌ను కలిసింది. ఈసందర్భంగా కెసిఆర్ సింధుని చేనేత శాలువాతో సత్కరిం చారు. అనంతరం మంత్రి కెటిఆర్...పివి సింధుకి ప్రత్యేక కానుకలు అందజేశారు. చేనేత శాలువాతోపాటు ప్రత్యేకంగా చేయించి తీసుక ొచ్చిన పోచంపల్లి చీరలను కెసిఆర్, కెటిఆర్‌లు కలిసి సింధుకి అందించారు. కోచ్ గోపి చంద్‌ని కూడా కెసిఆర్ సత్కరించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కెటిఆర్ ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ప్రపంచ బ్యాడి ్మంటన్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలిచిన సింధు, కోచ్ గోపిచంద్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ అభినందిం చారు. శాలువాలు, చీరలతో పాటు ఓ వెండి జ్ఞాపికను ఈసందర్భంగా వారికి బహుకరించా మని కెటిఆర్ పేర్కొన్నారు. గత ఏడాది రియోఒలింపిక్స్‌లో రజతం సాధించిన ప్పడు కూడా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్...పివి సింధుకి ఇంటిస్థలంతో పాటు నగదు బహుమతి అందజేసినసంగతి తెలిసిందే.

యుఎస్ ఓపెన్‌లో ఫెదరర్ శుభారంభం



న్యూయార్క్: యుఎస్ ఓపెన్ టెన్నిస్ తొలి రౌండ్‌లో స్విస్ టెన్నిస్ స్టార్ రోజర్ ఫెదరర్ అతి కష్టం మీద నెగ్గాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ టైఫోపై 4-6, 6-2, 6-1, 1-6, 6-4 స్కోర్‌తో ఫెదరర్ విజయం సాధించాడు. 2003 తర్వాత తొలి రౌండ్‌లో ఫెదరర్ మొదటిసెట్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఐదు సార్లు యుఎస్ ఓపెన్ గెలిచిన ఫెదరర్ ఆషే స్టేడియంలో జరిగిన తొలి రౌండ్‌లో నెగ్గేందుకు చాలా కష్టపడ్డాడు. ఐదు సెట్ల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఫెదరర్ చివర్లో చెలరేగి ఆడాడు. దీంతో ఫ్రాన్సిస్‌కు ఓటమి తప్పలేదు. మొదటి సెట్‌లో చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. సెట్ ఆరంభంలోనే పొరపాట్లు చేసిన ఫెదరర్ ఆ తర్వాత వాటిని సరిదిద్దుకున్నాడు. నాలుగవ సెట్‌లో మ్యాచ్ పాయింట్‌ను చేజార్చుకున్న ఫెదరర్ ఐదో సెట్ వరకు ఆడాల్సి వచ్చింది. దీంతో నిర్ణయాత్మక ఐదో సెట్‌లో ఫెదరర్ తన అనుభవాన్ని అంత ఉపయోగించి అమెరికా టీనేజర్‌ను ఓడించాడు. తొలి రౌండ్ విజయానంతరం ఫెదరర్ మాట్లాడుతూ కోర్టు నుంచి బయిటకు వచ్చేటప్పుడు చాలా సంతోషంగా ఉందని అన్నాడు.

ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ తొలిటెస్టులో విజయభేరి

10వికెట్లు తీసిన బంగ్లా బౌలర్ షకిబ్ ఉల్ హాసన్



ఢాకా: బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో మరిచిపోలేని రోజు ఇది. ముష్పికర్ రహీం నాయకత్వంలో బంగ్లా జట్టు తొలిసారిగా టెస్టుల్లో ఆసీస్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. ఢాకా వేదికగా రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. 20 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను బంగ్లాదేశ్ చిత్తు చేసింది. బలమైన ఆస్ట్రేలియాను సొంతగడ్డపై బంగ్లాదేశ్ మట్టికరిపించింది. ఆల్‌రౌండర్ షకిబ్ ఉల్ హసన్ ఈమ్యాచ్‌లో పది వికెట్లు తీసి బంగ్లాదేశ్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. తొలి న్నింగ్స్‌లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన షకీబ్ ఆస్ట్రేలియాకు షాకిచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 260 పరుగులు చేయగా ఆస్ట్రేలియా 217 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 221 పరుగులు చేయడంతో ఆసీస్‌కు 265 పరుగుల విజయ లక్ష్యంగా నిర్ధేశించింది. రెండో ఇన్నింగ్స్‌లో 265 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 244 పరుగులకే ఆలౌటైంది. 109/ 2 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగోరోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 136 పరుగులు చేసి ఆలౌటైంది. ఓపెనర్ వార్నర్ (112) మెరుపు సెంచరీ చేసినా మిగతా బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. చివరి 7 వికెట్లను కేవలం 73 పరుగుల తేడాతో కోల్పోయింది. ఓవర్‌నైట్ స్కోరు 2 వికెట్లకు 109 పరుగులతో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా ఒకానొక దశలో గెలిచేలా కనిపించినప్పటికీ చివరికి ఓటమి తప్పలేదు. 101 టెస్టులాడిన బంగ్లాకు ఇది 10వ విజయం కావడం విశేషం. ఇక ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్‌కు తొలి విజయం కాగా...గతేడాది ఇంగ్లాండ్‌పై కూడా బంగ్లాదేశ్ విజయం సాధించింది. కాగా, టెస్టు క్రికెట్‌లో రెండు రోజుల్లో రెండు సంచలన విజయాలు నమోదయ్యాయి. షాయ్ హోప్ (118నాటౌట్) అద్భుత సెంచరీతో పాటు బ్రాత్ వైట్ (95) పోరాటంతో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో వెస్టిండీస్ చారిత్రక విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఈవిజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0తో ఆధిక్యం సాధించింది.


తొలి ఇన్నింగ్స్: బంగ్లాదేశ్ 260 ఆలౌట్, ఆస్ట్రేలియా 217 ఆలౌట్

రెండో ఇన్నింగ్స్: బంగ్లాదేశ్ 221 ఆలౌట్, ఆస్ట్రేలియా 244 ఆలౌట్

బంగ్లాదేశ్ గెలుస్తుందని నా భార్య ముందే చెప్పింది : షకీబ్

ఆస్ట్రేలియా జట్టుపై తొలి టెస్టులో బంగ్లా సంచలన విజయం సాధిస్తుందని బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ హసన్ భార్య ముందే చెప్పిందని షకీబ్ తెలిపారు. రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 10 వికెట్లు తీసి మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న సందర్భంగా షకీబ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. స్టేడియానికి వచ్చి మద్ధతిచ్చిన అభిమానులకి థ్యాంక్స్. మేము గెలుస్తామని వారు నమ్మకంతో వచ్చారో లేదో తెలియదు కానీ...నేను మాత్రం డ్రింక్స్ బ్రేక్ సమయంలో జట్టుతో ఒకటి చెప్పాను. స్టేడియానికి వచ్చిన అభిమానులు మనం గెలుస్తామనే నమ్మకంతో వచ్చారు. వారిని తలదించుకునేలా చేయొద్దు అని, మంగళ వారం రాత్రి కూడా బంగ్లాదేశ్ గెలుస్తుందని నేను ఊహించలేదు. కానీ...షకీబ్ నువ్వు బంగ్లాదేశ్‌ను రేపు గెలిపిస్తావ్ అని నా భార్య నాతో అంది అని షకీబ్ వెల్లడించారు

యువి, రైనాలలో ఒకరికి అవకాశమివ్వండి



న్యూఢిల్లీ: ప్రపంచకప్ 2019 జట్టులో యువరాజ్ సింగ్ లేదా సురేష్ రైనాలో ఒకరికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయ పడ్డాడు. ఇప్పటికే శ్రీలంకతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లని పక్కన పెట్టిన సెలెక్టర్లు... భవిష్యత్తులో కూడా వారికి అవకాశాలిచ్చే దానిపై స్పష్టత ఇవ్వడం లేదు. దీనికి తోడు...శ్రీలంకతో సిరీస్ నుంచే ప్రపంచ కప్ జట్టు వేట ప్రారంభమవుతుందని ప్రకటిం చారు. ఈనేప థ్యంలో వీరేంద్ర సెహ్వాగ్ తాజాగా ప్రపంచకప్ జట్టు ఎలా ఉండాలనే దానిపై మీడియాతో మాట్లాడాడు. టాప్ ఆర్డర్ విఫలమైతే... మిడిలార్డర్‌లో ధోనీతో పాటు ఒక సీనియర్ బ్యాట్స్‌మెన్ ఉంటే ఉపయోగకరంగా ఉంటుంది. యువ క్రికెటర్లు అనుభవం సంపాదించేందుకు ఇంకాచాలా సమయం ఉంది. ప్రస్తుతం యువరాజ్ అవసరం లేకపోయినా... విశ్రాంతి నిచ్చారు. జట్టులో కొంత మందికి రాబోవు కఠిన సిరీస్‌ల దృష్ట్యా రెస్ట్ అవసరం. కానీ...వారికి ఇవ్వలేదు. జట్టులో స్పెషలిస్ట్ వన్డే ఆటగాళ్లు అవసరం లేదా...? 2019 ప్రపంచకప్ జట్టు కోసం భారత్ ఇప్పటి నుంచే అతిగా ప్రయోగాలు చేయడం కూడా మంచిది కాదు అని సెహ్వాగ్ సూచించాడు.

ఆస్ట్రేలియాతో సిరీస్‌కు అశ్విన్ దూరం?



న్యూఢిల్లీ: భారత్ వేదికగా ఆస్ట్రేలియాతో సెప్టెంబర్ నుంచి జరగనున్న సుదీర్ఘ సిరీస్‌కి ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ దూరం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్రాంతి పేరుతో ఇప్పటికే శ్రీలంకతో వన్డే సిరీస్‌కు దూరమైన అశ్విన్...ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కౌంటీ మ్యాచ్‌లు ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఆస్ట్రేలియా జట్టు సెప్టెంబర్ 17 నంచి అక్టోబర్ 13వరకు భారత్‌తో ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఆసీస్‌పై మంచి రికార్డు ఉన్న అశ్విన్ ఈసిరీస్‌కు అందుబాటులో ఉండకపోతే..అతని స్థానంలో చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌కి చోటు దక్కే అవకాశం ఉంది. ఆస్ట్రేలియాతో సిరీస్ కోసం బిసిసిఐ నుంచి నాకు పిలుపు వస్తుందనే అనుకుంటున్నా. అయితే... ప్రస్తుతం నేను కౌంటీల్లో ఆడుతున్న జట్టుకి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని చెప్పాను. ఇప్పటికీ బిసిసిఐనుంచి నాకు ఎలాంటి సమాచారం రాలేదు. ఒకవేళ శ్రీలంకతో సిరీస్ ముగిసిన తర్వాత నా ఎంపికపై చర్చిస్తారేమో చూడాలి. ఇంగ్లాండ్‌లో కౌంటీలు ఆడటం ప్రపంచకప్ 2019కి ఉపయోగపడుతుంది. ఆ టోర్నీ ఇక్కడే జరుగుతుంది కాబట్టి...అప్పటికి పిచ్‌లపై పూర్తిస్థాయి అవగాహన వస్తుంది. కానీ...తుది నిర్ణయం మాత్రం బిసిసిఐదేనని అశ్విన్ వివరించాడు.

ముగిసిన 73వ సౌత్‌జోన్ ఇంటర్‌స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పోటీలు

హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లు-సత్తా చాటిన 6 రాష్ట్రాల క్రీడాకారులు



మెన్స్ విజేత డానియల్ ఫరీధ్ (కర్ణాటక)



బాలికల సింగిల్స్ ఛాంపియన్ కె. ప్రీతి (ఆంధ్ర)

భీమవరం టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో 4రోజులుగా నిర్వహిస్తున్న గోకరాజు గంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలు బుధవారం ముగి సాయి. మెన్స్, ఉమెన్స్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ఫైనల్స్‌లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. అండర్ 19 బాలురు, బాలికల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఏలూరు ఎంపి మాగంటి వెంకటేశ్వరరావు(బాబు), ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామ రాజు, పశ్చిమగోదావరిజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ ్యక్షుడు సిహెచ్ సుబ్బారావు, బిఐఎ జాయింట్ సెక్రటరీ పి అంకమ్మ చౌదరి, ఎపిబిఎ సిఇవో కె సిహెచ్ పున్నయ్య చౌదరి, కాస్మోక్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజులు హాజరై విజేతలకు బహుమతులు, ప్రైజ్‌మనీ అందించారు.

విజేతలు వీరే:


మెన్స్ సింగిల్స్ ఫైనల్స్:

డేనియల్ ఫరీధ్ (కర్ణాటక) 21-11, 21-12 స్కోరుతో సతీష్‌కుమార్ (తమిళనాడు)పై విజయం సాధించారు. మహిళలు సింగిల్స్ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి తణిష్కపై కె. వైష్ణవి (తెలంగాణ) విజయం సాధించారు. మెన్స్ డబుల్స్‌లో ప్రకాష్ రాజ్, వైభవ్ (కర్ణాటక) 21-13, 21-11 స్కోరుతో ఇ మోహన్ రాజ్, సెంధిల్‌విల్ గోవిందరాసు (తమిళనాడు)పై విజయం సాధించారు. ఉమెన్స్ డబుల్స్‌లో వినిలా, విఎస్ వర్షిణి (తమిళ నాడు) క్రీడాకారులు ఆంధ్రక్రీడాకారులు ఎం తణిష్క, సోనిక సాయిపై విజయం సాధించారు. మిక్స్‌డ్ డబుల్స్ పోటీ ఉత్కంఠపోరులో ఆంధ్ర క్రీడాకారులు గౌస్‌షేక్, పి సోనికసాయిలు కర్ణాటకకు చెందిన జి కిరణ్‌కుమార్, జిఎం నిశ్చితలపై 18-21, 21-9, 21-19 స్కోర్కుతో విజయం సాధించారు.

అండర్ 19 విభాగంలో:

బాలుర సింగిల్స్ నిఃల్‌శ్యామ్ శ్రీరామ్ (కర్ణాటక)పై అజయ్ సతీష్‌కుమార్‌నాయర్ (కేరళ) విజయం సాధించగా, బాలికల సింగిల్స్‌లో ఆంధ్ర క్రీడాకారిణి కె. ప్రీతి పుదుచ్చేరికి చెందిన ఎస్ అగ్నుస్ స్వప్నపై 21-17, 21-18 సోరుతో విజయం సాధిం చారు. బాయిస్ డబుల్స్‌లో బి సాయి రోహిత్, అకాష్‌చంద్రన్ (తెలంగాణ)పై 21-16, 11-21, 21-19 స్కోరుతో బి అమిత్, జాన్‌దయాస్ (కేరళ) విజయం సాధించారు. గరల్స్ డబుల్స్‌లో వి.నీలా, విఎస్.వర్షిణి (తమిళనాడు)లు 21-17, 21-11 స్కోరుతో అనుగ్రహ, రెజఫర్త్షిత్ (కేరళ)పై విజయం సాధించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో బి.అమ్రిత్, రిజాఫర్త్షిత్(కేరళ) 21-7, 21-11 స్కోరుతో ఎస్.అభి అముధన్, రంజినిహెగ్డే (కర్ణాటక)పై గెలిచారు.

భారత పర్యటనకు ముందే ఆస్ట్రేలియా జట్టుకు ఎదురు దెబ్బ



సిడ్నీ: త్వరలో భారత పర్యటనకు రానున్న ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టులో కీలక ఆటగాడైన జోష్ హాజల్‌వుడ్ గాయం కారణంగా భారత పర్యటనకు దూరమయ్యాడు. ప్రస్తుతం స్టీవ్ స్మిత్ నేతృత్వంలో ఆస్ట్రేలియా జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది. రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఢాకా వేదికగా జరిగిన తొలి టెస్టులో మూడో రోజు మ్యాచ్‌లో హాజిల్ వుడ్ గాయం కారణంగా బౌలింగ్ వేయడానికి తీవ్ర ఇబ్బందిపడ్డాడు. దీంతో బౌలింగ్ చేస్తున్న సమయంలోనే హాజిల్‌వుడ్ కెప్టెన్ స్మిత్‌తో మాట్లాడి మైదానం నుంచి వెళ్లిపోయాడు. అనంతరం హాజల్‌వుడ్‌ని పరీక్షించిన వైద్యులు అతడికి విశ్రాంతి తీసుకోమని సూచించడంతో బంగ్లాదేశ్‌తో చిట్టగాంగ్ వేదికగా జరిగే రెండో టెస్టుతో పాటు భారత పర్యటనకు హాజల్‌వుడ్ దూరమైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. బంగ్లాదేశ్‌తో జరిగే రెండో టెస్టులో అతడి స్థానాన్ని ఆసీస్ స్పిన్నర్ స్టీవ్ ఓకీఫ్ భర్తీ చేస్తాడని బోర్డు తెలిపింది. ఇక, భారత పర్యటనలో హాజల్‌వుడ్ స్థానాన్ని ఫాస్ట్ బౌలర్ కేన్ రిచర్డ్‌సన్ భర్తీ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.